



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 250 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శనివారం 17 మే 2025 వెల : 5/-రూ॥
VOLUME :11 ISSUE : 250 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SAT 17 MAY 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

# ఇతరులు పాలసీలు చూసిన చోట ఆయన అవకాశాలు చూశారు

- అనంతపురం జిల్లాలో రెన్యూ పవర్ భారీ ప్రాజెక్టుకు భూమిపూజ
- రూ.22 వేల కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ ఎనర్జీ కాంప్లెక్స్ నిర్మాణం
- మంత్రి నారా లోకేశ్ చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం
- ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 10 వేల మందికి ఉపాధి అవకాశాలు
- ఏపీని క్లీన్ ఎనర్జీ హబ్‌గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌ను పునరుత్పాదక ఇంధన రంగంలో అగ్రగామిగా నిలపాలన్న లక్ష్యంతో ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా, అనంతపురం జిల్లా, గుంతకల్లు నియోజకవర్గం, బేతపల్లి గ్రామంలో రెన్యూ పవర్ సంస్థ ఏర్పాటు చేయనున్న రూ.22 వేల కోట్ల విలువైన భారీ హైబ్రిడ్ ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టుకు రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ నేడు భూమిపూజ చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతితో పాటు వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, "రెన్యూ పవర్ ప్రాజెక్టుకు మనం వేస్తున్న పునాదిరాయి, భారతదేశ క్లీన్ ఎనర్జీ విప్లవానికి పునాదిరాయి వంటిది. రూ.22 వేల కోట్ల పెట్టుబడితో రూపుదిద్దుకోనున్న ఈ ప్రాజెక్టు కేవలం గ్రిడ్‌లకు శక్తినివ్వడమే కాకుండా, నిరుద్యోగ యువత ఆశయాలకు ఊతమిస్తుంది" అని పేర్కొన్నారు. పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టు కేవలం పరిశ్రమ కాదని, అదొక ఉద్యమమని, భవిష్యత్ తరాలకు ఇదొక వారధి అని ఆయన అభివర్ణించారు. "రెన్యూ పవర్ వారి పునరుత్పాదక ఇంధన సముదాయ ప్రారంభోత్సవం... సాహసోపేతమైన నిర్ణయానికి, స్థిరమైన ప్రగతికి చిహ్నం. ఈ చారిత్రాత్మక క్షణంలో భాగం కావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. రూ.22వేల కోట్ల పెట్టుబడితో చేపట్టే ఈ ప్రాజెక్ట్ రేపటి వెలుగుకు దారి చూపుతుంది. పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టు కేవలం పరిశ్రమ మాత్రమే కాదు... ఇది ఒక ఉద్యమం. ఈ రోజు మన కలలకు, భవిష్యత్ తరాలకు వారధి లాంటిది. భూమిపై సూర్యకాంతి, స్వచ్ఛమైన, అమూల్యమైన గాలి లభిస్తున్నపుడు భావితరం కోసం మరోగ్రహం కోసం ఎందుకు ఆలోచించాలి? శిలాజ ఇంధనాల నుండి భవిష్యత్ ఇంధనాల వినియోగం కోసం మేం ముందడుగు వేస్తున్నాం. భావితరాల కోసం ఒక ఉన్నత లక్ష్యంతో పని చేస్తున్నాం" అని వివరించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికత వల్లే ఆంధ్రప్రదేశ్ క్లీన్ ఎనర్జీ రంగంలో ట్రెండ్ సెట్టర్‌గా నిలుస్తోందని లోకేశ్ కొనియాడారు. "ఇతరులు పాలసీలు చూసిన చోట ఆయన అవకాశాలను చూశారు. చంద్రబాబు గారి మార్గదర్శకత్వంలో రూపొందించిన ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ (%×జజు%) పాలసీ భారతదేశ హరిత విప్లవానికి బ్లూప్రింట్‌గా మారింది" అని ప్రశంసించారు. కేవలం 8 నెలల వ్యవధిలోనే టాటా పవర్, ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్, వేదాంత సెరెంటికా, సెయిల్ ఇండస్ట్రీస్, బ్రూక్‌ఫీల్డ్ వంటి క్లీన్ ఎనర్జీ దిగ్గజాలను రాష్ట్రానికి రప్పించగలిగామని గుర్తుచేశారు.

**ప్రాజెక్టు వివరాలు - ఉపాధి అవకాశాలు**

అనంతపురంలో రెన్యూ సంస్థ నెలకొల్పనున్న ఈ పునరుత్పాదక ఇంధన కాంప్లెక్స్‌ను రెండు దశల్లో నిర్మించనున్నారు. తొలిదశలో రూ.7 వేల కోట్ల పెట్టుబడితో 587 మెగావాట్ల సౌర, 250 మెగావాట్ల పవన, 415 మెగావాట్ల బ్యాటరీ స్టోరేజి యూనిట్లను ఏర్పాటు చేస్తారు. మొత్తం మీద రూ.22 వేల కోట్ల పెట్టుబడితో 1800 మెగావాట్ల సౌర, 1 గిగావాట్

వివరాలు 2లో..

## నకిలీ ఇళ్ల పట్టాల కేసు
# వల్లభనేని వంశీకి 14 రోజుల రిమాండ్

- వల్లభనేని వంశీకి ఈ నెల 29 వరకు రిమాండ్
- నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీ కేసులో నూజివీడు కోర్టు ఉత్తర్వులు
- వంశీ అనుచరుడు మోహన్ రంగారావు కూడా రిమాండ్
- పీటీ వారెంట్‌కు కోర్టు అనుమతి



పెన్ పవర్ డెస్క్:నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీకి సంబంధించిన కేసు లో గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వంశీ అనుచరుడు మోహన్ రంగారావుకు కూడా నూజివీడు కోర్టు ఇదే విధమైన ఆదేశాలు జారీ చేసింది. వివరాల్లోకి వెళితే, ఏలూరు జిల్లా పరిధిలోని బాపులపాడు మండలంలో నకిలీ ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారన్న ఆరోపణలపై వల్లభనేని వంశీ, మోహన్ రంగారావులపై కేసు నమోదైంది. ఈ కేసుకు సంబంధించి విచారణ చేపట్టిన నూజివీడు న్యాయస్థానం, ఇరువురికీ మే 29వ తేదీ వరకు జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ శుక్రవారం ఉత్తర్వులు ఇచ్చింది. అంతేకాకుండా, ఈ కేసులో నిందితులుగా ఉన్న వీరిద్దరిపై ప్రొడక్షన్ ట్రాన్సిట్ (పీటీ) వారెంట్ జారీ చేసేందుకు కూడా కోర్టు అనుమతి మంజూరు చేసినట్లు సమాచారం. తదుపరి దర్యాప్తులో

వివరాలు 2లో..

# ఏపీ లిక్కర్ స్కామ్... సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు



- నిందితులు ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిలకు ముందస్తు బెయిల్‌ను నిరాకరణ
- ప్రస్తుతం దర్యాప్తు కీలక దశలో ఉన్నందున బెయిల్ ఇవ్వలేమన్న న్యాయస్థానం
- ముందస్తు బెయిల్ ఇస్తే విచారణాధికారి చేతులు కట్టేసినట్లు అవుతుందన్న కోర్టు

పెన్ పవర్ డెస్క్:ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో సుప్రీంకోర్టు ఈరోజు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో కీలక నిందితులు ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిలకు ముందస్తు బెయిల్‌ను నిరాకరించింది. ఈ నేపథ్యంలో, ఈ ఇద్దరు దాఖలు చేసిన

వివరాలు 2లో..

## మళ్లీ పంజా విసురుతున్న కరోనా..
# హాంకాంగ్, సింగపూర్‌లో మళ్లీ విజృంభిస్తున్న కేసులు

- ఆసియాలో మళ్లీ కోవిడ్ అలజడి.. పలు దేశాల్లో పెరుగుతున్న కేసులు
- హాంగ్‌కాంగ్‌లో ఏడాది గరిష్ఠానికి చేరిన కేసులు.. మరణాలు
- సింగపూర్‌లోనూ భారీగా పెరిగిన కేసులు.. ఆసుపత్రి చేరికలు
- ప్రజల్లో రోగనిరోధక శక్తి తగ్గడమే కారణమని ఆరోగ్య నిపుణుల అంచనా
- వేసవిలోనూ వైరస్ వ్యాప్తి చెందుతుండటంతో అప్రమత్తత అవసరం



పెన్ పవర్ డెస్క్:ఆసియాలోని పలు దేశాల్లో కరోనా వైరస్ మరోసారి పంజా విసురుతోంది. ముఖ్యంగా అధిక జనసాంద్రత కలిగిన హాంకాంగ్, సింగపూర్ నగరాల్లో కోవిడ్ కేసులు వేగంగా పెరుగుతున్నాయని అక్కడి ఆరోగ్య అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఈ పరిణామం ఆసియా వ్యాప్తంగా ఆందోళనలకు దారితీస్తోంది.హాంగ్‌కాంగ్‌లో ప్రస్తుతం వైరస్ కేసులు 'చాలా ఎక్కువగా'

వివరాలు 2లో..

# కశ్మీర్‌లో భద్రతా బలగాల జాయింట్ ఆపరేషన్: 48 గంటల్లో ఆరుగురు ఉగ్రవాదులు హతం

- కాశ్మీర్ లోయలో భద్రతా బలగాల సంయుక్త చర్యలు
- గత 48 గంటల్లో ఆరుగురు ఉగ్రవాదులు హతం
- షోపియాన్, ట్రాల్ ప్రాంతాల్లో రెండు వేర్వేరు ఆపరేషన్లు
- ఉగ్ర కార్యకలాపాల నేపథ్యంలో వ్యూహాలు సమీక్షించామన్న అధికారులు
- కాశ్మీర్‌లో ఉగ్రవాద వ్యవస్థను కూకటివేళ్లతో పెకిలిస్తామన్న ఐజీపీ



పెన్ పవర్ డెస్క్:కశ్మీర్ లోయలో భద్రతా బలగాలు ఉగ్రవా దులపై ఉక్కుపాదం మోపాయి. గత 48 గంటల్లో చేపట్టిన రెండు వేర్వేరు ఆపరేషన్లలో ఆరుగురు ఉగ్రవాదులను మట్టుబె ట్టినట్లు సైన్యం, జమ్మూ కశ్మీర్ పోలీసులు,

వివరాలు 2లో..

# మద్యం స్కాంలో కసిరెడ్డి వాంగ్మూలానికి కోర్టు గ్రీన్ సిగ్నల్...
## కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశం

- ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి ముందస్తు బెయిల్ సుప్రీంకోర్టులో డిస్మిస్
- ఇద్దరినీ అరెస్ట్ చేసేందుకు సిద్ధమవుతున్న పోలీసులు
- గోవిందప్ప బాలాజీ కస్టడీ పిటిషన్‌పై విచారణ 19కి వాయిదా
- మద్యం కేసులో ఈడీ ఎంట్రీ, కసిరెడ్డి వాంగ్మూలానికి పిటిషన్

వివరాలు 2లో..



# చైనాపై భారత్ ను ఉసిగొల్పాలని పాశ్చాత్యదేశాలు ప్రయత్నిస్తున్నాయి
## రష్యా మంత్రి సంచలన ఆరోపణలు



- చైనా, భారత్ మధ్య వైషమ్యాల సృష్టికి పాశ్చాత్య దేశాలు పాల్పడుతున్నాయన్న లావ్రోవ్
- చైనా వ్యతిరేక ఎజెండాను ప్రోత్సహిస్తున్నాయని వెల్లడి
- ప్రాధాన్యత సంతరించుకున్న లావ్రోవ్ వ్యాఖ్యలు

పెన్ పవర్ డెస్క్:భారత్ మరియు చైనాల మధ్య వైషమ్యాలు సృష్టిం చేం దుకు పాశ్చాత్య దేశాలు ప్రయత్నిస్తున్నాయని రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ ఆరోపిం చారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో

వివరాలు 2లో..

# వేములవాడకి కొత్తగా సబ్ రిజిస్టర్ ఆఫీస్



పెన్ పవర్ డెస్క్: వేములవాడకి కొత్తగా సబ్ రిజిస్టర్ ఆఫీస్ మంజూరు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం (మే 16) సిరిసిల్లలో భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ

వివరాలు 2లో..

# ఏపీ లిక్కర్ స్కాంలో కీలక పరిణామం... ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి అరెస్ట్

- మూడు రోజుల సిట్ విచారణ అనంతరం అరెస్టు చేసిన అధికారులు
- ముందస్తు బెయిల్ పిటిషన్లను కొట్టివేసిన సుప్రీంకోర్టు
- ఈ కేసులో ఏ31, ఏ32 నిందితులుగా ఉన్న ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి

పెన్ పవర్ డెస్క్:ఏపీ లిక్కర్ స్కాం కేసు దర్యా ప్తులో నేడు కీలక పరిణామం చోటుచేసు కుంది. సుదీర్ఘ విచార ణ అనంతరం, నాటి ముఖ్య మంత్రి కార్యదర్శిగా పనిచేసిన ధనుంజయ్‌రెడ్డితో

వివరాలు 2లో..



# ఆపరేషన్ సిందూర్ ట్రైలరే, అసలు సినిమా ముందుంది
## పాక్‌కు రాజ్‌నాథ్ స్ట్రాంగ్ వార్నింగ్!

- ఆపరేషన్ సిందూర్ ట్రైలరేనన్న రాజ్‌నాథ్ సింగ్
- సమయం వచ్చినప్పుడు పూర్తి సినిమా చూపిస్తామని వ్యాఖ్య
- ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తే పాక్‌కు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరిక
- బ్రహ్మోస్ క్షిపణి దెబ్బకు పాక్ దిగివచ్చిందన్న రక్షణ మంత్రి
- 23 నిమిషాల్లోనే పాక్‌లో ఉగ్ర మూకలను దెబ్బతీశామని వెల్లడి
- పాక్‌కు IMF నిధులపై రాజ్‌నాథ్ అభ్యంతరం



పెన్ పవర్ డెస్క్:'ఆపరేషన్ సిందూర్' ఇంకా ముగిసిపోలేదని, ప్రపంచం ఇప్పటివరకు చూసింది కేవలం ఒక ట్రైలర్ మాత్రమేనని, సరైన సమయం వచ్చినప్పుడు భారత సాయుధ దళాలు పూర్తి సినిమా చూపిస్తాయని రక్షణ

వివరాలు 2లో..

# బెజవాడలో బీజేపీ తిరంగా ర్యాలీ...
## హాజరైన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



- విజయవాడలో బీజేపీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున తిరంగా ర్యాలీ
- ఆపరేషన్ సిందూర్ విజయవంతం నేపథ్యంలో ర్యాలీ
- దేశభక్తి నినాదాలతో మార్మోగిన విజయవాడ వీధులు
- ఉగ్రవాదంపై పోరాడే సైన్యానికి సెల్యూట్ అన్న చంద్రబాబు
- దాడులు చేస్తే చూస్తూ ఊరుకోమన్న పవన్ కల్యాణ్

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# ఆగరు - నిలవరు

వైసీపీ అధినేత జగన్ వరసగా సమావేశాలు పెడుతున్నప్పటికీ నేతలు మాత్రం పార్టీని వీడి వెళ్లిపోవడం ఆగడం లేదు. గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లోతాడిపత్రి మున్సిపాలిటీ తప్ప దాదాపు అన్ని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు వైసీపీ పరమయ్యాయి. అయితే నాడు అధికారంలో ఉండటంతో పాటు క్యాడర్ కూడా పోటీ పడి పనిచేయడంతో అంతటి విజయం లభించింది. అదే సమయంలో మూడు చోట్ల జరిగిన గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాత్రం ఓటమిని చవి చూడాల్సి వచ్చింది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నాటికి పరిస్థితి పూర్తిగా అందరికీ అర్థమయింది. కూటమికి అనుకూల వాతావరణం ఏర్పడిందని, వైసీపీకి ఇబ్బందికరమైన పరిస్థితులు వచ్చాయన్న అంచనాలు వినిపించాయి.

**గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఫలితాలప్పుడే...**

కానీ జగన్ మాత్రం గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలను పెద్దగా పట్టించుకోలేదు. వన్ మ్యాన్ షోతో రెండోసారి విజయం సాధించాలని భావించారు. ఎవరు చెప్పినా తలకెక్కించుకోకపోవడంతోనే గత ఎన్నికల్లో పదకొండు స్థానాలకు పరిమితమయ్యారు. ఇప్పుడు అధికారం కోల్పోయిన తర్వాత నేతలతో పాటు స్థానిక సంస్థల నేతలు కూడా ఒక్కరూ మిగలడ లేదు. ఇప్పటికే చాలా కార్పొరేషన్లు, మున్సిపాలిటీలూ కూటమి పరమయ్యాయి. ఛైర్మన్లు, మేయర్లు వారంతట వారే స్వచ్ఛందంగా రాజీనామాలు చేస్తున్నారు. కూటమి అభ్యర్థి ఛైర్మన్ గానో, మేయర్ గానో ఎన్నిక కావడానికి అవసరరమైన మార్గాన్ని వారే సుగమం చేస్తున్నారు. కావాల్సినంత బలం ఉన్నప్పటికీ పార్టీ వీడే వారి సంఖ్య ఎక్కువగా ఉంది.

**సమావేశాలు ఏర్పాటు చేసినా...**

ఇక స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను ఆపేందుకు వరసగా తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో సమావేశాలు నిర్వహించారు. వచ్చేది మన ప్రభుత్వమేనని, అప్పుడు కూడా పదవులు ఇతస్ఞమని భరోసా ఇస్తున్నారు. విశాఖ కార్పొరేటర్లతో సమావేశం అయి క్యాంపులకు తరలించినా చివరకు జగన్ మాటలను పెడచెవిన పెట్టి కార్పొరేటర్లు పార్టీని వీడి వెళుతున్నారు. జగన్ ఎంత నమ్మకంగా వచ్చేది మన ప్రభుత్వమేనని చెబుతున్నప్పటికీ ద్వితీయ శ్రేణి నేతలు విస్మరించడం లేదని అనడానికి ఇదొక నిదర్శనం అని చెప్పాలి. జగన్ సొంత జిల్లాలో కూడా నేతలు ఎవరూ ఉండటం లేదు. కడప మేయర్ ను ప్రభుత్వం తొలిగిస్తే, మేయర్ మున్సిపల్ ఛైర్మన్ మాత్రం తనంతట తానే తప్పుకున్నారు.

**అధికారంలో ఉన్ననాళ్లు...**

గత స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచినా వారు సంతృప్తికరమైన పాలన అందించలేకపోయామని అంటున్నారు. తాము మేయర్ గా ఉన్నా, ఛైర్మన్లుగా ఉన్నా తమకు సరైన ప్రాతినిధ్యం ఇవ్వలేదని, కనీసం తమ కార్పొరేషన్లకు, మున్సిపాలిటీలకు నిధులు కూడా జగన్ ఇవ్వలేకపోయారని, ఎన్నికల్లో తాము డబ్బు ఖర్చు పెట్టి గెలిచి కూడా నిధులు లేకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడ్డామని చాలా మంది అంటున్నారు. ఎక్కువ మంది నేతలు పార్టీని వీడి వెళ్లడానికి ఆర్థికపరమైన ఇబ్బందులే కారణమి అంటున్నారు. అందుకే జగన్ ఎంత బుజ్జగించినా తాము మాత్రం ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు కూటమి పార్టీల వైపు మొగ్గు చూపుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

## బెజవాడలో బీజేపీ తిరంగా ర్యాలీ...
## హాజరైన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**పెన్ పవర్ డెస్క్:**విజయవాడ నగరం దేశభక్తి నినాదాలతో మార్మోగింది. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన నేపథ్యంలో నేడు నగరంలో వేలాది మంది ప్రజలు, విద్యార్థులతో ఏపీ బీజేపీ ఆధ్వర్యంలో భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరితో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి బెంజ్ సర్కిల్ వరకు ఈ భారీ ప్రదర్శన కన్నుల పండువగా సాగింది. బీజేపీ, తెలుగుదేశం, జనసేన నాయకులు, కార్యకర్తలు, నగరవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాలను చేతబూని తమ దేశభక్తిని చాటుకున్నారు. విద్యార్థులు ఆలపించిన దేశభక్తి గీతాలు జాతీయ సమైక్యత, సమగ్రత స్ఫూర్తిని ఇనుమడింపజేశాయి.

**మహిళల సిందూరం తుడిస్తే ఏం జరుగుతుందో చూపించాం: చంద్రబాబు**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, జాతీయ జెండాను చూడగానే ప్రతి ఒక్కరిలో దేశభక్తి, ఉద్వేగం ఉప్పొంగుతాయని అన్నారు. "మహిళల సిందూరం తుడిస్తే ఏం జరుగుతుందో ఆపరేషన్ సిందూర్ నిరూపించింది. ఉగ్రవాదులు ఈ దేశం వైపు కన్నెత్తి చూడకుండా గట్టిగా జవాబిచ్చాం. మన సైనిక దళాల పరాక్రమాన్ని దేశ ప్రజలంతా చూశారు. శత్రు భూభాగంలోకి వెళ్లి ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశాం" అని ఆయన పేర్కొన్నారు. దేశ రక్షణలో ప్రాణాలర్పించిన మురళీ నాయక్ వంటి యువకులు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఉగ్రవాదులు ఎక్కడున్నా అంతం చేయాలన్నదే ప్రధాని మోదీ సంకల్పమని, భారత్‌పై దాడి చేస్తే అదే వారికి చివరి రోజవుతుందని చంద్రబాబు హెచ్చరించారు. దేశానికి సరైన సమయంలో మోదీ సరైన నాయకుడిగా నిలిచారని ప్రశంసించారు.

**దేశాన్ని పాలించుకోలేక భారత్ లో కల్లోలం సృష్టిస్తున్నారు: పవన్ కల్యాణ్**

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, భారత్‌లో జరిగిన ఉగ్రదాడులన్నింటి వెనుక పాకిస్థాన్ హస్తం ఉందని ఆరోపించారు. "వారి దేశాన్ని వారు పాలించుకోలేక, అభివృద్ధి చెందుతున్న భారత్‌లో కల్లోలం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. దేశ విభజన జరిగినప్పటి నుంచి మనపై అనేక దాడులు జరిగాయి. మన అభివృద్ధిని చూసి పాకిస్థాన్ అసూయతో రగిలిపోతోంది" అని అన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన మురళీ నాయక్ వంటి వీరులు దేశభక్తికి నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు. ఇలాంటి కీలక సమయంలో ప్రధాని మోదీకి అండగా నిలవాల్సిన అవసరం ఉందని, దాడులు చేస్తే చూస్తూ ఊరుకోమని, ఇది కొత్త భారతం అని పాకిస్థాన్ గ్రహించాలని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తిరంగా యాత్రలో పాల్గొన్న ప్రజలకు ఆయన అభినందనలు తెలిపారు.

# వేములవాడకి కొత్తగా సబ్ రిజిస్టర్ ఆఫీస్

- మొదటి పేజీ తరువాయి

హయాంలో ధరణి చట్టం నలుగురి మధ్యలో నలుగురి కోసం మాత్రమే తయారు చేశారని.. భూ భారతి మాత్రం పేదల చట్టమని అన్నారు.

తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా దేశ వ్యాప్తంగా మన భూ భారతి చట్టం మోడల్?గా తీసుకునే విధంగా ఉంటుందన్నారు. ధరణి చట్టంతో అనాడు పేద ప్రజలు ఇబ్బందులు పడ్డారని, ప్రతి భూ సమస్యను పరిష్కారమే విధంగా భూ భారతి చట్టం రూపొందించామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 283 సర్వేయర్?లు ఉన్నారు. కొత్తగా 6 వేల మంది సర్వేయర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 953 రెవెన్యూ గ్రామాల్లో వీఆర్ఎస్, వీఆర్వోలు ఉండే వారని.. బీఆర్ఎస్ వల్ల వాళ్లంతా రోడ్ల పాలయ్యారని విమర్శించారు.

ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమిస్తున్నామని చెప్పారు. అనాడు భూ సమస్య వస్తే కోర్టుకి వెళ్లాల్సి ఉండేదని.. కానీ ఇప్పుడు మన దగ్గరే సమస్య పరిష్కారం చేసుకోవచ్చని అన్నారు. సిరిసిల్ల జిల్లాలో 1500 అప్లికేషలు వచ్చాయని.. అవి జూన్ 2 వరకు పూర్తి స్థాయిలో పరిష్కారం అవుతాయన్నారు. మీ సమస్యలు చెబితే రెవెన్యూ అధికారులు మీ దగ్గరికే వస్తారని.. ఇందిరమ్మ ప్రభుత్వంలో చిత్తశుద్ధితో సమస్యల పరిష్కారం జరుగుతుందని పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు జాగ్రత్తగా ఉండాలని.. రైతులను ఇబ్బంది పెట్టవద్దు, మీరు కూడా రైతు బిడ్డలేనని అన్నారు. ఏ అధికారి అయినా రైతులను ఇబ్బంది పెడితే వారిపై చర్యలు తీసుకునే విధంగా చట్టం ఉందని గుర్తు చేశారు.

## చైనాపై భారత్ ను ఉసిగొల్పాలని పాశ్చాత్యదేశాలు ప్రయత్నిస్తున్నాయి

- మొదటి పేజీ తరువాయి

చైనా వ్యతిరేక ఎజెండాను ప్రోత్సహించడం ద్వారా ఈ రెండు ఆసియా పొరుగు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెంచేందుకు పాశ్చాత్య దేశాలు ప్రయత్నిస్తున్నాయని అన్నారు. చైనాకు వ్యతిరేకంగా భారత్ ను ఎగదోయడమే వాటి అజెండా అని మండిపడ్డారు.

ఆసియాన్ ప్రాంతీయ వ్యవహారాల్లో ఏకాభిప్రాయాన్ని దెబ్బతీసి, విభజన గ్రూపులను ప్రోత్సహించడం ద్వారా ఆసియాన్ పాత్రను తగ్గించేందుకు పాశ్చాత్య శక్తులు ప్రయత్నిస్తున్నాయని లావ్రోవ్ హెచ్చరించారు. ఆసియాన్‌లో ఉమ్మడి మైదానం మరియు ఏకాభిప్రాయం కోసం అన్వేషణను పక్కనపెట్టి, కొన్ని ఆసియాన్ దేశాలను ప్రత్యేకమైన, ఘర్షణాత్మక ఫార్మాట్‌లలోకి ప్రలోభపెడుతున్నారని ఆయన విమర్శించారు. లావ్రోవ్ చేసిన ఈ వ్యాఖ్యలు అంతర్జాతీయ రాజకీయాల్లో పెరిగిన ఉద్రిక్తతలను, ముఖ్యంగా పాశ్చాత్య దేశాలు మరియు రష్యా, చైనా మధ్య సంబంధాలలో నెలకొన్న పరిస్థితులను ప్రతిబింబిస్తున్నాయి. ఆసియాన్ దేశాలు మరియు భారత్, చైనా వంటి దేశాలు ఈ ఆరోపణలకు ఎలా స్పందిస్తాయో చూడాల్సి ఉంది.

# మళ్లీ పంజా విసురుతున్న కరోనా.. హాంకాంగ్, సింగపూర్‌లో మళ్లీ విజృంభిస్తున్న కేసులు

- మొదటి పేజీ తరువాయి

ఉన్నాయని నగర ఆరోగ్య పరిరక్షణ కేంద్రంలోని అంటువ్యాధుల విభాగం అధిపతి అల్బర్ట్ స్థానిక మీడియాకు తెలిపారు. ఇటీవల కాలంలో హాంగ్‌కాంగ్‌లో శ్వాసకోశ నమూనాల్లో కోవిడ్ పాజిటివ్‌గా తేలుతున్న వారి శాతం గతేడాది ఇదే సమయంతో పోలిస్తే అత్యధిక స్థాయికి చేరింది. మే 3తో ముగిసిన వారంలో తీవ్రమైన కేసులు, మరణాలు కూడా దాదాపు ఏడాది గరిష్ఠ స్థాయికి చేరి 31గా నమోదయ్యాయని సెంటర్ ఫర్ హెల్త్ ప్రొటెక్షన్ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. గత రెండేళ్లలో చూసినంత తీవ్రస్థాయిలో ప్రస్తుత వ్యాప్తి లేనప్పటికీ, మురుగునీటిలో పెరుగుతున్న వైరల్ లోడ్, కోవిడ్ సంబంధిత వైద్య సంప్రదింపులు, ఆసుపత్రులలో చేరికలు వంటివి 70 లక్షలకు పైగా జనాభా ఉన్న నగరంలో వైరస్ చురుకుగా వ్యాపిస్తోందని సూచిస్తున్నాయి.

**సింగపూర్‌లో 14వేలకు పైగా కేసులు**

ఆసియా ఆర్థిక కేంద్రంగా పేరొందిన సింగపూర్ కూడా కోవిడ్ విషయంలో అప్రమత్తమైంది. నగర ఆరోగ్య మంత్రిత్వ శాఖ దాదాపు ఏడాది తర్వాత ఈ నెలలో తొలిసారిగా ఇన్ఫెక్షన్ల సంఖ్యపై అధికారిక ప్రకటన విడుదల చేసింది. మే 3తో ముగిసిన వారంలో అంతకుముందు ఏడు రోజులతో పోలిస్తే కేసుల సంఖ్య 28 శాతం పెరిగి 14,200కు చేరింది. రోజువారీ ఆసుపత్రి చేరికలు కూడా సుమారు 30 శాతం పెరిగాయి. సాధారణంగా కేసుల సంఖ్య గణనీయంగా పెరిగినప్పుడు మాత్రమే సింగపూర్ ఆరోగ్య శాఖ వివరాలను వెల్లడిస్తుంది. ప్రజల్లో రోగనిరోధక శక్తి తగ్గడం వంటి కారణాల వల్ల కేసులు పెరుగుతున్నప్పటికీ ప్రస్తుతం వ్యాప్తిలో ఉన్న వేరియంట్లు మహమ్మారి సమయంలో ఉన్నంత వేగంగా వ్యాపించేవి లేదా మరింత తీవ్రమైనవి అనడానికి ఆధారాలు లేవని సింగపూర్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది.

గత కొన్ని నెలలుగా ఆసియా వ్యాప్తంగా కోవిడ్ కేసులు పెరుగుతుండటంతో ఈ రెండు ప్రధాన నగరాల్లో తాజా ఉద్ధృతి ఆందోళన కలిగిస్తోంది. టీకాలు క్రమం తప్పకుండా తీసుకోవాలని, ముఖ్యంగా అధిక ప్రమాదం ఉన్నవారు బూస్టర్ డోసులు వేసుకోవాలని ఆరోగ్య అధికారులు ప్రజలకు సూచిస్తున్నారు. చలికాలంలో ఎక్కువగా క్రియాశీలంగా ఉండే ఇతర శ్వాసకోశ వ్యాధుల మాదిరిగా కాకుండా, ఉత్తరార్ధగోళంలో వేసవి కాలం ప్రవేశిస్తున్న తరుణంలో కోవిడ్ మళ్లీ విజృంభించడం, అధిక ఉష్ణోగ్రతలలో కూడా వైరస్ పెద్ద సంఖ్యలో ప్రజలను అనారోగ్యానికి గురిచేయగలదని స్పష్టం చేస్తోంది.

**కరోనా బారిన గాయకుడు**

ఇదిలా ఉండగా, హాంగ్‌కాంగ్ గాయకుడు ఈసన్ చాన్ కూడా కోవిడ్ బారిన పడ్డారు. దీంతో ఈ వారం చివర్లో తైవాన్‌లోని కాయోషియంగ్‌లో

జరగాల్సిన తన కచేరీలను రద్దు చేసుకోవాల్సి వచ్చిందని కచేరీ నిర్వాహకులు చైనా సోషల్ మీడియా వేదిక వీబోలో గురువారం తెలిపారు. చైనాలో కూడా గత ఏడాది వేసవిలో నమోదైన గరిష్ఠ స్థాయికి కోవిడ్ కేసులు చేరే అవకాశం ఉందని చైనీస్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ గణాంకాలు సూచిస్తున్నాయి. మే 4తో ముగిసిన ఐదు వారాల్లో దేశవ్యాప్తంగా ఆసుపత్రులలో రోగ నిర్ధారణ కోసం వచ్చిన రోగులలో కోవిడ్ టెస్ట్ పాజిటివిటీ రేటు రెట్టింపు కంటే ఎక్కువైంది. థాయ్‌లాండ్‌లో ఈ ఏడాది రెండు క్లస్టర్ వ్యాప్తి ఘటనలు నమోదయ్యాయని, ఏప్రిల్‌లో జరిగిన వార్షిక సాంగ్‌క్రాన్ పండుగ తర్వాత కేసులు పెరిగాయని ఆ దేశ వ్యాధి నియంత్రణ విభాగం నివేదించింది.

## మద్యం స్కాంలో కసిరెడ్డి వాంగ్మూలానికి కోర్టు గ్రీన్ సిగ్నల్...
# కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశం

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర సంచలనం సృష్టించిన మద్యం కుంబ కోణం కేసు దర్యాప్తులో కీలక పరిణామాలు వేగంగా చోటుచేసుకుం టున్నాయి. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిలకు సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. వారి ముందస్తు బెయిల్ పిటిషన్లను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేయడంతో, వారి అరెస్టుకు మార్గం సుగమమైంది. మరోవైపు, ఇదే కేసులో మరో కీలక వ్యక్తిగా భావిస్తున్న రాజ్ కసిరెడ్డి వాంగ్మూలాన్ని నమోదు చేసేందుకు ఏసీబీ కోర్టు పచ్చజెండా ఊపింది. మద్యం కుంభకోణం కేసులో నిందితులుగా ఉన్న ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్లను సుప్రీంకోర్టు శుక్రవారం తోసిపుచ్చింది. ఈ దశలో జోక్యం చేసుకుంటే దర్యాప్తునకు ఆటంకం కలిగే అవకాశం ఉందని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడినట్లు సమాచారం. దీంతో, సుప్రీంకోర్టు ఉత్తర్వులు అందిన వెంటనే వీరిద్దరినీ అరెస్టు చేసేందుకు పోలీసులు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే వీరిని సిట్ అధికారులు గత మూడు రోజులుగా విడివిడిగానూ, కలిపి కూడా విచారిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఈ ఇద్దరు వ్యక్తులు ముఖ్యమంత్రి కార్యాలయంలో చక్రం తిప్పారనే ఆరోపణలున్న నేపథ్యంలో, వీరి అరెస్టు రాష్ట్ర రాజకీయాల్లో మరింత చర్చనీయాంశంగా మారింది. ఇదే కేసులో మరొక కీలక పరిణామంగా, రాజ్ కసిరెడ్డి వాంగ్మూలాన్ని నమోదు చేయడానికి ఏసీబీ కోర్టు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు కౌంటర్ దాఖలు చేయాలని రాజ్ కసిరెడ్డిని ఆదేశిస్తూ, తదుపరి విచారణను ఈ నెల 19వ తేదీకి వాయిదా వేసింది. ఈ కుంభకోణంలో ప్రధాన సూత్రధారిగా భావిస్తున్న రాజ్ కసిరెడ్డి ఇచ్చిన సమాచారం ఆధారంగా దర్యాప్తు సంస్థలు ముందుకు వెళ్తున్నాయి. దర్యాప్తులో భాగంగా అనేక మంది పాత్ర వెలుగులోకి వస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు, ఈ కేసులో ఆర్థిక లావాదేవీలకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కూడా రంగంలోకి దిగింది. రాజ్ కసిరెడ్డి నుంచి వాంగ్మూలం తీసుకునేందుకు

అనుమతి కోరుతూ ఈడీ అధికారులు ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై కూడా ఈ నెల 19న విచారణ జరగనుంది. ఇక, మద్యం కుంభకోణం కేసులో ఏ3 నిందితుడిగా ఉన్న గోవిందప్ప బాలాజీ కస్టడీ పిటిషన్‌పైనా ఏసీబీ కోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ, ఈ పిటిషన్‌పై విచారణను కూడా ఈ నెల 19వ తేదీకి వాయిదా వేసింది. మూడు రోజుల క్రితం అరెస్ట్ అయి రిమాండ్‌లో ఉన్న బాలాజీ నుంచి మరింత కీలక సమాచారం రాబట్టేందుకు అధికారులు కస్టడీ కోరుతున్నారు. దాదాపు వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని అధికారులు కోర్టును అభ్యర్థించినట్లు సమాచారం.

కాగా, ఈ నెల 19న జరగబోయే విచారణలు ఈ కేసు గమనంలో మరింత కీలకం కానున్నాయి.

## ఏపీ లిక్కర్ స్కామ్... సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు

- మొదటి పేజీ తరువాయి

పిటిషన్లను కొట్టివేసింది. ప్రస్తుతం దర్యాప్తు కీలక దశలో ఉన్నందున బెయిల్ ఇవ్వడం కుదరదని న్యాయస్థానం తేల్చి చెప్పింది.

ఇక, వీరికి గతంలో ఏపీ హైకోర్టు కూడా ముందస్తు బెయిల్ నిరాకరించిన విషయం తెలిసిందే. దాంతో హైకోర్టు తీర్పును ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. దీనిపై శుక్రవారం జస్టిస్ జేబీ పార్దీవాలా ధర్మాసనం విచారించింది. ముందస్తు బెయిల్ ఇస్తే విచారణాధికారి చేతులు కట్టేసినట్లు అవుతుందని న్యాయస్థానం పేర్కొంది. అందుకే బెయిల్ ఇవ్వలేమని స్పష్టం చేసింది.

## నకిలీ ఇళ్ల పట్టాల కేసు
## వల్లభనేని వంశీకి 14 రోజుల రిమాండ్

- మొదటి పేజీ తరువాయి

మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

పలు కేసుల్లో వల్లభనేని వంశీకి బెయిల్ వచ్చినప్పటికీ, మరికొన్ని కేసుల్లో రిమాండ్ ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో, ఆయన ఇప్పట్లో విడుదలయ్యే అవకాశాలు తక్కువే.

## కశ్మీర్‌లో భద్రతా బలగాల జాయింట్ ఆపరేషన్: 48 గంటల్లో ఆరుగురు ఉగ్రవాదులు హతం

- మొదటి పేజీ తరువాయి

సీఆర్పీఎఫ్ సీనియర్ అధికారులు శుక్రవారం శ్రీనగర్‌లో జరిగిన సంయుక్త మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సమావేశంలో కశ్మీర్ ఐజీపీ వీకే బిర్ది కుమార్, విక్టర్ ఫోర్స్ జీఓసీ మేజర్ జనరల్ ధనంజయ జోషి, సీఆర్పీఎఫ్ ఐజీ మితేష్ జైన్ పాల్గొన్నారు. ఐజీపీ వీకే బిర్ది కుమార్ మాట్లాడుతూ, "కాశ్మీర్ లోయలో పెరిగిన ఉగ్రవాద కార్యకలాపాల నేపథ్యంలో అన్ని భద్రతా దళాలు తమ వ్యూహాలను సమీక్షించుకున్నాయి. ఈ సమీక్ష అనంతరం ఆపరేషన్లపై మరింత దృష్టి సారించాం. ఈ సమన్వయం, పెరిగిన ఏకాగ్రతతో గత 48 గంటల్లో రెండు విజయవంతమైన ఆపరేషన్లు నిర్వహించాం. షోపియాన్‌లోని కెలార్, ట్రాల్ ప్రాంతాల్లో జరిగిన ఈ ఆపరేషన్లలో మొత్తం ఆరుగురు ఉగ్రవాదులు హతమయ్యారు. కాశ్మీర్ లోయలో ఉగ్రవాద పర్యావరణ వ్యవస్థను పూర్తిగా నిర్మూలించడానికి మేము కట్టుబడి ఉన్నాం" అని తెలిపారు. విక్టర్ ఫోర్స్ జీఓసీ మేజర్ జనరల్ ధనంజయ జోషి కెలార్, ట్రాల్ ప్రాంతాల్లో జరిగిన ఉగ్రవాద నిరోధక ఆపరేషన్ల గురించి వివరిస్తూ, ఈ రెండు ఆపరేషన్ల సమయంలో భద్రతా దళాలు ఎదుర్కొన్న సవాళ్లను ప్రస్తావించారు. "మే 12న కెలార్‌లోని ఎత్తైన ప్రాంతాల్లో ఉగ్రవాద బృందం సంచరిస్తున్నట్లు మాకు సమాచారం అందింది. మే 13 ఉదయం, కొంత కదలికను గుర్తించిన మా బృందాలు ఉగ్రవాదులను హెచ్చరించగా, వారు కాల్పులతో ప్రతిస్పందించారు. మా దళాలు వారిని మట్టుబెట్టాయి" అని ఆయన వివరించారు. "ట్రాల్ ప్రాంతంలోని ఒక గ్రామంలో రెండో ఆపరేషన్ జరిగింది. మేము గ్రామాన్ని చుట్టుముడుతుండగా, ఉగ్రవాదులు వేర్వేరు ఇళ్లలో స్థానాలు ఏర్పరచుకుని మాపై కాల్పులు జరిపారు. ఈ సమయంలో, గ్రామస్తులైన పౌరులను రక్షించడం మాకు పెద్ద సవాలుగా మారింది. ఆ తర్వాత ముగ్గురు ఉగ్రవాదులను హతమార్చాం. హతమైన ఆరుగురు ఉగ్రవాదుల్లో షాహిద్ కుట్టే అనే వ్యక్తి ఒక జర్మన్ పర్యాటకుడిపై దాడితో సహా రెండు పెద్ద దాడుల్లో పాల్గొన్నాడు. నిధుల సమీకరణ కార్యకలాపాల్లో కూడా అతడి ప్రమేయం ఉంది" అని మేజర్ జనరల్ ధనంజయ జోషి తెలిపారు.

# ఆపరేషన్ సిందూర్ ట్రైలరే, అసలు సినిమా ముందుంది

- మొదటి పేజీ తరువాయి

మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ ఉగ్రవాద చర్యలను ప్రోత్సహిస్తున్న తీరుపై ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గుజరాత్‌లోని భుజ్‌లో ఉన్న భారత వైమానిక దళ (IAF) స్థావరంలో శుక్రవారం ఎయిర్ వారియర్స్, భద్రతా దళాలను ఉద్దేశించి రాజ్‌నాథ్ సింగ్ ప్రసంగించారు. "ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు. అందరూ ఇప్పటిదాకా చూసింది ఒక ట్రైలర్ మాత్రమే. సరైన సమయం వచ్చినప్పుడు భారత సాయుధ దళాలు పూర్తి చిత్రాన్ని ప్రదర్శిస్తాయి" అని ఆయన స్పష్టం చేశారు. ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్‌తో కలిసి వైమానిక స్థావరాన్ని సందర్శించిన రక్షణ మంత్రి, ఆపరేషన్ సిందూర్ ను విజయవంతంగా నిర్వహించినందుకు దళాలను అభినందించారు. తమ గడ్డపై ఉగ్రవాద ఫ్యాక్టరీలను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌పై రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్రహ్మోస్ క్షిపణి శక్తిని పాకిస్థాన్ గుర్తించక తప్పలేదని అన్నారు. "పదేపదే నేరాలు చేసేవారిని ఎలాగైతే నిఘాలో ఉంచుతారో, అలాగే పాకిస్థాన్‌ను కూడా మేము ప్రొబేషన్‌లో ఉంచాం. కాల్పుల విరమణ అంటే చర్యలు పూర్తిగా ఆగిపోయినట్టు కాదు. ఒకవేళ పాకిస్థాన్ తన పద్ధతులు మార్చుకోకుండా మళ్లీ దుస్సాహసాలకు పాల్పడితే, మన దళాలు గట్టి గుణపాఠం చెబుతాయి... మళ్లీ చెబుతున్నా!" అని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. "మన దేశంలో 'పగటిపూట చుక్కలు చూపించడం' అనే ఒక సామెత ఉంది. మేడ్ ఇన్ ఇండియా బ్రహ్మోస్ క్షిపణి పాకిస్థాన్‌కు 'రాత్రి చీకటిలో పగటి వెలుగు' చూపించింది" అంటూ రాజ్‌నాథ్ సింగ్ గర్జించగా, దళాలు హర్షధ్వానాలతో మద్దతు తెలిపాయి. "పాకిస్థాన్‌లో పెంచి పోషిస్తున్న ఉగ్రవాదాన్ని అణచివేయడానికి భారత వైమానిక దళానికి కేవలం 23 నిమిషాలు సరిపోయాయి. ఆపరేషన్ సిందూర్ సమయంలో మీరు చేసిన పని మా అందరికీ గర్వకారణం" అని ఆయన సైనికులను ఉద్దేశించి అన్నారు. దేశాన్ని భయభ్రాంతులకు గురిచేసే వారిని క్షమించే ధోరణికి బదులు, కఠినంగా శిక్షించే చర్యలకు ప్రాధాన్యతనిచ్చే భారతదేశ నూతన భద్రతా సిద్ధాంతాన్ని పునరుద్ఘాటిస్తూ, ప్రపంచంలో ఎక్కడైనా ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించి, దానికి బాధ్యులైన వారిని శిక్షిస్తామని ఆయన ప్రతినబూనారు. "ఆపరేషన్ 'సిందూర్' అంటే, అది కేవలం అలంకరణకు చిహ్నం కాదని, మీ పరాక్రమానికి, దృఢ సంకల్పానికి నిదర్శనమని మీరు ప్రపంచానికి చాటిచెప్పారు" అని సైనికులతో అన్నారు. అంతర్జాతీయ ద్రవ్య నిధి (%×వీఖీ%) ఎక్స్‌టెండెడ్ ఫండ్ ఫెసిలిటీ కార్యక్రమంలో భాగంగా పాకిస్థాన్‌కు నిధులు సమకూర్చడాన్ని కూడా రాజ్‌నాథ్ సింగ్ ప్రశ్నించారు. "అంతర్జాతీయ ద్రవ్యనిధి నుంచి అందుకున్న నిధులలో ఎక్కువ భాగాన్ని పాకిస్థాన్ తన దేశంలోని ఉగ్రవాద మౌలిక సదుపాయాల కోసమే ఖర్చు చేస్తుంది" అని ఆయన ఆరోపించారు. బెయిలౌట్ ప్యాకేజీపైనే ఎక్కువగా ఆధారపడుతున్న పాకిస్థాన్‌కు %×వీఖీ% ఇటీవల 1.023 బిలియన్ డాలర్ల రెండో విడత నిధులను విడుదల చేసిన విషయం గమనార్హం.

# ఏపీ లిక్కర్ స్కాంలో కీలక పరిణామం... ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి అరెస్ట్

- మొదటి పేజీ తరువాయి

పాటు, అప్పటి సీఎం ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డిని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు అదుపులోకి తీసుకున్నారు. మూడు రోజుల పాటు వీరిని విచారించిన సిట్ అధికారులు, మద్యం కుంభకోణంలో వీరి ప్రమేయంపై స్పష్టత వచ్చిన తర్వాత ఈ సాయంత్రం అరెస్టు చేసినట్లు వెల్లడించారు. దాదాపు తొమ్మిది గంటల పాటు వీరిద్దరినీ సిట్ అధికారులు ప్రశ్నించినట్లు సమాచారం. ఈ కేసులో ధనుంజయ్‌రెడ్డి ఏ31 నిందితుడిగా, కృష్ణమోహన్‌రెడ్డి ఏ32 నిందితుడిగా ఉన్నారు. కాగా, ఇదే కేసులో వీరికి ముందస్తు బెయిల్ మంజూరు చేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్లను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. పిటిషనర్లకు వ్యతిరేకంగా తగిన ఆధారాలు ఉన్నాయని, దర్యాప్తు కీలక దశలో ఉన్నందున ఈ సమయంలో ముందస్తు బెయిల్ ఇవ్వలేమని జస్టిస్ పార్థీవాలా నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే అది దర్యాప్తు అధికారి విచారణకు ఆటంకం కలిగించినట్లు అవుతుందని అభిప్రాయపడింది. అంతకుముందు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కూడా వీరి ముందస్తు బెయిల్ అభ్యర్థనను తిరస్కరించగా, ఆ తీర్పును సవాల్ చేస్తూ వీరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే, రెగ్యులర్ బెయిల్ కోసం నిబంధనలు, మెరిట్స్ ఆధారంగా హైకోర్టు లేదా ట్రయల్ కోర్టును ఆశ్రయించవచ్చని సుప్రీంకోర్టు సూచించింది. వేల కోట్ల రూపాయల మద్యం కుంభకోణంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఈ కేసులో, నాటి సీఎంవో కార్యదర్శి ధనుంజయ్‌రెడ్డి, జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డితో పాటు భారతి సిమెంట్స్ పూర్తికాలపు డైరెక్టర్ గోవిందప్ప బాలాజీలను కూడా సిట్ ఇటీవల నిందితుల జాబితాలో చేర్చింది. ఈ కేసులో ఏ33 నిందితుడిగా ఉన్న గోవిందప్ప బాలాజీని సిట్ అధికారులు మంగళవారమే అరెస్టు చేసిన సంగతి తెలిసిందే.

గతంలో ఈ కేసుకు సంబంధించి మే 16 వరకు తదుపరి చర్యలు చేపట్టవద్దని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసినప్పటికీ, విచారణకు హాజరుకావాలని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలోనే విజయవాడలోని సిట్ కార్యాలయంలో గత మూడు రోజులుగా వీరి విచారణ కొనసాగింది. తాజాగా సుప్రీంకోర్టు ముందస్తు బెయిల్ నిరాకరించడంతో వీరి అరెస్టుకు మార్గం సుగమమైంది.

## ఇతరులు పాలసీలు చూసిన చోట ఆయన అవకాశాలు చూశారు

- మొదటి పేజీ తరువాయి

పవన, 2000 మెగావాట్ల బ్యాటరీ స్టోరేజి యూనిట్లను వివిధ దశల్లో నెలకొల్పుతారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 10,000 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అంచనా.

**తిరిగి వస్తున్న పరిశ్రమలు %-% ప్రభుత్వ లక్ష్యాలు**

ఐదేళ్ల విరామం తర్వాత రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ రంగం పునరుజ్జీవనం పొందుతోందని మంత్రి లోకేష్ అన్నారు. "గత ప్రభుత్వ హయాంలో పారిపోయిన కంపెనీలన్నీ మళ్లీ ప్రజాప్రభుత్వంలో తిరిగి వస్తున్నాయి. చంద్రబాబు బ్రాండ్ వల్లే రెన్యూ వంటి సంస్థలు రాష్ట్రానికి వస్తున్నాయి," అని పేర్కొన్నారు. 2029 నాటికి 72 గిగావాట్ల పునరుత్పాదక శక్తిని సాధించాలనేది ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్ర యువతకు ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించే దిశగా ఈ ప్రాజెక్టులు దోహదపడతాయని తెలిపారు. వచ్చే నెలలోనే మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. విద్యుత్ చార్జీలు తగ్గించాలనే లక్ష్యంతోనే ఇటువంటి సంస్థలను ప్రోత్సహిస్తున్నామని, ఇక్కడ తయారయ్యే విద్యుత్ రాష్ట్రంతో పాటు దేశ అవసరాలకు ఉపయోగపడుతుందని వివరించారు.

రెన్యూ సంస్థ ఛైర్మన్ సుమంత్ సిన్హా మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఏపీ అభివృద్ధి పథంలో దూసుకువెళుతోందని, పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలు ఉన్నాయని కొనియాడారు. ప్రధాని మోదీ వికసిత్ భారత్ లక్ష్యానికి, సీఎం చంద్రబాబు విజన్ తోడైందని, ఏపీలో ఏర్పాటు చేస్తున్న ఈ కాంప్లెక్స్ దేశంలోనే అతిపెద్దదని పేర్కొన్నారు. స్థానిక రైతులు సహకరించాలని ఆయన కోరారు.

గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ, ఈ ప్రాజెక్టు రాకతో స్థానిక రైతులకు ఎకరాకు రూ.35 వేల వరకు కౌలు లభిస్తుందని, వారి పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# నేషనల్ హైవే గ్రీన్ బెల్ట్ లో
## అభివృద్ధి పనులకు శంఖుస్థాపన



- నగర మేయరు పీలా శ్రీనివాసరావు.

**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, మే 16** :మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ ఉత్తర నియోజకవర్గం పరిధిలో గల 53, 54 వార్డులలో నేషనల్ హైవే కు అనుకొని ఉన్న గ్రీన్ బెల్ట్ లో ప్రజల ఆరోగ్యం, శరీర సౌష్ఠవం,ఆహ్లాదం కొరకు పార్కుల అభివృద్ధి, వాకింగ్ ట్రాక్ లు, జిమ్ ఎక్విప్మెంట్లు, పిల్లల ఆటల కొరకు చిల్డ్రన్స్ ప్లే ఎక్విప్మెంట్ ల నిర్మాణాల కొరకు జీవీఎంసీ పలు అభివృద్ధి కార్యక్రమాలకు సుమారు 70 లక్షల రూపాయలు మంజూరు చేసిందని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు పి, విష్ణుకుమార్ రాజు, 53 వ వార్డు కార్పొరేటర్ బర?త్ ఆలీ, 54 వ వార్డు ప్రతినిధులతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి భూమి పూజ చేశారు. ;%ఎ%ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విశాఖ నగరంలో గ్రీన్ బెల్ట్ లను ఆక్రమణకు గురికాకుండా వాటిని సద్వినియోగం పరుచుకునే క్రమంలో భాగంగా ప్రజల ఆరోగ్యం,ఆహ్లాదం కొరకు, పిల్లల ఆటల కొరకు నేషనల్ హైవే లో పార్వతి నగర్ గ్రీన్ బెల్ట్ నందు 20 లక్షల రూపాయలతో వాకింగ్ ట్రాక్, చిల్డ్రన్ ప్లే ఎక్విప్మెంట్ ,జిమ్ ఎక్విప్మెంట్ నిర్మాణం, 19 లక్షల 10 వేల తో జ్యోతి నగర్ గ్రీన్ బెల్ట్ పార్కు అభివృద్ధి, జిమ్ ఎక్విప్మెంట్, చిల్డ్రన్ ప్లే ఎక్విప్మెంట్ నిర్మాణం, 10 లక్షల 60 వేల రూపాయలతో లక్ష్మీ నగర్ గ్రీన్ బెల్ట్ పార్క్ అభివృద్ధి ప్లేగ్రౌండ్ ఏర్పాటు నిర్మాణం, అలాగే 20 లక్షల రూపాయలతో వివేకానంద నగర్ గ్రీన్ బెల్ట్ పార్క్ అభివృద్ధి ఏర్పాట్లకు నిర్మాణాల కొరకు శంకుస్థాపన చేయడం జరిగిందని, ఈ అభివృద్ధి పనులను త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయవలసిందిగా జీవీఎంసీ అధికారులకు ఆదేశించడమైనదని , ఈ అభివృద్ధి కార్యక్రమా ల నిర్మాణాలు పూర్తయిన అనంతరం ప్రజలు ఈ సౌకర్యాలను ఉపయోగించు కోవాలని మేయర్ తెలిపారు.అనంతరం ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు పి విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా ఉత్తరం నియోజకవర్గంలో విశాఖ నగర మేయరు గా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసినందుకుగాను మేయర్ కు అభినందనలు తెలిపారు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను ఉత్తరం నియోజకవర్గంలో జీవీఎంసీ మంజూరు చేసేందుకు సహకరించాలని మేయర్ ను కోరారు.

ఈ శంకుస్థాపన కార్యక్రమాల్లో జీవీఎంసీ అధికారులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకు లు నజీర్, ఉషా కిరణ్, సురేష్ బాబు తదితరు లు పాల్గొన్నారు

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

## ఉపాధి హామీతో సాగునీటి పనులకు ప్రాధాన్యత..





మన్యం జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్..

**కురుపాం / గరుగుబిల్లి, పెన్ పవర్, మే 16 :** జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా రైతులకు బహుళ ప్రయోజనాలైన పనులకు ప్రాదాన్యతనిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. గరుగుబిల్లి మండలం కొంకిడి వరంలో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చెరువు ఫీడర్ నిర్మాణ పనులకు శుక్రవారం కలెక్టర్ శంకుస్థాపన చేశారు. ఉపాధి హామీ పథకం కూలీలతో ముఖా ముఖి ముచ్చటించారు. గత నెల వరకు ప్రభుత్వం ఉపాధి హామీ పనులు కూలీకు వేతనాలను మంజూరు చేసినందున వేతనదారులకు అందినది లేనిది ఆరా తీశారు. వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా ఉదయం పూట త్వరగా పనులు మొదలు కావాలని సూచించారు. ఉపాధి హామీ పథకం వేతనంతో జీవన ప్రమాణాలు మెరుగు పరుచుకోవాలని కోరారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో చెరువు నుంచి చెరువుకి కలుపుతూ చేపట్టే పనులు 120 మంజూరు చేసినట్లు తెలిపారు. మండలంలో 11 పనులు మంజూరైనట్లు వివరించారు. గ్రామంలో గల బోనివాని చెరువు లోకి వచ్చే ఫీడర్ ఛానల్ గండి కొట్టిన చోట జాతీయ ఉపాధి పనుల కింద రూ. 8 లక్షల వ్యయంతో నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. రైతులకు బహుళ ప్రయోజనం చేకూర్చే ఫారం పాండ్స్ (నీటి కుంటలు), సాగునీటి కాలువలు, చెరువులను కలిపే కాలువ పనుల నిర్మాణాలు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అల్లు అప్పల నాయుడు, డుమా పి డి కె.రామ చంద్ర రావు, జలవనరుల శాఖ ఇంజనీరింగ్ అధికారులు ఆర్.అప్పల నాయుడు, ఉదయ్ భాస్కర్, ఎంపీడీఓ జి.పైడి తల్లి, ఈ ఓ పి ఆర్ డి సీహెచ్. కూర్మి నాయుడు, తదితరులు, పాల్గొన్నారు.

# ఆకస్మిక ట్రైన్ తనిఖీల్లో పట్టుబడిన 20.5 కిలోల గంజాయి





### అక్రమ రవాణ నియంత్రణకు రైళ్ళలో ఆకస్మిక తనిఖీలు
### విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,విజయనగరం,మే 16 :** విజయనగరం జిల్లాలో గంజాయి, మద్యం, ప్రేలుడు సామగ్రి, డ్రగ్స్, గుట్కాల అక్రమ రవాణ నియంత్రణకు మరియు అనుమానస్పద వ్యక్తులను గుర్తించి, వారిని అదుపులోకి తీసుకొనేందుకు ప్రయాణికులతో రద్దీగా వెళ్లే మూడు ట్రైన్స్ ను లక్ష్యంగా చేసుకొని మే 15న ఆకస్మిక తనిఖీలు చేపట్టినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మే 16న తెలిపారు.ఈ సందర్భం గా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, మాట్లాడుతూ - జిల్లాలో మద్యం, గంజాయి,మందుగుండు, ప్రేలుడు, డ్రగ్స్, గుట్కాల అక్రమ రవాణ నియంత్రణకు, అనుమానస్పద వ్య క్తులను అదుపులోకి తీసుకొనే లక్ష్యంతో చీపురుపల్లి, బొబ్బిలి, ఎస్.కోట రైల్వే స్టేషన్లులో పోలీసు అధికారులు, సిబ్బంది, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్ సిబ్బందితో తనిఖీలు చేపట్టా మన్నారు. బొబ్బిలి రైల్వే స్టేషనులో కోరావుట్ నుండి విశాఖపట్నం వెళ్ళే డి.ఎం.యు. చీపురు పల్లి రైల్వే స్టేషనులో గుణుపూరు నుండి విశాఖ పట్నం వెళ్ళే ట్రైన్, ఎస్.కోట రైల్వే స్టేషనులో కిరండల్ నుండి విశాఖపట్నం వెళ్ళే ట్రైన్లను లక్ష్యంగా చేసుకొని పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారన్నారు.తనిఖీల్లో ట్రైన్స్ లో ప్రయాణించే పాసింజర్స్ కు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పోలీసు అధికారులు, సిబ్బంది బృందాలుగా ఏర్పడి, ఒక్కొక్క కంపార్టుమెంటును ఇద్దరు ఎస్ఐల ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది, డాగ్, బాంబ్ స్క్వాడ్స్ తనిఖీలు చేపట్టామన్నారు. ఈ తనిఖీల్లో ట్రైన్లను ఆయా పోలీసు స్టేషనులో నిలిపి వేయకుండా, ఆయా ట్రైన్స్ ను పోలీసు అధికారులు, సిబ్బంది కొత్తవలస వెళ్ళేంత వరకు ప్రయాణించి, ప్రయాణికుల బ్యాగులు, లగేజ్లను క్షుణ్ణంగా తనిఖీ చేసారన్నారు. ఈ తనిఖీల్లో ఎస్టీఎఫ్, బాంబ్ డిస్పోజల్ టీమ్స్, డాగ్ స్క్వాడ్స్ కూడా పాల్గొన్నాయి. ఈ తనిఖీలు చేపట్టే ముందు ట్రైన్స్ లో చేపట్టా ల్సిన విధుల గురించి విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు ఎస్.కోట రైల్వే స్టేషను వద్ద, బొబ్బిలి డిఎస్పీ జి.భవ్యరెడ్డి బొబ్బిలి రైల్వే స్టేషను వద్ద, చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘ వులు చీపురుపల్లి రైల్వే స్టేషను వద్ద రైడ్స్ లో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బంది, ఎస్టీఎఫ్, బాంబ్, డాగ్ స్క్వాడ్ బృందాలకు దిశా నిర్దేశం చేసారు. ఈ అకస్మిక తనిఖీల్లో 20.5 కిలోల గంజాయి, నలుగురు నిందితులు పట్టు బడగా, తదుపరి చర్యల నిమిత్తం జి.అర్.పి. పోలీసులకు అప్పగించామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ తరహా తనిఖీలను భవిష్యత్తులో కూడా కొనసాగించి, నేర నియంత్రణకు ఆకస్మిక తనిఖీలు చేపడతామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు.ఈ తనిఖీలను విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, బొబ్బిలి డిఎస్పీ జి.భవ్యరెడ్డి, చీపురువల్లి డిఎస్పీ ఎస్.రాఘ వులు పర్యవేక్షించగా, తనిఖీల్లో బొబ్బిలి సిఐ కే.సతీష్ కుమార్, చీపురుపల్లి సిఐ శంకర్రావు, రాజాం రూరల్ సిఐ హెచ్.ఉపేంద్రరావు, ఎస్.కోట సిఐ వి.నారాయణ మూర్తి, ఎస్. కోట రూరల్ సిఐ ఎల్. అప్పలనాయుడు, కొత్తవలస సిఐ సిహెచ్.షణ్ముఖరావు, ఎల్.భాస్కరరావు, శోభన్ బాబు, మూడు సబ్ డివిజన్లకు చెందిన 30మంది ఎస్ఐలు, 150మంది పోలీసు సిబ్బంది, డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోసల్ టీమ్స్ పాల్గొన్నాయి.

## పిడుగులు పడేటప్పుడు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలి..



**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, మే 16 :** పిడుగులు పడేటప్పుడు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వాతావరణంలో మార్పులపై రాష్ట్ర విపత్తుల సంస్థ ఎప్పటికప్పుడు సమాచారాన్ని ఫోన్ ద్వారా కూడా అందిస్తుందని, వాటి ఆధారంగా ప్రజలు అప్రమత్తమై సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని కోరారు. "మీ ప్రాంతంలో పిడుగులు పడే అవకాశం ఉంది. ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడేప్పుడు చెట్లు, టవర్స్, పోల్స్, పొలాలు, బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదు. సురక్షితమైన భవనాల్లో ఆశ్రయం పొందండి" అని ఏపీ విపత్తుల సంస్థ ఫోన్ లలో అప్రమత్తం చేస్తుందని వాటిని పాటించాలని పిలుపునిచ్చారు.

**ఎండల తీవ్రతపైనా సమాచారం**

"మీ ప్రాంతంలో ఎండతీవ్రతతో పాటు వడగాల్పులు వీచే అవకాశం ఉంది. తలకి టోపి పెట్టుకోవాలి/రూమాలు కట్టుకోవాలి. ఎక్కువగా మంచి నీరు, మజ్జిగ, గ్లూకోజు, నిమ్మరసము, కొబ్బరినీరు, ఓ ఆర్ ఎస్ త్రాగాలని " కూడా ఏపీ విపత్తుల సంస్థ సూచిస్తుందని అన్నారు.

వాతావరణ హెచ్చరికల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని కోరారు. వివిధ ప్రాంతాల్లో పిడుగుపాటుకు ఒకరిద్దరు మృతి చెందినట్లు సమాచారం అందుతుందని ప్రజలందరూ వీటి పట్ల జాగ్రత్త వహించాలని అన్నారు.

# రాష్ట్ర పర్యాటక, గృహనిర్మాణ శాఖల ప్రగతి భవిష్యత్ కార్యాచరణ పై సమీక్ష

- పర్యాటక, గృహనిర్మాణ ప్రాజెక్టుల స్పెషల్ సి.ఎస్. అజయ్ జైన్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, మే 16** :రాష్ట్ర పర్యాటక, గృహనిర్మాణ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ ఆ శాఖల ప్రగతిపై, భవిష్యత్ కార్యాచరణపై శుక్రవారం సాయంత్రం జిల్లా అధికారులతో సమీక్షించారు. కలెక్టరేట్ మీటింగ్ హాలులో జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, ఇతర అధికారులతో కలిసి వివిధ అంశాలపై చర్చించారు. ముందుగా జిల్లాలోని పర్యాటక ప్రాజెక్టుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఔత్సాహిక కంపెనీలకు భూ కేటాయింపులు, ప్రభుత్వ సహకారం, సాం కేతిక ప్రక్రియలు, ఇతర అంశాలపై అధికారుల ను ఆరా తీశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం, పాలసీలకు అనుగుణంగా భూ కేటాయింపులు చేయాలని పర్యాటక శాఖ అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. పర్యాటక శాఖకు అశోక్ లేల్యాండ్, పోర్ట్ లు అందిస్తున్న డబుల్ డెక్కర్ బస్సుల నిమిత్తం ఛార్జింగ్ స్టేషన్లను నెలకొల్పాలని, అనువైన ప్రాంతాలను గుర్తిం చాలని సూచించారు. అంతకముందు భోగా పురం ఎయిర్పోర్ట్ పనులను పరిశీలించిన ఆయ న భీమిలి మండలం అన్నవరం వద్ద చేపట్టను న్న ఒబెరాయ్, ఫెయిర్ గ్రూప్ హొటళ్ల నిర్మాణా లకు సంబంధించిన స్థలాలను పరిశీలించారు.

జిల్లాలో వివిధ స్కీములు కింద చేపడుతున్న ఇళ్ల నిర్మాణాల పురోగతిపై సమీక్షించిన ఆయన వివిధ అంశాలపై అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని, లక్ష్యాలకు అనుగుణంగా పని చేసి ఉత్తమ ఫలితాలు సాధించాలని నిర్దేశించారు.వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ లు అజయ్ జైన్ కు వివరించారు. ఇక్కడ చేపట్టిన పనులు, సాధించిన ఫలితాలను వెల్లడించారు.




పర్యాటక శాఖ రీజినల్ డైరెక్టర్ జగదీష్, జిల్లా పర్యాటక శాఖ అధికారిణి జె. మాధవి, గృహ నిర్మాణ శాఖ జిల్లా అధిపతి సత్తిబాబు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల భాగస్వామ్యంతో డెంగ్యూ నియంత్రణ

- వైద్యాధికారి రాంబాబు.



**డుంబ్రిగూడ,పెన్ పవర్,మే 16:** ప్రజల భాగస్వామ్యంతో డెంగ్యూ నియంత్రణ సాధ్యమని మండల వైద్య అధికారి రాంబాబు అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య అధికారి రాంబాబు ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా వైద్య సిబ్బంది ఫ్లెక్సీలతో డుంబ్రిగూడ పురవీధుల గుండా డెంగ్యూ పై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. మురుగునీరు నిల్వ లేకుండా చేసినట్లయితే డెంగ్యూ నివారణ చేయవచ్చు అన్నారు. ప్రజల్లో మూడవ నమ్మకాలను తొలగించవలసిన బాధ్యత మన అందరి పైన ఉందని చెప్పారు. ప్రతి గ్రామ పరిసరాలతో పాటు ప్రతి నివాసగృహాల చుట్టూ పాత వస్తువులతో పాటు వ్యర్థ పదార్థాలు లేకుండా జాగ్రత్తపడినట్లయితే సులువుగా డెంగ్యూ నివారణ చేయవచ్చు అని చెప్పారు. ఎవరికైనా ఎటువంటి లక్షణాలున్న తక్షణమే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఆశ్రయించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెదవలసలో ఎయిడ్స్ మరియు డెంగ్యూ పై అవగాహన కార్యక్రమాలు





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మే 16:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో, నాగసాయి కళాబృందం వారి ద్వారా పెదవలస వారపు సంతలో ఎయిడ్స్ వ్యాధిపై కళాజాత కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఎయిడ్స్ వ్యాధి లక్షణాలు, వ్యాధి సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు కళాజాత రూపంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గూడెం కొత్త వీధి మండల ఉపాధ్యక్షులు సప్పగెడ్డ ఆనంద్,వైద్యాధికారులు డాక్టర్ కోమలి, డాక్టర్ పృద్విష, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్, రోజిగోల్డ్ హెచ్‌వీ, ఏఎన్ఎంలు మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. అదే రోజు "జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం" సందర్భంగా పెదవలస వారపు సంతలో అవగాహన ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలీకి ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడిన డాక్టర్ కోమలి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా మరియు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం ద్వారా మాత్రమే డెంగ్యూ వంటి వ్యాధుల నివారణ సాధ్యమవుతుందన్నారు. సమాజం అంతటితో భాగస్వామ్యంతోనే ఈ వ్యాధులను ఎదుర్కొనడం సాధ్యమవుతుందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పృద్విష, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసరావు, ల్యాబ్ టెక్నీషియన్ రమాదేవి, జయశ్రీ, రోజిగోల్డ్ హెచ్‌వీ మరియు పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అసరాడలో డెంగ్యూ నివారణ అవగాహన ర్యాలీ,వైద్య శిబిరం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 16**:జిల్లా అధికారులు ఇచ్చిన ఆదేశాల మేరకు, గూడెం కొత్తవీధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వినయ్ కుమార్ నేతృత్వంలో, సీలేరు సబ్ యూనిట్ అధికారి ఆర్. కన్నబాబు పర్యవేక్షణలో రింతాడ సచివాలయం 1 అసరాడ గ్రామంలో డెంగ్యూ నివారణ మాసోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలీలో గ్రామ ప్రజలకు డెంగ్యూ వ్యాధి నివారణపై కీలకమైన సూచనలు చేయబడ్డాయి. ఇంటిలో, ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నీటి డబ్బాలు, తొట్టెలు, ట్యాంకులకు మూతలు పెట్టాలని సూచించారు. దోమ కాటుకు గురికాకుండా దోమతెరలు వాడాలని, ప్రతి శుక్రవారం 'డ్రై డే' పాటించాలని వివరించారు. "దోమల నివాసాలను తొలగించండి – డెంగ్యూ వ్యాధి నుంచి రక్షించుకోండి" అనే నినాదంతో ప్రజల్లో అవగాహన కల్పించబడింది. పరిశుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చని వైద్యులు తెలిపారు. అంతేకాక, గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించబడింది. ఇందులో జ్వరం పీడితులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయబడినాయి. బీపీ,షుగర్, గర్భిణీలకు తగిన పరీక్షలు నిర్వహించి, మందులు క్రమం తప్పకుండా వాడాలని సూచించారు. గ్రామంలో ఒకటి లేదా రెండు మలేరియా కేసులు వచ్చినా, తక్షణమే ఐఆర్ఎస్ మరియు ఇఎస్ఎస్ స్ప్రేలు సబ్ యూనిట్ అధికారి పర్యవేక్షణలో చేయబడుతున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ వినయ్ కుమార్, సబ్ యూనిట్ అధికారి ఆర్. కన్నబాబు, హెల్త్ అసిస్టెంట్ సత్య నారాయణ,ఎఎన్ఎం భాగ్యలక్ష్మి, సచివాలయ ఎఎన్ఎం కుమారి, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్ పార్వతి, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## వర్షానికి నేలమట్టమైన నివాస గృహాలు.

- ప్రభుత్వమే ఆదుకోవాలని
- బాధితులు ఆవేదన



**డుంబ్రిగుడ, పెన్ పవర్,మే 16:** మండలంలోని కొర్ర పంచాయితీ గొందివలస గ్రామంలో శుక్రవారం ఎడతెరిపి లేకుండా ఏకధాటిక కురిసిన వర్షానికి తామర్ల. చిన్న పొట్టన్న, గెమ్మెలి. వెంకట్రావు అనే గిరిజనుల రెండు నివాస గృహాలు ఏకధాటిక కురిసిన గాలివానకు నీలమట్టమవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని బాధిత గిరిజనులు వాపోయారు. గాలివాన వర్షం కారణంగా హఠాత్తుగా గృహాలు నేలమట్టడం కావడం వలన వారి వారి వస్తువులతో పాటు వినియోగించే ఆహార పదార్థాలైన ధాన్యం, తదితర వంటి ఆహార దిన్సులు, వినియోగించే సామ గ్రిలు పోవడంతో ఇబ్బందులు పడుతున్నామని బాధిత గిరిజనులు అంటున్నారు. ఈ విషయంపై మండల అధికారులు స్పందించి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బాధితులు అధికారులకు కోరుతున్నారు.

## కాఫీ రైతులకు క్లైమేట్ స్మార్ట్ అగ్రికల్చర్ శిక్షణ కార్యక్రమం







**గూడెం కొత్త వీధి,మే 16**:గిరిజన జీవనోపాధి మెరుగుదల కార్యక్రమం %-% క్లైమేట్ స్మార్ట్ అగ్రికల్చర్ ప్రాజెక్టులో భాగంగా విజయవాహిని ఛారిటబుల్ ఫౌండేషన్ (టాటా ట్రస్టు ఆధ్వర్యంలో) ప్రాంతీయ కాఫీ పరిశోధన స్థానం, రాఘవేంద్ర నగర్ లో కాఫీ రైతులకు శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ శిక్షణా శిబిరంలో కాఫీ సాగులో మెరుగైన యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించబడింది. ముఖ్యంగా కాండం తొలిచే పురుగుల నియంత్రణపై వ్యవసాయ సాంకేతిక నిపుణులు డాక్టర్ అప్పలరాజు రైతులకు విశ్లేషణాత్మకంగా వివరించారు. అలాగే శాస్త్రవేత్తలు సునీల్ బాబు మరియు నాగేశ్వరరావు కాఫీ నర్సరీ యాజమాన్యం, పోషక వ్యవస్థ, నీడ పెంపకం వంటి అంశాల్లో రైతులకు ఉపయోగకరమైన సూచనలు చేశారు. అధిక దిగుబడికి పాటించాల్సిన చర్యలపై వివరమైన సమాచారం అందించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన కాఫీ రైతులు పాల్గొని,తమ అనుభవాలను పంచుకున్నారు. శిక్షణ అనంతరం రైతులు ఈ కార్యక్రమం ద్వారా తాము సాంకేతికంగా ఎంతో నేర్చుకున్నామనీ, తమ కాఫీ సాగులో కొత్త మార్పులకు ఇది దోహదపడుతుందనీ చెప్పారు. గ్రామీణ వ్యవసాయ అభివృద్ధికి ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు ఎంతో మేలు చేస్తాయని నిర్వాహకులు తెలిపారు.

## పీహెచ్ సి లో డెంగ్యూ పై అవగాహన సదస్సు



**గాజువాక :పెన్ పవర్ ,మే 16** జాతీయ డెంగు దినోత్సవం సందర్భాన్ని పుష్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ ఎం సుధాకర్ ఆధ్వర్యంలో ర్యాలీ మరియు అవగాహన సదస్సు నిర్వహించారు . ఆశా, ఏఎన్ఎంలు, పీహెచ్సీ సిబ్బంది మరియు పేషెంట్ అటెండెన్స్ పాల్గొన్నారు వైద్య సిబ్బంది మాట్లాడుతూ ఈ చుట్టుపక్కల ఎవరికైనా జ్వరము శరీరంపై దద్దుర్లు ఉన్న యెడల వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు వచ్చి ఉచితంగా డెంగ్యూ పరీక్షలు చేయించుకొని ఉచితంగా మందులు తీసుకోవలసిందిగా కోరారు . సిహెచ్ఓ పి నాగ అప్పారావు మాట్లాడుతూ ఎడిస్ ఈజిప్ట్ అనే దోమ ద్వారా డెంగ్యూ వ్యాధి వ్యాప్తి చెందుతుందని అందువలన ఆ దోమ లార్వాలను ఇంటి చుట్టుపక్కల ఉన్న ఇంటి నిల్వలను ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే పాటించాలని దీనికి గృహిణి లు అందరూ సహకరించాలని కోరారు. ఈ దోమ పగలు కుడుతుంది కాబట్టి గర్భిణీ స్త్రీలు చిన్నపిల్లలు మరియు పెద్ద వయసు వాళ్ళు దోమ బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్స్ రాము, సురేష్ ,హెచ్ వి రత్నాలు పీహెచ్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగుల స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభించిన - కేఎన్ఆర్,టిఆర్ఆర్

**దివ్యాంగులకు ఉచితంగా వసతి ,భోజనం, నైపుణ్యంలో శిక్షణ మరియు ఉపాధి అవకాశాలు**







**గాజువాక :పెన్ పవర్ ,మే 16 :**కల్చర్ ఫౌండేషన్ చైర్మన్ , బిజేపి గంగవరం మండలం అధ్యక్షుడు పేర్ల అప్పారావు ఆధ్వర్యంలో పెదగంట్యాడ గౌడ్డువానిపాలెంలో దివ్యాంగుల స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా బిజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు , జనసేన నాయకుడు తిప్పల రమణారెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 25 మంది దివ్యాంగులకు ఉచితంగా 45 రోజుల పాటు కంప్యూటర్ కోర్సు,ఆఫీస్ స్టాఫ్ అసిస్టెంట్ వంటి వృత్తి విద్యలో ఉచితంగా వసతి ,భోజనం,శిక్షణ ఇచ్చి వారికి పలు సంస్థల్లో ఉద్యోగాలు ఇప్పిస్తారని తెలిపారు. గాజువాకలో ఉన్న మూగ, చెవుటి,అంద వంటి దివ్యాంగ విధ్యార్ధులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కల్చర్ ఫౌండేషన్ ద్వారా పేర్ల అప్పారావు చేస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు ములకలపల్లి ప్రకాష్ , జిలకర్ర రమణ ,భువనేశ్వరి , గిరి తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధ్వజస్తంభ ఏర్పాట్లు



**గాజువాక: పెన్ పవర్ ,మే 16** జీవీఎంసీ 65వ వార్డ్ వాంబే కాలనీ గరుడాద్రి కొండపై వెలిసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో అంగరంగ వైభవంగా సన్నాహాలు జరుగుచున్నవి. వాడపల్లి సూర్యనారాయణ రాజు వెంకయ్యమ్మ కుమారులు వాడపల్లి ప్రసాద్ రాజు లావణ్య, వాడపల్లి అప్పల నరసింహరాజు, అనురాధ వారి ఆర్థిక సహాయంతో సొమ్మిద చెట్టు ను వేద పండితుల సన్నాయి మేళం నడుమ గాజువాక బీసీరోడ్డు నుండి వాంబే కాలనీ ఆలయం వరకు భక్తుల దర్శనార్థం ఊరేగింపుగా దేవాలయం వరకు తీసుకురావడం జరుగుతుంది. త్వరలో ధ్వజస్తంభం పనులు వేగవంతముగా జరుగుతాయి నిర్వాహకులు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో మిత్తని అప్పల రెడ్డి, ఆడారి సూరిబాబు, మణికుమార్ ఆచార్యులు,రమణ, తిప్పల స్వాతి, ఆర్.లత, రాజులమ్మ,గౌరుసు రామలక్ష్మి, కొవిరి సత్య రావు, జానకి,కలి ప్రసాద్,కుమారి, మంత్రి అనిత,టి.కుమారి, చాముండేశ్వరి, శ్రీలక్ష్మి మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పీకే గూడెంలో పీఎం జన్ మాన్ గృహాలకు గ్రౌండింగ్ మేళా



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మే 16:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం పీకే గూడెంలో పీఎం జన్ మన్ గృహాలకు సంబంధించి ఎంపీపీ బోయిన కుమారి, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, స్థానిక సర్పంచ్ కొర్ర సుభద్ర, ఎంపీటీసీ రిమల రాజేశ్వరి, టిడిపి మండల అధ్యక్షులు ముక్కలి రమేష్ ఆధ్వర్యంలో మండల గృహ నిర్మాణ శాఖ ఏఈ సెగ్గే సూరిబాబు పర్యవేక్షణలో గ్రౌండింగ్ మేళను నిర్వహించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ శాఖ ఏఈ సెగ్గే సూరిబాబు మాట్లాడుతూ గూడెం కొత్తవీధి మండలం మొత్తం నూతనంగా 1359 పీఎం జన్ మన్ గృహాలు మంజూరు అయ్యాయని అలాగే అధికారుల ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం గ్రౌండింగ్ మేళ నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. పీకే గూడెం గ్రామానికి 45 గృహాలు మంజూరు అయ్యాయని వాటికి సంబంధించి గ్రౌండింగ్ మేళ నిర్వహించటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ముక్కలి మహేష్,సురకత్తి నాగేశ్వరరావు,మొట్టడం వెంకటేష్,ఉప సర్పంచ్ కొర్ర రాంబాబు, జేఏసీ నాయకులు రిమెల పాల్, గృహ నిర్మాణ శాఖ వర్క్ ఇన్స్పెక్టర్ పి.చిట్టి పడాల్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ జోష్నా దేవి, గ్రామస్తులు జి.కామేశ్వరరావు,జి.లింగు, జి.సుబ్బారావు,వి.లక్ష్మణ్,పి.రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# దోమలు ప్రజా ఆరోగ్యానికి ప్రధాన శత్రువులు

- పరిశీలించండి,పరిశీలించండి,శుభ్రం చేయండి
- జాతీయ డెంగ్యు దినోత్సవంర్యాలీ నిర్వహణ.
- మూడు పద్ధతులను పాటించండి %-% డెంగ్యు ను ఓడించండి అనే నినాదంతో భారీ ర్యాలీ.
- ఇంటి చుట్టు ప్రక్కల దోమల ఉత్పత్తి అయ్యే నీటి నీల్వలుఉన్నాయేమో చూడండి
- అటువంటి నీటి నీల్వలుశుభ్రం చేయండి లేదా తొలగించండి.
- నీరు నిల్వ ఉండే తోట్టెలు , డబ్బాలు వంటి వాటిపై మూతలు ఉంచండి.




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం ,మే 16 :** జాతీయ డెంగ్యు దినోత్సవము సందర్భముగా జి.వి.యం.సి సిబ్బంది, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, డిస్ట్రిక్ట్ మలేరియా సిబ్బంది మరియు జోనల్ మలేరియా సిబ్బంది సంయుక్త ముగా కలసి భారి ర్యాలీ నిర్వహించడము జరిగినదని జీవీఎంసీ బయాలజిస్ట్ సాంబమూర్తి పేర్కొన్నారు. సదరు ర్యాలీ ని రిజినల్ డైరెక్టర్ అఫ్ మెడికల్ అండ్ హెల్త్ సర్విస్ డాక్టర్. రాధా రాణి జెండా ఊపి ప్రారంభించారు. సదరు ర్యాలీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వారి కార్యాలయము నుండి ప్రారంభమై బుల్లయ్య కాలేజి పరిసర ప్రాంతాలలో నిర్వహించాడ మైనది. ప్రజలలో డెంగ్యు వ్యాధి గురించి అవగాహనా పెంపోదించడము. నివారణ చర్యలపై దృష్టి పెట్టడము ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశము ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గత పది సంవత్సరమూలా నుండి డెంగ్యు వ్యాధి తగ్గించడములో గణనీయ మైన ప్రగతి ని సాధించింది. రాష్ట్రములో 26 జిల్లాలలో ఐదు జిల్లాలు అనగా కర్నూలు, నంద్యాల , విశాఖప ట్నం, తిరుపతి, కాకినాడ జిల్లాలలో డెంగ్యు కేసులు నమోదు అవుచున్నాయన్నారు .

దోమలు ప్రజా ఆరోగ్యానికి ప్రధాన శత్రువులు దోమల ద్వారా మలేరియా, ఫైలేరియా, డెంగ్యు, చికున్ గున్యా, మెదడువాపు, జికా వంటి వ్యాధులు వ్యాప్తిచెందుతాయ.మన ఇల్లు మరియు పరిసారాలలో సాదారణముగా, ఏనాఫిలస్ , క్యూలేక్స్ , ఏడిస్ ,మాన్స్ నియా ,ఆర్మిజరిస్ దోమలు పెరుగుతాయి. డెంగ్యు అనేది వైరస్ జ్వరం ఇది ఏడిస్ దోమ కాటు వలన వ్యాప్తి చెందుతుంది ఈ దోమ ముఖ్యముగా పగటి పూట కుడుతుంది. ఒక్కసారిగా వచ్చే అధిక జ్వరము , కంటి వెనుక నొప్పి , కండరాల నొప్పి , జుట్టు ఊడి పోవడము. చర్మలుపై ఎర్రటి మచ్చలు , డెంగ్యు జ్వర లక్షణాలన్నారు. దోమలు వ్యాప్తి అరికట్టు టకు తీసుకొను చర్యలు దోమ లాటు రక్షణ కొరకు తీసుకొను చర్యలు ప్రతి ఒక్కరు త ఇంటి పరిసారాలను పరిశుభ్రముగావుంచుకొని నీరు నిలువ లేకుండా చూసు కొని ,ఫ్రేడే డే డ్రై డే కార్యక్రమమును పాటించి దోమల ఉత్పత్తిని అరికట్టుటలో భాగస్వామ్యములు కావలనని ఈ ర్యాలీ ద్వారా తెలియ పరచడమైనది. ఈ ర్యాలీ లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, డాక్టర్ .పి.జగదీశ్వర రావు, జోనల్ మలేరియ ఆఫీసు, అసిస్టెంట్ డైరెక్టర్ కె.వి.ఎస్. ప్రసాద రావు, జిల్లా మలేరియా ఆఫీసర్ ఎం. తులసి, జిల్లా ఇమ్యునైజేషణ్ ఆఫీసర్ డాక్టర్ లూసి, ఉమన్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సమత, పి.ఓ. ఎం.సి.డి. డాక్టర్ హారిక, డిస్ట్రిక్ట్ సర్వేలన్స్ ఆఫీసర్ జగదీష్ ప్రసాద్, డి.ఇ.ఎం.ఓ. బి. నాగేశ్వరరావు, డి.సి.ఎం.ఓ. ఉమావతి, బయాలజిస్ట్ డి. సాంబమూర్తి మొదలగు వారు పాల్గొని ర్యాలీని జయప్రదం చేశారన్నారు.

# సేంద్రియ మామిడి పండ్ల మేళాను జయప్రదం

- శని, ఆది వారాలలో విశాలాక్షి నగర్ బివికె కళాశాలలో.
- అరుదైన మామిడి పండ్ల మేళాకు తరలి రండి
- పాలెం నేచురల్స్ అశోక్, కార్యదర్శి, గోఆదారిత ప్రకృతి ఆధారిత రైతుల సంఘం



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, మే 16 :** సేంద్రియ మామిడి పండ్ల మేళాను జయప్రదం చేయమని గో ఆదారిత ప్రకృతి ఆధారిత రైతుల సంఘం కార్యదర్శి పాలెం నేచురల్స్ అశోక్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం విశాలాక్షి నగర్ లోని బివికె విద్యా సంస్థలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శనివారం సాయంత్రం 5 గంటల నుండి ఆదివారం రాత్రి వరకు విశాలాక్షి నగర్ బివికె కళాశాలలో మామి డి పండ్లు మేళా నిర్వహిస్తున్నామన్నారు. ఈ మేళాలో పంచదార కలిశాలు, పందూరి మామి డి, కొత్తపల్లి కొబ్బరి, స్వాగతం, అమృతం, పాపారాజు గోవా, నాగులపల్లి ఇరసాలు, హైదర్ సాయిబు, జహంగీర్, పెద్ద రసాలు, చిన్నరసా లు, బంగినపల్లి, సువర్ణ రేఖ కొబ్బరి అంటు, ముంత మామిడి ,సన్నాకులు,దొండకాయ , ఇమామ్ పసంద్ తదితర రకాలు ఈ మేళాలో అమ్మకానికి అందుబాటులో ఉంటాయని అన్నారు.
ఈ మేళా కు వచ్చే వారు గుడ్డ సంచులు, గోగు నార సంచులు తీసుకుని రావాల్సిందిగా కోరు తున్నామన్నారు .సమావేశంలో సంఘం నేతలు రుషి, నరేంద్ర, అశోక్ కుమార్,అప్పాజీ, సత్య మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు


# ఏడాదిలోగా డిగ్రీ కాలేజీ భవన నిర్మాణం

- గంటా చొరవతో సాకారమవుతున్న ఆనందపురం ప్రజల కోరిక



**బిమిలి, పెన్ పవర్, మే 16. :**ఆనందపురంలో డిగ్రీ కాలేజీ ఏర్పాటుకు మార్గం సుగమమైంది. ఏడాదిలోగా భవన నిర్మాణం పూర్తి చేయాలనే గడువుతో టెండరు ఖరారు చేస్తూ ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అండ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎ.పి.ఇ.డబ్ల్యు.ఐ.డి.సి) చీఫ్ ఇంజనీర్ ఆదే శాలు జారీ చేశారు. దీంతో డిగ్రీ చదువు కోసం పిల్లలను దూరప్రాంతాలకు పంపిస్తున్న ఆనం దపురం పరిసర ప్రాంత వాసుల ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కాలేజీ ఏర్పాటు విషయంలో భీమి లి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తీసుకున్న చొరవకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ప్రస్తుతం తగరపువలస కేజీబీవీ స్కూల్ నడుస్తున్న డిగ్రీ కాలేజీ భవన సముదాయం కోసం పీఎం ఉషా పథకం కింద రూ.4.50 కోట్లు మంజూరయ్యాయి. అయితే అనువైన ప్రభుత్వ స్థలం దొరక్కపోవడంతో ఆ నిధులు మురిగిపో యే పరిస్థితి వచ్చింది. కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీవాణి నిధుల వినియోగానికి గడువు మీరిపోతున్న విషయాన్ని గంటా శ్రీనివాసరావు దృష్టికి తీసుకు రావడంతో ఆయన వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ తో మాట్లాడారు. ఆనందపురం హైస్కూల్ దగ్గర 5 ఎకరాల ప్రభు త్వ భూమి అందుబాటులో ఉన్న విషయాన్ని చెప్పారు. భూ కేటాయింపు అనంతరం విద్యా శాఖ ఉన్నతాధికారులతో పలు దఫాలు మాట్లా డారు. భవన నిర్మాణం వేగంగా జరగాలని ఎమ్మెల్యే గంటా ఒత్తిడి తేవడంతో కేవలం రెండు నెలల్లో టెండర్ ప్రక్రియ పూర్తయ్యి పనులు మొదలుపెట్టే దశకు చేరాయి. మొదటి 4 నెలల్లో 30 శాతం, 8 నెలల్లో 70 శాతం, ఏడాదిలో వంద శాతం పనులు పూర్తి చేసి అప్పజెప్పాలని కాం ట్రాక్టర్ కు ఆ ఉత్తర్వుల్లో అధికారులు నిర్దేశిం చారు. హైస్కూల్, జూనియర్ కాలేజీ సమీ పంలోనే డిగ్రీ కాలేజీ కూడా ఏర్పాటు కానుండ డంతో ఒకే క్యాంపస్ లో అన్ని దశల విద్యాబో ధన అందుబాటులోకి రానుందని ప్రజలు సంతోషం వ్యక్తపరుస్తున్నారు.

# అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, మే 16 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

# ఎస్కార్ట్ విధుల్లో అప్రమత్తత అత్యవసరం



- జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



**కైలాసగిరి, పెన్ పవర్, మే 16 :** ఆర్మ్డ్ రిజర్వ్ హెడ్‌క్వార్టర్స్, కైలాసగిరి మైదానంలో శుక్రవారం జరిగిన స్టాఫ్ పరేడ్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పరేడ్ కమాండర్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ మన్మథరావు నేతృత్వంలో ఏ.ఆర్ డిఎస్పీ పి.నాగేశ్వరరావు పర్యవేక్షణలో ఎస్పీకి వందనం అర్పించారు. అనంతరం పరేడ్‌ను సమీక్షించి, సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎస్కార్ట్ విధులు నిర్వర్తించే పోలీస్ సిబ్బంది అత్యధిక అప్రమత్తతతో వ్యవహరించాలని హితవు పలికారు. నిందితులను కోర్టు నుండి జైలుకు, జైలు నుండి కోర్టుకు తరలించే సందర్భాలలో అత్యుత్తమ భద్రతా ప్రమాణాలను పాటించాలని, వారు ఎట్టి పరిస్థితుల్లోనూ తప్పించుకునే అవకాశమే లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.
తీవ్ర నేరాలకు పాల్పడిన నిందితుల విషయంలో వారి నేర చరిత్రను దృష్టిలో ఉంచుకుని మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. గతంలో చోటుచేసుకున్న సంఘటనలను గుర్తుచేస్తూ, భవిష్యత్తులో అలాంటి తప్పులకు అవకాశం లేకుండా క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని సూచించారు. కార్యక్రమం అనంతరం సిబ్బంది సంక్షేమం పై దృష్టి సారించిన ఎస్పీ, వారి ఆరోగ్యం, ఉద్యోగ సంబంధిత అంశాలు, మరియు వ్యక్తిగత వినతులపై సానుకూలంగా స్పందించారు. వాటిని పరిశీలించి, తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్ మరియు ఏ.ఆర్ డిఎస్పీ పి.నాగేశ్వరరావులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్, ఏ.ఆర్ డిఎస్పీ పి.నాగేశ్వరరావు, ఏవో ఏ.రామ్ కుమార్, ఎస్‌బి ఇన్స్పెక్టర్ బాల సూర్యారావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రామకృష్ణారావు, మన్మథరావు, రమణమూర్తి, అరవింద్ కిషోర్, సంజీవరావు, ఆర్ఎస్ఐ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.





# శ్రీ స్వామివారి సహస్రనామార్చన





**సింహాచలం, పెన్ పవర్, మే 16 :** శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామి వారి సహస్రనామార్చన నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపం లో అధిష్టింపజేశారు. సహస్రనామార్చనలో పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. తదుపరి స్వామివారి అంతరాలయ దర్శనమునకు అనుమతించారు.

# దుక్కిటెద్దు కరెంట్ షాక్‌కు బలి - రైతు కన్నీటి పర్యవసానం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 16:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలంలోని సంకాడ పంచాయతీ పరిధిలోని గోవాడ గ్రామంలో శు క్రవారం దుర్ఘటన చోటుచేసుకుంది. గుంట.బిస్సం అనే రైతుకు చెందిన దుక్కిటెద్దు మేసుకుంటూ తిరుగుతుండగా, సాయంత్రం 5 గంటల సమయంలో గ్రామంలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ వద్దకు చేరింది.అనుకోని విధంగా ఎద్దు ట్రాన్స్ఫార్మర్‌కు తగిలి కరెంట్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. చనిపోయిన దుక్కిటెద్దు విలువ సుమారు రూ.50,000 ఉంటుందని రైతు బిస్సం తెలిపారు. తమ కుటుంబానికి ఇది భారీ నష్టం అంటూ కన్నీరుమున్నీరుగా విలపించారు. ప్రభుత్వమే ముందుకు వచ్చి నష్టాన్ని భర్తీ చేయాలని ఆయన కోరారు.

# జనసేన ఎమ్మెల్సీ నాగబాబుని కలిసిన బెహరా భాస్కర రావు





**ఎన్ఏడి, పెన్ పవర్, మే 16 :** జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబుని బెహరా భాస్కర రావు గురువారం భీమిలి నియోజకవర్గం, ఎండాడ జనసేన పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కలిసిన వారిలో గేదెల మురళీకృష్ణ, కంపర కోటేశ్వరరావు, గొంతిన నాగరాజు, సురేష్ ఊటపల్లి గోవిందు, బల్లంకి ప్రేమ్ కుమార్, షేక్ వల్లి, మనోహర్, నాగూర్, కింతలి విద్యాసాగర్, గంగరాజు, ఇ.వి.రమణ, గొడ్డు నాగరాజు, దుర్గేష్, రాపర్తి అప్పారావు, తెలుకుల రమేష్, ప్రకాష్, బెహరా సత్యనారాయణ, పొట్నూరి శంకర్రావు, అప్పారావు, బండి శ్రీను, అట్టా శంకర్, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ బొమ్మిడి





**ఎన్ఏడి, పెన్ పవర్, మే 16 :** జీవీఎంసీ 90%ఋ% వార్డు, విమాననగర్ వాసుల మరియు అసోసియేషన్ వారి విన్నపం మేరకు 90వ వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ, ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబుకి దృష్టికి తీసుకువెళ్లి, గతంలో కట్టిన సామాజిక భవనంపై అదనపు భవనం సమస్యను పరిష్కరించే విధంగా కార్పొరేటర్ స్పందించారు. ఎమ్మెల్యే గణబాబు సూచన మేరకు రూ.41.50 లక్షల జీవీఎంసీ వార్డ్ అభివృద్ధి నిధులు మంజూరు చేయించి, అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. నేడు స్లాబ్ నిర్మాణం జరుగుతున్న పనిని దగ్గర ఉండి పరిశీలించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ పబ్లిక్ వర్క్స్ విభాగం ఏ.ఈ.వెంకట లక్ష్మి, జీవీఎంసీ పబ్లిక్ వర్క్స్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, సోమేశ్, విమాన నగర్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్ చౌదరి, పోతల సతీష్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# జనసేన ఎమ్మెల్సీ నాగబాబుని కలిసిన బెహరా భాస్కర రావు




**ఎన్ఏడి, పెన్ పవర్, మే 16 :** జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబుని బెహరా భాస్కర రావు గురువారం భీమిలి నియోజకవర్గం, ఎండాడ జనసేన పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కలిసిన వారిలో గేదెల మురళీకృష్ణ, కంపర కోటేశ్వరరావు, గొంతిన నాగరాజు, సురేష్ ఊటపల్లి గోవిందు, బల్లంకి ప్రేమ్ కుమార్, షేక్ వల్లి, మనోహర్, నాగూర్, కింతలి విద్యాసాగర్, గంగరాజు, ఇ.వి.రమణ, గొడ్డు నాగరాజు, దుర్గేష్, రాపర్తి అప్పారావు, తెలుకుల రమేష్, ప్రకాష్, బెహరా సత్యనారాయణ, పొట్నూరి శంకర్రావు, అప్పారావు, బండి శ్రీను, అట్టా శంకర్, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర రహదారికి మోక్షం ఎప్పుడు


- ఆర్వీ నగర్ నుంచి పాలగడ్డ రహదారి నిర్మాణానికి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్
- మన్యపుత్ర యువజన సంఘం అధ్యక్షులు మడపల సోమేశ్ కుమార్



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మే 16:** అంతర్‌రాష్ట్ర రహదారిగా గుర్తించబడ్డా, ఇప్పటివరకు నిర్మాణం పూర్తికాని రహదారి ఇది. సీలేరు, దుప్పులవాడ, దారకొండ, అమ్మవారి దారకొండ, గాలికొండ పంచాయితీల పరిధిలోని ఆదివాసీ ప్రజలు ఈ రహదారిపై నిత్యం ప్రయాణిస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా, అధికారులు మారినా... ఈ రహదారి నిర్మాణానికి మోక్షం కలగలేదు. మండల కేంద్రానికి వెళ్లేందుకు, అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రులకు చేరేందుకు ప్రజలు ఈ రహదారిపై ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొని ఉంది. అయితే, రహదారి దుస్థితి వల్ల నిత్యం అనేక అవస్థలు ఎదురవుతున్నాయి. "మాకు హైవేలు అవసరం లేదు %–% కనీసం ప్రయాణానికి అనువైన సింగిల్ రోడ్డు అయినా కావాలి" అంటూ మన్యపుత్ర యువజన సంఘ అధ్యక్షుడు మరియు రింతాడ ఉపసర్పంచ్ సోమేశ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు ఆదివాసీ ఓట్లకే విలువ ఇస్తాయేమో గానీ, ఆదివాసీ ప్రజల అభివృద్ధిపై ఆసక్తి చూపడం లేదని ఆయన విమర్శించారు. "ఇది అలుసు కాదు, నిర్లక్ష్యం" అని మండిపడ్డారు. ఈ ప్రాంతంలోని ప్రజలు, ప్రజా ప్రతినిధులు, పెసా గ్రామ కమిటీలు కలిసి ఒక తీర్మానం చేసి, ఫిఫ్త్ షెడ్యూల్ ప్రాంత అధికారి అయిన గవర్నర్‌కు అందజేయాలని, అలాగే రహదారి నిర్మాణానికి ఒత్తిడి తెచ్చేందుకు పెద్ద ఎత్తున ఉద్యమించాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, గిరిజన శాఖ మంత్రి సంధ్యారాణి వెంటనే స్పందించి ఆర్వీ నగర్ నుంచి పాలగడ్డ వరకు రహదారి నిర్మాణాన్ని ప్రారంభించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇది అభివృద్ధి కోసం చేసే పోరాటం అని పేర్కొంటూ, "ఈరోజే మేలుకొని ఉద్యమం చేయకపోతే రేపటి భవిష్యత్తు మాకు లేకపోవచ్చు," అంటూ ప్రజలకు హెచ్చరికలు చేశారు సోమేశ్ కుమార్.

# యాభైయేళ్లు పూర్తి చేసుకున్న జీవనజ్యోతి సినిమా



**గోపాలపట్నం, పెన్ పవర్, మే 16 :** నటభూషణ శోభన్ బాబు, వాణిశ్రీ జంటగా కె.విశ్వనాథ్ దర్శకత్వంలో 1975 మే 16న విడుదలైన "జీవనజ్యోతి" సెంటిమెంట్ ఉత్తమ కుటుంబ కథా చిత్రంగా బాక్స్ ఆఫీస్ మారు మోగి సూపర్ హిట్ అయింది. అంతేకాకుండా సిల్వర్ జూబ్లీతో ఆ ఏడాది అత్యధిక వసూలు సాధించిన అరుదైన చిత్రంగా చరిత్రకి ఎక్కింది. జీవనజ్యోతి చిత్రం విడుదలై యాభైయేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం శోభన్ బాబు సేవా సంఘం ఆధ్వర్యంలో జీవీఎంసీ 92వ వార్డ్, గోపాలపట్నం దరి పద్మనాభనగర్ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శోభన్ బాబు సేవా సంఘం అధ్యక్షులు నందవరపు సోములు ప్రసంగిస్తూ జీవనజ్యోతి చిత్రం ఒక అద్భుత కళాఖండమని, తెలుగు ప్రజలు ఎన్నటికీ ఎప్పటికీ మరిచిపోలేని ఉత్తమ కుటుంబ కథ చిత్రం జీవనజ్యోతని అన్నారు. ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకుల ఆదరణ పొంది, అఖండ విజయం సాధించిందని, ఈ చిత్రంలో శోభన్ బాబు నటనకు మెచ్చి ఏడు ప్రముఖ సంస్థలు ఉత్తమ నటుడు అవార్డుకి ఎంపిక చేశాయన్నారు. జీవనజ్యోతి విడుదలయ్యేనాటికి అంటే 1975 నాటికి తెలుగు నాట ఎన్నో నవలలు సినిమాలగా రూపొందించటం విస్తృతంగా జరుగుతుంది. మధ్యతరగతి వారి జీవనాన్ని ప్రతిబింబిస్తూ ఎందరో రచయితలు పత్రికలలో అవి నవలలగా, సినిమాలగా రూపొందుతూ ప్రజాధరణ పొందటం జరుగుతుంది. అలాగే జీవనజ్యోతి చిత్రానికి కూడా కే. రామలక్ష్మి రాసిన "ఆడది" నవల ఆధారం జీవనజ్యోతి చిత్రం నిర్మించారు . ఈ చిత్రంలో లక్ష్మి, శోభ పాత్రలో వాణిశ్రీ అపూర్వమైన నటనను ప్రదర్శించి, మహానటి సావిత్రి వారసురాలు అనిపించుకున్నారు. అంతేకాదు కన్యగా, ఇల్లాలుగా, తల్లిగా స్త్రీ జీవితంలోని వివిధ దశలను ఏక కాలంలో మన కళ్ళ ముందు ఆవిష్కరించారు వాణిశ్రీ అని అన్నారు.

కంపర అప్పారావు ప్రసంగిస్తూ ఈ చిత్రం చక్కని సెంటి మెంట్ తో రూపొందించారు దర్శకులు కే విశ్వనాథ్. చిత్రంలో ప్రతి పాత్ర అత్యంత అద్భుత నటనతో ప్రేక్షకులను మెప్పించారు. ముఖ్యంగా శోభన్ బాబు హాస్పిటల్లో కొన్ని సంవత్సరాలు పాటు పేషంట్ గా ఉన్న భార్యను కాపాడుకొను చేసే ప్రయత్నం నాటి యువతకు, మహిళలు మెచ్చే నటనతో అత్యద్భుతంగా ఈ చిత్రంలో నటించారు. అలాగే వాణిశ్రీ నటన మహిళా ప్రేక్షకులను కంటనీరు పెట్టించింది బాబు సెంటి మెంట్ తో తల్లి కూతుర్లుగా రెండు పాత్రలు వాణిశ్రీ అద్భుతంగా నటించి నాటి హిట్ ఫెయిర్ జంటగా శోభన్ బాబు వాణిశ్రీలకు శిఖరాగ్రస్థాయికి వెళ్లిన చిత్రం జీవనజ్యోతి. ఇక సంగీత సాహిత్య పరంగా ఈ చిత్రం లో చిరకాలం గుర్తుండిపోయే పాటలు, సంగీతం ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అంతే కాకుండా కోనసీమ అందాలు ఈ చిత్రానికి హైలైట్ గా నిలుస్తాయి. ఇలా ఎన్నో ప్రత్యేకతలు ఈ చిత్రంలో ఉన్నాయి అన్నారు . ప్రధాన కంచి పాటి నాగరాజు ప్రసంగిస్తూ శోభన్ బాబు, కే.విశ్వనాథ్ కాంబినేషన్లో 9 సినిమాలు రాగా తెలుగు చలనచిత్ర చరిత్రలో రెండు కోట్లు వసూలు చేసిన 1975లో తొలి ఇండస్ట్రీ హిట్ జీవనజ్యోతి. వీరి కాంబినేషన్లో 1971 చెల్లెలు కాపురం, 1972 కాలం మారింది, 1973 శారదా చిత్రాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ స్వర్ణ నంది అవార్డులు పొంది హ్యాట్రిక్ విజయాలు అందుకున్నాయి. ఈ ఘనత ఒక్క శోభన్ బాబుకి దక్కుతుంది. అలాగే 1975లో మరల జీవనజ్యోతి చిత్రానికి స్వర్ణ నంది అవార్డు అందుకొని, అరుదైన రికార్డును సృష్టించారని అన్నారు. కంపర కనకరాజు ప్రసంగిస్తూ ఈ చిత్రంలో శోభన్ బాబు నటనకు గాను ప్రభుత్వం స్వర్ణ నందితో పాటు ఏడు ప్రముఖ సంస్థలు ఆంధ్రప్రదేశ్ సినీగోయర్స్ అసోసియేషన్ నుండి ఫిలింఫేర్ దాకా ఆ ఏడాది ఉత్తమ నటుడు అవార్డుకి ఎంపిక చేశాయి. ఫిలింఫేర్, ఆంధ్రప్రదేశ్ సినీ గోయర్స్ అసోసియేషన్, ఆంధ్ర ఫిలిం ఫ్యాన్స్, గుంటూరు ఫిలిం ఫాన్స్, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, సిని హెరాల్డ్, కళాసాగర్, తెలుగు ఫిలిం సంస్థలు శోభన్ బాబుకి ఉత్తమ నటుడి అవార్డులు ఇచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం 1975లో ఉత్తమ చిత్రంగా "జీవనజ్యోతి"కి స్వర్ణ నందిని బహుకరించింది చిత్రం సిల్వర్ జూబ్లీ వేడుకలు చేసుకుంది. 1975వ సంవత్సరం ఒకే ఏడాదిలో 8 పురస్కారాలు అందుకున్న ఘనత శోభన్ బాబుది. ఇలా అవార్డులు రావడం ఇదే ప్రథమం కావడంతో సౌత్ ఫిలిం ఇండస్ట్రీ సూపర్ స్టార్స్ కన్నడ రాజ్ కుమార్, శివాజీ గణేషన్, ప్రేమ నజీర్ వివిధ పత్రికల ద్వారా శోభన్ బాబుకు అభినందనలు తెలియజేశారని అన్నారు. అనంతరం జీవనజ్యోతి చిత్రం 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆ చిత్రంలోని చిత్రాలతో కూడిన బుక్ లెట్ ను ఈ సందర్భంగా విడుదల చేశారు.

# రైతుల ఆదాయాభివృద్ధి పెంచేందుకు కృషి చేయాలి






**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, మే 16 :** ప్రణాళికా బద్ధంగా పనిచేసి పాడి రైతుల ఆదాయ వృద్ధి రేటు పెంచాలన్న లక్ష్యంతో కృషి చేయాలని జిల్లా కలక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. స్థానిక ఉద్యాన వన కళాశాలలో వ్యవసాయ అనుబంధ రంగాల కన్వర్జెన్స్ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. వ్యవసాయ అనుబంధ రంగ రైతుల ఆదాయం రెట్టింపు చేసి జీవన ప్రమాణాలను వృద్ధి చేసి తద్వారా రాష్ట్ర జి డి పీ, జి ఎస్ డిటి స్థాయి 15 నుంచి 20 శాతం వృద్ధి రేటు సాధించాలన్న లక్ష్యంతో పనిచేయాలని అన్నారు. అందుకు ప్రణాళికా బద్ధంగా పాలు, గుడ్లు, మాంసం ఉత్పత్తులు పెంచడం, కోళ్లు, ఆవులు, జీవాల పెంపకం పెరిగేలా కృషి చేయాలని సూచించారు. పాల ఉత్పత్తి పెరగడానికి ట్రిపుల్ ఎస్ ( లింగ నిర్ధారణ సెమెన్) సరఫరా చేసి ఆడ జాతి దూడలు వృద్ధికి తోడ్పాటు అందించాలని అన్నారు. పాడి రైతులకు పశువుల పెంపకం నిర్వహణ ఖర్చులు భారమైనందున జాతీయ ఉపాధి హామీ పథకం కింద బహువార్షిక పశు గ్రాసాలను సాగు చేయడం, 50 శాతం రాయితీపై సమీకృత దాణా , టీ ఎం ఆర్, చాప్ కట్టర్లు, పాలు పిండే యంత్రాలు అందజేయడం వంటి అవకాశాలను పాడి రైతులకు అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. పాడి పశువులు మహిళా సంఘాల ద్వారా పంపిణీకి ఆసక్తి ఉన్న లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేయాలని వెటనరీ అసిస్టెంట్లను ఆదేశించారు. మహిళా పాల సొసైటీలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మాంసం అభివృద్ధికి స్త్రీ నిధి నుంచి గొర్రెలు, మేకలు పెంపకం, నట్టల నివారణ( డీ వార్మింగ్) మందులు వేయడం, మాచెర్ల, నెల్లూరు విత్తన పొట్టేళ్లు సరఫరా పై దృష్టి పెట్టాలని, స్వయం సహాయక సంఘాల ద్వారా పెరటి కోళ్లు పంపిణీ చేయాలన్నారు. మండలంలోని నిర్దేశించిన లక్ష్యాల మేరకు పశుగ్రాసం సాగు చేసే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో అభ్యుదయ రైతులతో పాడి రైతులకు మెళుకువలు అందించాలని అన్నారు. నెయ్యి, కోవా, పన్నీరు వంటి పాల ఉత్పత్తులను తయారు చేసి విక్రయించి వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దాలని తద్వారా జీవన ప్రమాణాలను మెరుగు పరచాలని చెప్పారు. జిల్లాలో మినీ గోకులాలను 375 వరకు మంజూరు చేశామని ఇంకా 1500 వరకు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. ఆరోగ్యకర సమాజానికి ఆరోగ్యం మెరుగుపరుచుకోవాలని అందుకు అవసరమైన గుడ్లు, చేపలు వినియోగం పెంచాలన్నారు. గ్రామాల్లో ప్రతీ పాడి రైతుకు గరిష్ట లాభాలు సాధించేలా వెటర్నరీ సర్జన్లు కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్.మన్మథ రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కె.రాబర్ట్ పాల్, డి ఆర్ డి ఏ పి డి సుధా రాణి, జిల్లా ఉద్యాన వన అధికారి శ్యామల, ఉప సంచాలకులు డా, పి.రామ్మోహన్, అసిస్టెంట్ డీన్ ఆర్.రాజేశ్వరి, ఈ ఓ,డి ఎల్ డి ఏ డా,రాధా కృష్ణ, పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డా,దీనా కుమార్, డా, మాణిక్య రావు, డా,సన్యాసి రావు, డా,బి.శ్రీనివాస రావు, వెటనరీ అసిస్టెంట్లు, సర్జన్లు, పేరా సిబ్బంది, సచివాలయ పశుసంవర్ధక సహాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లిలో జాతీయ డెంగ్యూ దినోత్సవ ర్యాలీ.

**చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రి సూపరిండెంట్ ఇంద్ర ప్రియాంక.**

**చింతపల్లి పెన్ పవర్ మే 16:-** జాతీయ డెంగ్యూదినోత్సవాన్ని పురస్కరించుకుని చింతపల్లి మండల కేంద్రంలోని ఆర్వీ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి కే సౌమ్య ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రి సూపరిండెంట్ డా. ఇంద్ర ప్రియాంక ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఇంటి పరిసరాల పరిశుభ్రతకే డెంగ్యూ నియంత్రణకు కీలక పాత్ర ఉందని తెలిపారు. నీటి గుంతల్లో నిలువనీరు ఉండటం వల్ల దోమలు ఏర్పడి డెంగ్యూ వ్యాధి వ్యాప్తి చెందుతుందన్నారు. ప్రజలు ఆరోగ్యశాఖ సూచనలు ఖచ్చితంగా పాటించాలనీ, జ్వరం లక్షణాలు కనిపించగానే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి రక్తపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. డెంగ్యూ వ్యాధి నివారణలో ప్రజల భాగస్వామ్యం అవసరమని ఆమె హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా. రవీంద్రనాథ్ చౌదరి, ప్రాంతీయ ఆసుపత్రి వైద్యాధికారులు బి లావణ్య, ఎంపీహెచ్ఈఓ జాన్సన్, ఎంపీహెచ్ఎస్ శాంతామణి, ఏఎన్ఎంలు లక్ష్మమ్మ, పెంటా కుమారి, కోపూరు విజయలక్ష్మి, దిబ్బ వెంకట రమణమ్మ, వరలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్లు సత్యారావు, లక్ష్మణరావు, ప్రకాష్, ల్యాబ్ టెక్నీషియన్స్ అనిల్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజలకు చల్లని తాగునీటిని స్వయంగా మేయర్ పంపిణీ

- జోన్ -4 లో చలివేంద్రం నగర మేయర్ పీలా శ్రీనివాసరావు.




**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, ,మే 16:** విశాఖ నగరంలో మండుటెండలు విపరీతంగా ఉన్నందున వేసవి తాపానికి నగర ప్రజలు గురికాకుండా ఉండేందుకు మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ అన్ని జోన్లలో ప్రజల కొరకు చలివేంద్రాలను ఏర్పాటు చేయడమైనదని, ఈ వేసవి తపానికి నగర్ ప్రజల గురికాకుండా జీవీఎంసీ పలు పర్యావరణహిత పరమైన చర్యలను చేపడుతుందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన జోన్ -4 లో గల జీవీఎంసీ ప్రధాన కార్యాలయ సమీపంలో పర్యావరణహిత చలివేంద్రాన్ని ప్రారంభించారు. ప్రారంభించిన చలివేంద్రానికి వచ్చిన ప్రజలకు చల్లని తాగునీటిని స్వయంగా మేయర్ అందించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వేసవిలో మండుటెండలకు భూ మి వేడెక్కి నగర ప్రజలను ఒకరివెక్కిరి చేస్తుం దన్నారు. ఇప్పటికే జీవీఎంసీ అన్ని జోన్లలో చలివేంద్రాలను ఏర్పాటు చేసిందని ,జీవీఎంసీ తో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు కూడా ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్నాయని, నగర ప్రజలు వేసవి తాపానికి గురికాకుండా ఇటువంటి చలివేంద్రాలని మరిన్ని స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేసి ప్రజలకు చల్లని తాగు నీటిని అందించాలని మేయర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల నేపథ్యంలో విశాఖ నగరంలో పచ్చదనాన్ని అభివృద్ధి చేసే పథంలో ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి చెట్లను పెంచుతూ, ప్రతి భవనంపై పచ్చదనాన్ని పెంపొందిస్తూ ఈ నగర చల్లని వాతావరణానికి ,పర్యావరణ పరిరక్షణకు ప్రజలందరూ సహకరించాలని, తద్వారా వేసవి తాపానికి నగర ప్రజలు గురికాకుండా ఆరోగ్యంగా జీవించగలరని విశాఖ నగర మేయర్ గా ఈ నగర అభివృద్ధికి సహ కరించాలని కోరుతున్నాను అన్నారు.

ఈ కార్యక్రమంలో 76 వ వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు జీవీఎంసీ ప్రధాన వైద్యా ధికారి డాక్టర్ ఈ.ఎన్.వి నరేష్ కుమార్ , ఆఫీస్ ఇంచార్జ్ సహాయక ఇంజనీర్ ఆనంద్ తదితరు లు పాల్గొన్నారు.

# శ్యామలాంబ జాతర సందర్భంగా వైద్యారోగ్య సమీక్ష..

:డిఎం%డ%హెచ్ఓ డాక్టర్ భాస్కరరావు



**కురుపాం / సాలూరు,పెన్ పవర్, మే16:** శ్యామలాంబ జాతర సందర్భంగా ప్రజలకు ఆరోగ్య పరమైన ఇబ్బందులు తలెత్తకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు సూచించారు. పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బందితో శుక్రవారం పిపి యూనిట్ లో సమీక్ష నిర్వహించారు. వచ్చే వారం పట్టణంలో జాతర సందర్భంగా పలు ప్రాంతాల నుండి ప్రజలు వస్తుంటారు కావున జన సమూహ కూడలి ప్రదేశాల్లో వైద్యం పరంగా ప్రజలకు ఇబ్బంది లేకుండా కేటాయించిన 14 వైద్య శిబిరాలలో అవసరమైన మందులు,వైద్య పరీక్షలు సిద్ధం చేయాలన్నారు. వేసవి రీత్యా అవసరమైన ఓఆర్ఎస్ ప్యాకెట్లు,చలివేంద్రాలు శిబిరం వద్ద అందుబాటులో ఉండాలన్నారు. డాక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ అత్యవసర వైద్య సేవలకు 108 అంబులెన్స్ వాహనాలను,ఫీడర్ అంబులెన్స్ వెహికల్స్ ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. షిఫ్ట్ ల వారీగా వైద్య సిబ్బందిని శిబిరాల్లో ఉండేట్లు ప్రణాళిక వేయడం జరిగిందని 24 గం. వైద్య సేవలు అందుబాటులో ఉండేట్లు అప్రమత్తం చేసామన్నారు. దోమల నివారణకు అవసరమైన కీటక నాశిని మందులను మున్సిపల్ కార్యాలయానికి అందజేశామన్నారు.

అనంతరం వివిధ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష జరిపారు. గర్భిణీ,శిశు ఆరోగ్యం పట్ల ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఎంఓ డా పిఎల్. రఘుకుమార్,ప్రత్యేక ఆరోగ్య పర్యవేక్షణ అధికారి డా శివకుమార్,డిఎంఓ మణి, వైద్యాధికారి డా. ప్రియాంక,డెమో యోగీశ్వరరెడ్డి,సన్యాసిరావు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పీఎం జన్ మన్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలి..

● ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ



**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, మే 16 :** పార్వతీపురం ఐటిడిఏ పరిధిలో చేపడుతున్న పీఎం జన్ మన్ గృహ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం తన ఛాంబరులో గృహ నిర్మాణాలు, ఉపాధి హామీ పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఐటీడిఏ పరిధిలో నిర్మితమవుతున్న పీఎం జన్ మన్ గృహ నిర్మాణాలపై అధికారులు మరింత ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గృహ నిర్మాణాలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నాయని, కావున నిర్దేశించిన లక్ష్యాల మేరకు సకాలంలో పూర్తిచేయాలని ఆదేశించారు. గృహ నిర్మాణాల ప్రగతిలో అందరూ శాఖాధిపతులకు పంచాయితీలను కేటాయించడం జరిగిందని,ఆ మేరకు అధికారులందరూ ప్రతి రోజు గృహ నిర్మాణ పనులను పర్యవేక్షించి త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అదేవిధంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనులతో పాటు ఏపీడీలు, పీహెచ్ఓలు సమన్వయం చేసుకొని ఐటిడిఏ పరిధిలో గల మండలాలలో జీడి మొక్కల పెంపకానికి ప్రోత్సహించాలని పేర్కొన్నారు. రానున్న జిల్లాలో జీడి పిక్కల కొనుగోళ్లకు మంచి అవకాశాలు ఉన్న నేపథ్యంలో ఈ పెంపకం వలన గిరిజనులకు ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ సమావేశంలో పీఏఓ శ్రీనివాస్, వెలుగు ఏపీడీ వై.సత్యం నాయుడు, పీహెచ్ఓ మణిభూషణ్, ఉపాధి హామీ ఏపీడీ సురేష్ నాయుడు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఆర్.కృష్ణవేణి, డిప్యూటీ ఈఓ జ్ఞానప్రకాష్, ఏపీఓ మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ల గ్రామంలో బస్ షెల్టర్ ఆక్రమణ





మండల అధికారులకు ఫిర్యాదు చేసిన యువకులు

**చింతపల్లి పెన్ పవర్ మే 15:-** చింతపల్లి పంచాయతీ అంతర్ల గ్రామంలో బస్సు షెల్టర్ స్థలం ఆక్రమణ ప్రయత్నాన్ని స్థానిక యువకులు అడ్డుకొని అధికారులకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి కూతవేటు దూరంలోని అంతర్ల గ్రామంలో ఉన్న బస్సు షెల్టర్ ను జాతీయ రహదారి (ఎన్‌హెచ్ 516ఈ) విస్తరణనేపథ్యంలోతొలగించారు. ఆ బస్సు షెల్టర్ స్థలాన్ని కొందరువ్యక్తులుఆక్రమించేందుకు ప్రయత్నించారు. దీంతో గ్రామంలో కలకలం రేగింది. ఈ ప్రయత్నాన్ని స్థానిక యువకులు వ్యతిరేకించి, అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఎన్‌హెచ్ 516ఈ విస్తరణ పనుల్లో భాగంగా అంతర్ల గ్రామంలోని బస్సు షెల్టర్ ను అధికారులు తొలగించారు. ఈ స్థలంలో మరలా బస్సు షెల్టర్ నిర్మాణం చేస్తామని రహదారి విస్తరణ అధికారులు గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ నిర్మాణం కొంత కాలం ఆలస్యం కావడంతో, ఆ స్థలాన్ని కొందరు వ్యక్తులు ఆక్రమించేందుకుయత్నించారు దీనిని గమనించిన స్థానిక యువకులు వెంటనే ఈ చర్యను వ్యతిరేకించి, గ్రామ ప్రజల సౌకర్యం కోసం ఉద్దేశించిన బస్సు షెల్టర్ స్థలాన్ని కాపాడేందుకు ముందుకొచ్చారు. విషయం తెలుసుకున్న యువకులు స్థానిక మండల రెవెన్యూ అధికారి(ఎంఆర్ఓ),పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ లకు , చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈఫిర్యాదుపై సానుకూలంగా స్పందించిన అధికారులు బస్సు షెల్టర్ స్థలాన్ని కాపాడేందుకు, ఆక్రమణ ప్రయత్నాలను అడ్డుకోవడానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం. ఈ ఘటనపై స్థానికులు మాట్లాడుతూ, బస్సు షెల్టర్ గ్రామ ప్రజలకు, ముఖ్యంగా విద్యార్థులు, మహిళలు, వృద్ధులకు ఎంతో అవసరమని, దానిని కబ్జా చేసే ప్రయత్నాలు చేయడం గ్రామ అభివృద్ధికి విఘాతం కలిగిస్తాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. యువకుల చొరవ, అధికారుల సత్వర స్పందనతో బస్సు షెల్టర్ స్థలం ఆక్రమణ ప్రమాదం నుంచి బయటపడినట్లు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. అధికారులు త్వరలో బస్సు షెల్టర్ నిర్మాణాన్ని పూర్తి చేసి, గ్రామ ప్రజల సౌకర్యార్థం అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

# వాలంటరీ మెడికల్ ఖర్చులకు వాసుపల్లి చేయూత



ఇంటికి వెళ్లి పరామర్శించి రూ.10,000 అందజేశారు

కూటమి ప్రభుత్వంలో రోడ్డునపడ్డ వాలంటరీల జీవితాలు

మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 16 :**వైసిపి ప్రభుత్వంలో ఆనందంగా ఉన్న వాలంటరీ వ్యవస్థ రోడ్డున పడేలా కూటమి ప్రభుత్వం యువతను మోసం చేసిందని మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ ధ్వజమెత్తారు. గతంలో వాలంటరీగా పని చేసిన ఇంటి పెద్దదిక్కు అంగటి శ్రీనివాసరావు ను తీవ్ర అనారోగ్య పరిస్థితి తెలుసుకుని 27వ వార్డు వైసిపి నేతలతో కలిసి వాసుపల్లి గణేష్ కుమార్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. తక్షణమే సొంత నిధులు రూ.10,000 నగదును అందజేసి భరోసా కల్పించారు. 27వ వార్డు దొండపర్తి నెహ్రూ బజార్ 143 సచివాలయంలో అంగటి శ్రీనివాసరావు, ఆయన భార్య అంగటి పార్వతి దంపతులిద్దరూ వాలంటరీ ఉద్యోగాలు చేస్తూ కుటుంబం పోషించేవారు. కూటమి ప్రభుత్వం తొలగించడంతో ఉపాధి కోల్పోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి మరొక చేదు వార్త వారి కుటుంబాన్ని దిక్కుతోచని స్థితిలో నెట్టి వేసింది. కాళ్ల నొప్పులతో ఆసుపత్రికి వెళ్ళగా హిమోక్లిలీయా అంతు చెక్కిన వ్యాధి సోకిగా ఫ్యాక్టరీ ఇంజక్షన్ జీవితాంతం ఉపయోగించాలని డాక్టర్లు సూచించారు. ఇద్దరు చిన్నారులతో కుటుంబ పోషణ ఇబ్బంది పడుతూ దిక్కుతోచని పరిస్థితుల్లో మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అండగా నిలిచారు. ఆర్థిక సాయంతో పాటు మెడికల్ కు అవసరమైన సపోర్ట్ అందిస్తానని వారికి ధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ వాలంటరీలకు అధికారంలోకి వస్తే జీతాలు డబల్ చేస్తామంటూ దొంగ హామీలు ఇచ్చిన చంద్రబాబు పవన్ కళ్యాణ్ లు యువతను తీవ్రంగా మోసం చేశారని మండిపడ్డారు. అవినీతి రహిత సమాజం కోసం జగన్మోహన్ రెడ్డి వాలంటరీ వ్యవస్థను తీసుకువచ్చారని, యువతకు ఐదు లక్షల ఉద్యోగాలు కల్పించిన ఘనత వైఎస్ఆర్సిపి ప్రభుత్వానిదేనన్నారు. సంక్షేమ ఫలాలు రెట్టింపు చేస్తామని ప్రజలను మోసం చేసి అందలం ఎక్కిన కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా తీరు మార్చుకొని వాలంటరీలకు తిరిగి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోజిల్లా బీసీ సెల్ అధ్యక్షులు సనపల రవీంద్ర భారత్,27వ వార్డ్ మాజీ డైరెక్టర్ వైస్సార్సీపీ విశాఖ జిల్లా సెక్రటరీ పద్మనాభం అమ్మాజీ, 27వ వార్డ్ ప్రెసిడెంట్ నీలపు సర్వేశ్వర రెడ్డి, సౌత్ %యాజ% సెల్ అధ్యక్షులు ఆకుల శ్యామ్,మధు రెడ్డి,పిల్లి అజయ్ రెడ్డి,వి టీ కృష్ణ కుమార్,అంగతి కుమార్ ,సాగర్, మౌలేష్, గంగాధర్,రామరాజు,రాము తదితరులు పాల్గొన్నారు.

# హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో పేదలకు చేయూత







**చింతపల్లి పెన్ పవర్ మే 16 :-** చింతపల్లిమండలంలంబసింగి పంచాయతీ నూతి బంద గ్రామంలో హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో పదవ తరగతి ఇంటర్మీడియట్ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ మీద అవగాహన కల్పించడం జరిగింది. విద్యార్థులు ఏ కోర్స్ తీసుకొని ఎలా చదవాలో తెలపడం జరిగింది..చిన్న వయసులో పెళ్లిళ్లు చేసుకోరాదని పెళ్లిళ్లు చేసుకుంటే వాటి అనార్థాలు గురించి చెప్పడం జరిగింది.. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉండాలని ఉన్నత ఆశయాలు కలిగే తల్లిదండ్రులకు గ్రామాలకు మంచి పేరు తీసుకురావాలని తెలపడం జరిగింది. అనంతరం గ్రామంలోని యువతకు సన్మానించి అనంతరం గ్రామ యువతకు వాలీబాల్ మరియు నెట్ అందించడం జరిగింది. మరియు గ్రామంలో ఒంటరి వృద్ధ మహిళలకు (10 మందికి ) చీరలు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధులు టి మల్లేష్, %+% తిరుపతి బాబు, %ా% దావీదు, మరియు గ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు

# జనసేనలో చేరిక పై వైసీపీ విమర్శలు హాస్యాస్పదం

జనసేనజిల్లా కార్యదర్శి ఉల్లి సీతారామ్



**చింతపల్లి పెన్ పవర్ మే 16:-** జనసేన పార్టీలో భారీగా చేరికలను చూసి వైసీపీ నాయకులుఓర్వలేకపోతున్నారని, వారి విమర్శలు హాస్యాస్పదంగా ఉన్నాయని జనసేన పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉల్లి సీతారామ్ విమర్శించారు. లోతుగడ్డ జంక్షన్ వద్ద ఇటీవల జరిగిన జనసేన పార్టీ చేరికలపై వైసీపీ నాయకులు చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. గత ప్రభుత్వ హయాంలో ఒక శాసనసభ్యులు బహిరంగంగానే "మీరు మా పార్టీకే ఓటు వేశారని గ్యారెంటీ ఏంటి?" అని ప్రశ్నించడం ఎంత నిజమో, ఇటీవలే జనసేన పార్టీలో పార్టీ కండువాలు వేసుకున్న యువకులు "మా పార్టీ వాళ్లు కాదని" చెప్పడం కూడా అంతే నిజమని ఆయన అన్నారు. జనసేన పార్టీ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే వైసీపీ నాయకులు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. జనసేన పార్టీ అభివృద్ధి గురించి ప్రశ్నిస్తే, వైసీపీ నాయకులు జవాబు దాటవేస్తూ "హాస్యాస్పదం, సిగ్గుచేటు" అనే పదాలను వాడుతున్నారని, ఇది వారికి అలవాటేనని సీతారామ్ విమర్శించారు. జీవో నెంబర్ 3 పై రివ్యూ పిటిషన్ దాఖలు చేయలేని వైసీపీ నాయకుల రాజకీయ పరిపక్వత నిజంగానే హాస్యాస్పదమని ఆయన అన్నారు. నిరుద్యోగ గిరిజన యువత చేస్తున్న ఉద్యమాన్ని తప్పుదోవ పట్టించే వైసీపీ నాయకులకు సిగ్గుండాలని ఆయన ధ్వజమెత్తారు. వైసీపీలో రాజకీయ పరిపక్వత చెందిన నాయకులు లేరని, ఆ పార్టీలో కేవలం మోసాలు, అవినీతితో సంపాదించుకునే అక్రమార్కులు మాత్రమే ఉన్నారని సీతారామ్ ఆరోపించారు. జనసేన పార్టీ ఇంచార్జ్ గంగులయ్యపై విమర్శలు చేసే బదులు, గిరిజన ప్రజలకు తాము ఏమి చేశామో ప్రశ్నించుకోవాలని ఆయన వైసీపీ నాయకులకు సూచించారు. గిరిజన జాతికి అసెంబ్లీ వేదికగా ద్రోహం చేసినందుకు వారు సిగ్గుపడాలని ఆయన అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఉన్నత విద్యలు అభ్యసించిన నిరుద్యోగులు ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తూనే కరోనా కష్టకాలంలో కనుమరుగయ్యారని, లైసెన్స్ సర్వేయర్లు, హౌసింగ్ డిపార్ట్మెంట్ వర్క్ ఇన్స్పెక్టర్లు రోడ్డున పడ్డారని ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ కూడా విడుదల చేయలేదని, సంవత్సరానికి ఒక జాబ్ క్యాలెండర్ అంటూ నిరుద్యోగులను మభ్యపెట్టారని ఆయన విమర్శించారు. పంచాయితీ ప్రథమ పౌరులకు ఎటువంటి అధికారం ఇవ్వకుండా కీలుబొమ్మలా నిలబెట్టినందుకు వైసీపీ నాయకులు సిగ్గుపడాలని ఆయన అన్నారు. తమ బ్రతుకులు మారుతాయని వైసీపీని గెలిపిస్తే, ఆ పార్టీ నాయకుడు అసెంబ్లీకి వెళ్లకుండా ప్రజల సొమ్ము జీతబత్యాలు తీసుకుంటూ ప్రోటోకాల్ సౌకర్యాలు అనుభవిస్తున్నారని, ఇలాంటి బాధ్యతారహితమైన పనులు చేస్తున్నందుకు ఆ పార్టీ నాయకులు సిగ్గుపడాలని సీతారామ్ అన్నారు. స్కామ్ లు అనగానే వైసీపీ నాయకులు గుర్తుకు వచ్చే విధంగా గత ప్రభుత్వ నాయకులు వ్యవహరించారని ఆయన తెలిపారు. వైసీపీలో జెండాలుమోసిననాయకులను వదిలి, దండాలు పెట్టే నాయకులకు అధికారాలు కట్టబెట్టడం వలనే రాష్ట్రంలో వైసీపీ ఓటమి పాలైందని ఆయన చెప్పారు. రానున్న పంచాయతీ ఎన్నికల్లో అన్ని పంచాయతీల్లో కూటమి ప్రభుత్వమేగెలుపొందుతుందని ఆయన జోస్యం చెప్పారు.

# అడ్డతీగల కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో డెంగ్యూ వ్యాధి పై అవగాహన కల్పించిన డాక్టర్.అనిల్..

**అడ్డతీగల, పెన్ పవర్, మే 16:.** స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సి. హెచ్. సి )నందు డెంగ్యూ పై అవగాహనా కార్యక్రమం కౌన్సిలర్ నారే. వాసు ఆధ్వర్యంలో జరిగింది..ఈ కార్యక్రమం లో ముఖ్యం గా డెంగ్యూ ఫీవర్ అనేది డెంగ్యూ వైరస్ వల్ల వచ్చే దోమల వల్ల కలిగే వ్యాధి. దీని వ్యాప్తి లక్షణాలు సాధారణంగా సంక్రమణ తరువాత మూడు నుండి పద్నాలుగు రోజులు తరువాత ప్రారంభం అవుతాయి అని జనరల్ మెడిసిన్ డాక్టర్. అనిల్ అన్నారు. అలాగే వీటి లక్షణాలు గురించి మెడికల్ ఆఫీసర్ సతీష్ మాట్లాడుతూ జ్వరం, తలనొప్పి, వాంతులు, కండరాలు, కీళ్ళ నొప్పులు, చర్మం మీద దదుర్లు ఉంటాయి అని, మరియు ఆరోగ్యం మెరుగు పడాలి అంటే రెండు నుంచి ఏడు రోజులు పడుతుంది అని డాక్టర్. సతీష్ అన్నారు . అనంతరం ఈ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని కొన్ని సూచనలు చేశారు, చుట్టూ పరిసరాలు, పారిశుద్యం, మరియు మురికి నీళ్లు,నిల్వనీరు లేకుండా చూసు కోవాలి అని కౌన్సిలర్ వాసు అన్నారు. ఈ కార్యక్రమం లో హాస్పిటల్ డాక్టర్స్ ప్రసన్న దేవి, అనూష, రచన మరియు ల్యాబ్ టెక్నీషియన్ కళ్యాణ్,విజయ, ఊహ, శాంతి, రామకృష్ణ,సునీత శానిటేషన్ వారు పాల్గొన్నారు.

# చరిత్రలో ఒక మైలు రాయిగా అంతర్జాతీయ యోగా డే

- మే 21 నుంచి జూన్ 21 వరకు యోగా మంత్
- విశాఖలో లక్షల మందితో ప్రధాని యోగాసనా లు
- ఆర్కె బీచ్ నుంచి సముద్ర తీరం పొడవునా లక్షల మందితో యోగా డే నిర్వహణ
- జూన్ 21 విశాఖలో ప్రధాని పాల్గొనే అంతర్జాతీ య యోగా డే కార్యక్రమ నిర్వహణ పై సీఎం చంద్రబాబు సమీక్ష




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం మే 16 :** విశాఖపట్నంలో జరిగే 11వ అంతర్జాతీయ యోగా డే ను రికార్డు సృష్టించేలా నిర్వహించా లని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. జూన్ 21వ తేదీన జరిగే యోగా డే కార్యక్రమంలో ప్రధాని మోదీ ఈసారి విశాఖలో పాల్గొంటున్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే ప్రధాని స్వయంగా ప్రకటించారు. దీంతో ఈ కార్యక్రమం చరిత్రలో నిలిచిపోయేలా చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు భావిస్తున్నారు. గ్రాండ్ సక్సెస్ చేసే అంశంపై ఫోకస్ పెట్టిన సిఎం...కార్యచరణపై క్యాంప్ ఆఫీస్‌లో అధికారులతో సమీక్ష చేశారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ""యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్' ను ఈ ఏడాది యోగా దినోత్సవ థీమ్‌గా తీసుకున్నారు. 'జూన్ 21న నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి. ప్రధాని వస్తున్న ఈ కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించడంతో పాటు..రాష్ట్రంలో యోగా అభ్యాసానికి ఇది నాంది పలకాలి. రాష్ట్రంలో ప్రతి ఒక్కరినీ ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలి. కనీసం రెండు కోట్లమందికి ఈ కార్యక్రమం చేరాలి. 'యోగాంధ్ర-2025' థీమ్‌తో రాష్ట్రంలో ప్రచారం చేపట్టాలి. దీని కోసం ప్రజలను సన్నద్ధం చేసేందుకు ఈనెల 21 నుంచి జూన్ 21 వరకు యోగా మంత్ పాటించాలి. ఈ నెల రోజులు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో యోగా ప్రాక్టీస్ జరగాలి. దీని కోసం ప్రైవేటు వ్యక్తులు, శిక్షకులు, యోగా అసోసియేషన్లు, నిపుణులను భాగస్వాములను చేయాలి. నెలరోజుల పాటు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానంలో ప్రజలకు యోగా పై శిక్షణ ఇవ్వాలి. నెల రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న వారిని గుర్తిస్తూ సర్టిఫికెట్ ఇవ్వాలి. రాష్ట్రంలో గ్రామ,వార్డు సచివాలయాల ద్వారా యోగా డేలో పాల్గొనే అంశంపై ప్రజల నుంచి రిజిస్ట్రేషన్లు తీసుకోవాలి. అదే విధంగా రాష్ట్రంలోని స్కూళు ,, కాలేజీల విద్యార్థులను ఈ కార్యక్రమంలో భాగస్వాముల్ని చేయాలి. యోగా అనేది ప్రాథమిక బాధ్యత అనేలా ప్రతిఒక్కరూ భావించాలి. యోగా డే అనంతరం కూడా రాష్ట్రంలో యోగా సాధన ఒక వ్యాపకంగా మారాలి. రాష్ట్రంలో ప్రతి చోటా యోగాపై నెలరోజుల పాటు విస్తృత చర్చ జరగాలి. మనం నిర్వహించే యోగా డే విస్తృత ప్రాచుర్యం కల్పించడానికి ఈషా ఫౌండేషన్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ వంటి సంస్థల సహకారాన్ని తీసుకోవాలి. ఏపిలో జరిగే యోగా డే గత 10 ఏళ్ల కార్యక్రమాలను తిరగరాసేలా ఉండాలి" అని సిఎం చంద్రబాబు సూచించారు.లక్షల మందితో కార్యక్రమం,ఆర్కె బీచ్‌లో ప్రధాని కార్యక్రమం, ప్రజల పాల్గొనే ప్రాంతాలు, నిర్వహణపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. ఆర్కె బీచ్ నుంచి భీమిలి బీచ్ వరకు అన్ని చోట్లా ప్రజలు యోగాసనాలు వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆర్కే బీచ్ నుంచి భీమిలి బీచ్ రోడ్ వరకు సుమారు 2.5 లక్షల మంది యోగాలో పాల్గొనేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. యోగా నిర్వహించేందుకు 68 ప్రాంతాలు గుర్తించారు. ఆర్కే బీచ్, రుషికొండ, స్కూల్, క్రికెట్, పోలీస్, స్పోర్ట్స్, నావీ ప్రాంగణాలతో పాటు పలు ఖాళీ ప్రదేశాలను యోగా నిర్వహణకు గుర్తించారు. ఈ 68 లోకేషన్ల ద్వారా 2,58,948 మంది యోగా సాధనకు అవకాశం కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. యోగా దినోత్సవాన్ని ప్రకటించి 10 ఏళ్లు పూర్తియిన సందర్భంగా, ప్రధాని పాల్గొనే విశాఖ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించాలని సీఎం సూచించారు. ఇందులో భాగంగా 5 లక్షల మంది భాగస్వాములు అయ్యేలా ఆర్కె బీచ్ నుంచి శ్రీకాకుళం వరకు బీచ్ పొడవునా అన్ని అనుకూల ప్రాంతా ల్లో ప్రజలను ఆహ్వానించి యోగా కార్యక్రమాన్ని నిర్వహించాలని సీఎం చంద్రబాబు సూచించారు.యోగాలో కొత్త రికార్డ్ సృష్టిద్దాంప్రధానమంత్రి నరేంద్రమోదీ చొరవతో జూన్ 21వ తేదీని అంతర్జాతీయ యోగా డేగా ఐక్యరాజ్యసమితి గుర్తించింది. యోగా డే రోజుల ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు యోగా సాధన ఉంటుంది. 2015లో తొలిసారి అంతర్జాతీయ యోగా దినోత్సవం నాడు 36 వేల మందితో ఒకే వేదికపై నిర్వహించిన కార్యక్రమం గిన్నిస్ రికార్డుకు ఎక్కింది. తొలి ఏడాది 84 దేశాల్లో యోగాను నిర్వహించారు. ప్రపంచంలోని 170కి పైగా దేశాలు యోగా డే ను ప్రస్తుతం నిర్వహిస్తున్నాయి. 2023లో సూరత్‌లో 1,53,000 మందితో ఒకే చోట అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరిపి మరోసారి గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌లకు ఎక్కింది. సూరత్ తరహా మోడల్‌లో విశాఖలోనూ యోగా దినోత్సవాన్ని నిర్వహించి.ఈసారి ఆ రికార్డును తిరగరాయా లని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. వైద్య ఆరోగ్య శాఖ, ఆయుష్, కేంద్ర ప్రభుత్వ శాఖల సమన్వ యంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

# కర్మాగారములలో భద్రత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి-ఆర్డీవో రాణి సుస్మిత



**కొవ్వూరు, పెన్ పవర్, మే 16:**గురువారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో జిల్లా ఫ్యాక్టరీ విభాగం ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలో ఉన్న పలు పరిశ్రమల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ పరిశ్రమల నిర్వహణలో భద్రతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలన్నారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిశ్రమల్లో కొన్ని నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి తనిఖీలు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ప్రమాదకర వ్యర్థాలు విడుదల చేసే పరిశ్రమలు నెల రోజులకు, మూడు నెలలకు, ఆరు నెలలకు తప్పనిసరిగా తనిఖీలు నిర్వహించాలన్నారు. ఆయా పరిశ్రమలలో అలారింగ్, సెన్సార్ పరికరాలు ఖచ్చితంగా పనిచేసేలా చూడాలన్నారు. జిల్లా స్థాయిలో ఏడు శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమిటీ ప్రతి పరిశ్రమ ప్రమాణాలు ఖచ్చితంగా పాటిస్తున్నారో లేదో తనిఖీ నిర్వహిస్తారని తెలిపారు. పరిశ్రముల వారు వినియోగిస్తున్న రసాయనాలు, వాటి యొక్క పరిమాణంలు, తీసుకోవలసి ఈ జాగ్రతలు, మాక్ డ్రిల్, కమిటీ సమావేశాలు తదితర అంశాలపై అవగాహన కల్పించడం కోసం ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఫ్యాక్టరీ తనిఖీ అధికారి జి.స్వాతి, అగ్ని మాపక అధికారి పి.శ్రీనివాస్, ఆంధ్రా షుగర్స్ లిమిటెడ్, భాగ్య నగర్ క్లోయిడ్, సగ్గొండ, విజన్ డ్రగ్స్, త్రివేణి తదితర కర్మాగారముల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మా నాయకుడిని విమర్శించే స్థాయి మీది కాదు

**జనసేన మండల ఉపాధ్యక్షులు కిముడు కృష్ణ**

**చింతపల్లి పెన్ పవర్ మే 16:-**వైస్సార్సీపీ పదవులు అనుభవిస్తూ కార్యకర్తలను పట్టించుకోక పోవడం వల్లనే వైకాపా కార్యకర్తలు అధికారంలో ఉన్న ఓటమి పార్టీలవైపుఆకర్షితులవుతున్నారు. మా నాయకుడను విమర్శిచేస్థాయిమీదికాదు,చింతపల్లిజనసేనమండల ఉపాధ్యక్షులు కిముడు కృష్ణ మూర్తి అన్నారు మీ వైస్సార్ పార్టీ నాయకులు మా పార్టీకి వస్తున్నారు అంటే అది మీ నాయకత్వంలోపం.మండలంలో చాలా పంచాయతీలలో మీ పార్టీకి చెందిన వందల మంది నాయకులు కార్యకర్తలు మా పార్టీ లో చేరడానికి సిద్దంగా ఉన్నారు. మీ పార్టీ అధికారంలో ఉండగానే ప్రజా ప్రతినిధులైన సర్పంచ్ లు పక్క పార్టీలలోకి వలస వెళ్లాలన్న ఆలోచన చేసిన విషయం మరిచారా. మీ పార్టీని వీడి ఇతర పార్టీలలో చేరుతున్నారంటే అది మీ పార్టీ నాయకత్వ లోపం ఇతర పార్టీల గొప్పతనంగా భావించాలి. మా పార్టీ అది నేత ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారిపై నమ్మకంతొ మా పార్టీలో చేరెందుకు మరి ఎంతోమంది వైసిపి కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారు. పార్టీలో చేరిన వారిని మీ పార్టీ నాయకులు కాదని చెప్పుకుంటున్న మీకు మీ పార్టీ కార్యకర్తలు ఎవరో మీకు తెలుసా, అసలు కార్యకర్తలు ఎలా ఉంటారో మీకు తెలుసా,కార్యకర్తలను చూసుకోవటం చేతకాదు కానీ దుష్ప్రచారం చేయడంలో ముందుంటారు. ఏ పార్టీకైనా కార్యకర్తలే ముఖ్యం. మీ పార్టీ లో కార్యకర్తలకు మొండి చెయ్యి చూపడం వలన మా నాయకత్వం మీద నమ్మకంతో మా పార్టీలోకి చేరుతున్నారు. పదుల సంఖ్యల్లో మీ పార్టీకి చెందిన కార్యకర్తలు చేరితే ఒకే ఒక్కరిని మీరు మావాడు కాదు అంటున్నారు,మిగతా వారంతా మీ పార్టీ కార్యకర్తలే కదా. ఇది ఉదాహరణ మాత్రమే, రాబోవు సార్వత్రిక ఎన్నికలలో ఈ నియోజకవర్గంలో జనసేన జెండా ఎగరవేయడం కాయం. రాబోయే ఎన్నికల్లో వైసీపీని ఈ నియోజకవర్గంలో భూస్థాపితం చేస్తాం. మా అధినేత గౌరవ ఉప ముఖ్యమంత్రివర్యులు జనసేన పార్టీ అధ్యక్షుల పనితీరు చేసే టటువంటి కార్యక్రమాలు దృష్టిలో పెట్టుకొని ప్రజలు కార్యకర్తలు జనసేన పార్టీకి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ నియోజకవర్గ పరిధిలో చాలా గ్రామాల నుండి పంచాయతీల నుండి మండలాల నుండి అనేకమంది మా పార్టీలో చేరడానికి సిద్ధంగా ఉన్నారు. మరొక్కసారి మా నాయకులు మీద కానీ మా పార్టీ మీద కానీ లేనిపోని నిందలు వేసి టైం వేస్ట్ చేసుకునే కంటే మీ పని మీరు చూసుకోవడం మంచిది.ఎలాగూ అసెంబ్లీ కీ వెళ్ళరు ప్రజా ధనం మాత్రం జీతా బత్యాలుగా పుచ్చుకుని ఫ్రోటో కాల్ ఎంజాయ్ చేస్తారు సరే అలాగే కానివ్వండి. ఇదే మీకు చివరి అవకాశం అలా అని లేనిపోని అవినీతి పనులు చేసారు సుమీ ఖర్మఫలం తిరిగి కొడుతుంది. కర్మ ఫలాన్ని తప్పించుకోవడం మీ అధినేతకే తప్పలేదు. మరో విషయం బానిసత్వం చేసి గిరిజన జాతికి ద్రోహం చేసిన బాపతు గిరిజన వైసీపీ నాయకులదని తమరు పత్రికా ముఖంగా చెప్పకనే చెప్పారు. పత్రికలో కండన ఇచ్చిన తమరు ఈ విషయాన్ని కరెక్ట్ గా చెప్పారు.



# ప్రకృతి వ్యవసాయం ద్వారా పెరటి తోటల పెంపకం లాభసాటి.



**ఏలేశ్వరం, పెన్ పవర్, మే 16**: ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా పరిధిలో పాటల పెంపకం రైతులకు లాభసాటిగా ఉంటుందని జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ (డీపీఎం) జె. ఎలియాజర్ అన్నారు.

ప్రకృతి వ్యవసాయం ద్వారా రింగ్స్ లో పెరటి తోట ను పెంచే విధానంపై శిక్షణను ఇచ్చేందుకు జిల్లా డిపిఎం శుక్రవారం మండలంలో క్షేత్రస్థాయిలో పర్యటించి శిక్షణ ను ఇచ్చారు. ఇంటి వద్ద ఖాళీ ప్రదేశంలో రింగులు ఏర్పాటు చేసుకొని ఇసుక, ఘనజీవామృతం, కోకో పిట్, బయోచార్, మట్టి ని ఉపయోగించి శాశ్వత పెరటి తోటను తయారు చేసుకునే విధానంపై రైతులకు, సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎలియాజర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా నాణ్యమైన పోషకాలు గల ఆహారం లభిస్తుందని, ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా తక్కువ ఖర్చుతో ఇంటి వద్దనే రింగ్స్ లో పెరటి తోటలు వేసుకుని నాణ్యమైన పోషకాలు కలిగిన కూరగాయలు, ఆకుకూరలు పొందవచ్చునని అన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఆకుకూరలు, కూరగాయలు తినడం వలన రోగాల బారిన పడకుండా మనిషి ఆరోగ్యంగా ఉండవచ్చునని, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం చేకూరుతుందని అన్నారు. ఎన్ ఎఫ్ ఏ నాయుడు మాట్లాడుతూ ప్రతి మానవునికి ముఖ్యంగా కావలసింది ఆరోగ్యం. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే పంటలను తీసుకోవడం ద్వారా మంచి ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ (యమ్ టి) మజ్జి నాగేశ్వరరావు, జిల్లా కోఆర్డినేటర్ గణేష్ , యూనిట్ ఇంచార్జ్ బివివిసత్యనారాయణ, ఎం ఏసుబాబు, బూరమ్మ, వెంకటలక్ష్మి, రాజారత్నం, బాలయ్య, డి ఎం ఎం టి లు గౌరీ, కృష్ణ అర్జున, డిజిటల్ అసిస్టెంట్లు దేవి, చినబాబు, ఏపీ సీఎం ఎఫ్ మండల ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఆకతాయిలకు వినూతన శిక్ష..



**ఆలమూరు, పెన్ పవర్,మే16:**మండపేట పట్టణంలో గురువారం రాత్రి మద్యం సేవించి న్యూసెన్స్ చేస్తున్న పదిమంది ముద్దాయిలను ఎస్సై అరెస్టు చేసి శుక్రవారం ఆలమూరు సివిల్ కోర్టులో ప్రవేశపెట్టారు. వారందరికీ జడ్జి ఐ ప్రవీణ్ కుమార్ రూ.100 జరిమానాతో పాటు వారితో పరిసరాలను శుభ్రం చేయించాలని శిక్షను విధించారు. దానితో పోలీస్ సిబ్బంది సమక్షంలో స్థానిక ట్రెజరీ కార్యాలయాన్ని వారితో అధికారులు శుభ్రం చేయించారు.

# మాక్ డ్రిల్స్ ద్వారా భవిష్యత్ లో జరిగే నష్టాన్ని అరికట్టవచ్చు

**జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా**

**కాకినాడ కలెక్టరేట్ లో ఆకస్మిక విపత్తుల పై మాక్ డ్రిల్ నిర్వహణ**

**కాకినాడ.పెన్ పవర్ మే 16 :**ప్రకృతి వైపరిత్యాలు, అగ్నిప్రమాదాలు, వరదలు వంటి సంక్షోభాలను ఎదుర్కోవడంతో పాటు పరిసర ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తంచేసి అవగాహన కల్పించేందుకు మాక్ డ్రిల్స్ ఉపయోగపడుతుందని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అన్నారు. శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ లో అనుకోని విపత్తులు సంభవించినప్పుడు ఎదుర్కొనేందుకు ఉద్యోగులు, ప్రజల్లో అవగాహన తీసుకువచ్చేందుకు సంబంధిత శాఖలు మాక్ డ్రిల్స్ నిర్వహించారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ జారీచేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా మాక్ డ్రిల్ నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా మాట్లాడుతూ మాక్ డ్రిల్ నిర్వహణ వల్ల ప్రజల భద్రత, సన్నద్ధతను గణనీయంగా మెరుగుపడుతుందన్నారు. విపత్తు సమయంలో తీసుకోవల్సిన చర్యల గురించి అవగాహన కల్పించి తద్వారా ప్రజలు గంద రగోళానికి గురికాకుండా త్వరగా స్పందించగలరన్నారు. మాక్ డ్రిల్ సమయంలో సురక్షిత ప్రాంతాలకు చేరడం, స్వీయ రక్షణకు టెక్నికల్ ను నేర్చుకోవచ్చన్నారు. ఈ డ్రిల్స్ ద్వారా అత్యవసర సేవలైన అగ్నిమాపకదళం, ఎస్ డి ఆర్ఎఫ్, పోలీసులు, వైద్య బృందాల సమన్వయాన్ని మెరుగుపరుస్తాయన్నారు. ఇది వాస్తవ సంఘటనలో సమర్థవంతమైన రక్షణ చర్యలకు దోహద పడుతుందన్నారు.మాక్ డ్రిల్స్ ద్వారా భవిష్యత్ లో జరిగే నష్టాన్ని అరికట్టవచ్చనని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అన్నారు.మాక్ డ్రిల్స్ నిర్వహణ కార్యక్రమాన్ని కన్నులకు కట్టినట్లుగా చూపించిన సంబంధిత అధికారులుకాకినాడ కలెక్టరేట్ లో నిర్వహించిన మాక్ డ్రిల్స్ నిర్వహణ కార్యక్రమాన్ని కన్నులకు కట్టినట్లుగా సంబంధిత అధికారులు చూపించారు. అగ్నిమాపక సేవలు, ఎస్డిఆర్ఎఫ్, పోలీసులు, వైద్య ఆరోగ్యశాఖ, శిక్షణ పొందిన సిబ్బంది, విద్యుత్ శాఖ, తదితర బహుళ విభాగాలు మాక్ డ్రిల్స్ లో పాల్గొన్నాయి. కలెక్టర్ కార్యాలయంలో సంభవించిన అగ్ని ప్రమాదం ద్వారా ప్రజలను ఏ విధంగా రక్షించాలో కళ్లకు కట్టినట్లు అగ్నిమాపక సిబ్బంది ఎస్డిఆర్ఎఫ్ సిబ్బంది రక్షణ భద్రత కలిగివుండి ప్రమాద ప్రాంతం నుండి వ్యక్తులను రక్షించారు.సహాయక చర్యల్లో మెట్లు, నిచ్చెనలు ద్వారా గాయపడిన వారిని తీసుకువచ్చి తాత్కాలిక వైద్య శిబిరంలో ప్రథమ చికిత్స అందించి వెంటనే అంబులెన్స్ లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జిల్లా అగ్నిమాపక శాఖ ద్వారా వైరు సంభవించినప్పుడు తీసుకోవలసిన సూచనలను తెలియజేసి ప్రజలు ఏ విధంగా బయటపడాలో వారు సూచించారు. అగ్ని ప్రమాద పరిసరాల్లో చిక్కుకున్న వారిని నిచ్చెనల ద్వారా కిందకు తరలించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సిపిఆర్, అత్యవసర వైద్యం అందించడంపై అవగాహన కల్పించారు. కలెక్టరేట్ పై అంతస్థులో అగ్నిప్రమాదం సంభవించినట్లు క్రియేట్ చేసి మొదలు నిచ్చెన ఆసరాగా భవనంపైకి విపత్తు స్పందన సిబ్బంది చేరుకుని ప్రమాదంలో చిక్కుకున్నా వారిని క్రిందికి తీసుకువచ్చి తక్షణం వైద్య సహాయం అందించేందుకు 108 వాహనాలు ద్వారా ఆసుపత్రికి తరలించడం వంటి అంశాలను అగ్నిమాపక సిబ్బంది మాక్ డ్రిల్ చేశారు. ఈ కార్యక్రమాలను అన్నింటిని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా స్వయంగా పర్యవేక్షించారు. కలెక్టరేట్ ఆవరణలో ఉన్న కమాండ్ కంట్రోల్ రూమ్ భవనంలో కొంత భాగం కూలి పోయినట్లు క్రియేట్ చేసి అందులో చిక్కుకున్న వారిని ఏ విధంగా కపాడా లో మాక్ డ్రిల్ ద్వారా కళ్ళకు కట్టినట్లు వివరించారు. భవనం కూలిపోయిన తరువాత అందులో ఎంతమంది చిక్కుకున్నారో కొనుక్కునేందుకు కెమెరాలను వినియోగించి , అందులో చిక్కుకున్న వారిని శబ్దాల ద్వారా గ్రహించి వారిని రక్షించేందుకు గోడను కట్టర్ల ద్వారా కట్ చేసి దాని ద్వారా భవనంలోకి ప్రవేశించి అందులో ఉన్న వారిని స్ట్రెక్చర్ ద్వారా బయటకు తరలించి వారు అపస్మారక స్థితిలో ఉన్న వారిని సిపిఆర్ చేసి అంబులెన్స్ ద్వారా ఆసుపత్రి కి తరలించడం జరిగింది. ప్రమాదం జరిగినప్పుడు ఎస్డిఆర్ఎఫ్ టీం ఏ విధంగా సేఫ్టీ దుస్తులు, సేఫ్టీ ఎక్విప్మెంట్ , సూచనలు తీసుకొని నియమ నిబంధనల ప్రకారం ఈ మాక్ డ్రిల్లు ఆశాంతం ఆకట్టుకునే విధంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జె . వెంకట్రావు,3 వ బెటాలియన్

ఎస్ డి ఆర్ ఎఫ్ అసిస్టెంట్ కమాండర్ ఎం. మోహన్ రావు , జిల్లా ఫైర్ ఆఫీసరు పివీఎస్ రాజేష్ , డి ఈ ఓ సి నోడల్ అధికారి, ల్యాండ్ ప్రొటెక్షన్ సెల్ ఏఎస్డి సి డి. భారతి, సమాచార పౌర సంబంధాల శాఖ డిడి డి. నాగార్జున , డిపిఓ రవికుమార్, కాకినాడ ఆర్డిఓ మల్లిబాబు, అసిస్టెంట్ జిల్లా ఫైర్ ఆఫీసర్ సుబ్బారావు, కలెక్టరేట్ ఏవో రామ్మోహన్ రావు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మోటారు సైకిళ్ల దొంగ అరెస్టు

ఐదు బైకులు స్వాధీనం



**జగ్గంపేట, పెన్ పవర్, మే 16:** మోటారు సైకిళ్ల చోరీకి పాల్పడుతున్న దొంగను శుక్రవారం జగ్గంపేట ఎస్సై టి.రఘునాథరావు తన సిబ్బందితో కలిసి అరెస్టు చేశారు. ఇటీవల బైక్ దొంగతనాలపై జగ్గంపేట పోలీసులు పూర్తిస్థాయి నిఘా పెట్టారు. దీనిలో భాగంగా గంగవరం మండలం రామదేవపురం గ్రామానికి చెందిన ఎస్.రామకృష్ణ అనే యువకుడు బైక్ దొంగతనాలకు పాల్పడుతున్నాడని గుర్తించి అతన్ని అరెస్టు చేసి అతని వద్ద నుంచి ఐదు మోటారు సైకిళ్ళు స్వాధీన పరుచుకున్నారు. ముద్దాయిని పెద్దాపురం కోర్టులో ప్రవేశపెట్టగా 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్సై రఘునాథరావు తెలిపారు. చోరీలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు. జగ్గంపేటలో అనుమానిత ప్రాంతాలపై ఎప్పటికప్పుడు డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టామని, రాత్రి సమయాల్లో పోలీసు గస్తీ ముమ్మరం చేశామని, ముఖ్య కూడళ్లతోపాటు ప్రతిచోట సీసీ కెమెరాలు పనిచేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. దొంగతనాలను అరికట్టేందుకు ఆటోల ద్వారా విస్తృత ప్రచారం చేస్తున్నామన్నారు.

# జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం



**జగ్గంపేట, పెన్ పవర్, మే 16:** జగ్గంపేట మండలం రాజపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ ఎన్. పూజ, డాక్టర్ మురళీ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం నిర్వహించారు. వైద్య సిబ్బందితో కలిసి రాజపూడి గ్రామంలో భారీ ర్యాలీ చేపట్టారు. రాజపూడి కూడలిలో మానవహారం నిర్వహించారు. డెంగ్యూ వ్యాధి లక్షణాలు, నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించారు. పరిశీలించండి – శుభ్రం చేయండి – మూతలు పెట్టండి అనే నినాదంతో అవగాహన కల్పించారు.

# సొసైటీ అధికారులపై చర్యలు తీసుకోండి



**జీలుగుమిల్లి, పెన్ పవర్, మే 1:**జీలుగుమిల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం బ్యాంకులలో రుణాలు పొంది మరణించిన వారిపై ఉన్న అప్పును రద్దుచేస్తూ దీర్ఘకాలిక బకాయిలు కలిగి ఉన్న రైతులకు ఓటీఎస్ విధానంలో చెల్లింపులు చేపట్టాలని రైతులు, అఖిలపక్షం నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇటీవల జీలుగుమిల్లి సొసైటీ పరిధిలో ఒకే కుటుంబానికి చెందిన రైతులు పై బహిరంగ ప్రకటన చేపట్టడంపై రైతులు రైతు సంఘాలు అఖిలపక్ష నాయకులు జిల్లా కలెక్టర్ కి, సహకార మంత్రి అచ్చం నాయుడుకు, స్థానిక శాసనసభ్యులు చిరి బాలరాజు కు రైతులు అందరూ ఏకతాటిగా ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొంటున్నారు. దీర్ఘకాలిక బకాయిలు వసూలు విషయంలో ఇప్పటివరకు నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులు ఒకే కుటుంబానికి చెందిన మరణించి న వ్యక్తులను బ్రతికున్న రైతులను అల్లరి పాలు చేసేందుకు సహకార సంఘం అధికారులు పై చర్య తీసుకొనుటకు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయటానికి ఈ ఇరువురు అధికారులు ప్రయత్నం చేశారని తేటతెల్లమవుతుందని ప్రభుత్వం ఏ రైతుని ఇబ్బంది పెట్టొద్దని రాష్ట్రస్థాయిలో డీసీఓలకి, డిసిసిబి ఆదేశాలు జారీ చేసినట్లు రైతులు గుర్తు చేస్తున్నారు. కానీ రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా జీలుగుమిల్లి సొసైటీ అధికారుల అత్యుత్సాహం చర్యలపై నిరసన వ్యక్తం చేయాలని రైతులు పిలుపునిస్తున్నారు. రాష్ట్రంలోనే బ్యాంకులు ఓ టి ఎస్ విధానాన్ని అమలు చేయడం ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో రైతులు రుణాలు చెల్లించి ప్రశాంతంగా ఉన్నారని, కానీ కోఆపరేటివ్ సొసైటీలో ఓటిఎస్ విధానం అమలు చేయకపోవడంతో తీసుకున్న రుణాలు అన్ని మొండిబకాయలగా మిగిలిపోతున్నాయని రైతులు పేర్కొంటున్నారు. రైతు చనిపోయిన వ్యక్తికి కుటుంబానికి మొండి బకాయిగా ఉన్న రైతు కుటుంబానికి రైట్ ఆఫ్ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ కి జిల్లా కలెక్టర్ పరిధిలోకి డిసిఓ పరిధిలో నిర్ణయాలు తీసుకుంటే మంచిదని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా రైతులను అల్లరి చేసేందుకు అచ్యుత్సాహం చూపిన స్థానిక అధికారులు పై చర్య తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు .

# ఏలేశ్వరంలో వరుపుల రాజా మెమోరియల్ రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు.

**ఏలేశ్వరం, పెన్ పవర్, మే 16:** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో వరుపుల రాజా మెమోరియల్ రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శుక్రవారం ప్రకటించారు. మే 18 ఆదివారం సాయంత్రం 4గం. నుంచి మొదలుకానున్న వరపుల రాజా స్మారక మెగా క్రికెట్ టోర్నమెంట్ను ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ ప్రారంభిస్తారని నిర్వాహకులు తెలిపారు. క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొనదలిచే క్రికెట్ టీములు నేరుగా లేదా ఫోన్ ద్వారా జె.పి:6303655589, ఫణి: 9542432403, దుర్గ: 9014391345 నంబర్లలో సంప్రదించవలసినదిగా నిర్వాహకులు తెలిపారు.

# సోమాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద భారీ అన్నదానం





**జగ్గంపేట, పెన్ పవర్, మే 16:** జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద కొలువై ఉన్న శ్రీ సోమాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద శుక్రవారం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ప్రతి ఏట వార్షికోత్సవం సందర్భంగా ఐదు రోజులు ఉత్సవాలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, ఆలయ కమిటీ సభ్యులు ముమ్మిడివరపు లలిత బాబులు తెలిపారు. ఈ ఆలయం వద్ద పౌర్ణమి సందర్భంగా ఇప్పటి వరకు 55 పౌర్ణమిలు దిగ్విజయం గా పూర్తి చేసాము. గత 7 సంవత్సరాల నుంచి ఈ మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ల ఆధ్వర్యం లో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఆలయ నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్థలం కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, జీను మణిబాబు, అడబాల వెంకటేశ్వరరావు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సింధూర్ విజయ యాత్రకు తరలి వెళ్లిన ప్రత్తిపాడు బిజెపి శ్రేణులు.



**ఏలేశ్వరం, పెన్ పవర్, మే 16:** ఉగ్రవాదులు పహల్గాంలో పర్యాటకులపై జరిపిన క్రూరమైన దాడి కి ప్రతిగా భారత్ ప్రభుత్వం చేపట్టిన సింధూర్ పేరుతో ఉగ్ర మూకలను తుద ముట్టించి విజయం సాధించిన నేపథ్యంలో కాకినాడ లో శుక్రవారం తిరంగా ర్యాలీ చేపట్టారు. సింధూర విజయోత్సవానికి మద్దతుగా భారతదేశం అంతటా భారత ప్రధాని నరేంద్రమోడీ యుద్ధ నీతికి, త్రివిధ దళాల సైనికుల ధైర్య, సాహసాలకు తిరంగ్ యాత్ర జరపాలని బీజేపీ జాతీయ పార్టీ ఆదేశించింది. ఈ మేరకు రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి,కాకినాడ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు సారధ్యం లో శుక్రవారం కాకినాడ టుటౌన్ సెంటర్ నుండి సింధూర విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సింధూర్ విజయోత్సవ తిరంగా ర్యాలీలో ప్రత్తిపాడు నియోజకవర్గం రౌతులపూడి, శంఖవరం, ప్రత్తిపాడు, ఏలేశ్వరం మండలాల నుండి బిజెపి నాయకులు తరలి వెళ్లి సింధూర్ విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు. కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ జనరల్ సెక్రెటరీ (ప్రత్తిపాడు ఇంచార్జ్) మట్టా గంగరాజు , జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు ఉమ్మిడి వెంకట్రావు, ప్రత్తిపాడు నియోజకవర్గ బీజేపీ నాయకుడు పైలా సుభాష్ చంద్రబోస్, ఏలేశ్వరం మండల అధ్యక్షులు పైలా అయ్యప్ప , ఏలేశ్వరం రూరల్ మండల అధ్యక్షులు నీలి సురేష్, రౌతులపూడి మండల అధ్యక్షులు లౌడ్ శ్రీను , ప్రతిపాడు మండల అధ్యక్షులు ఊట వీరబాబు, ఏలేశ్వరం మండల బీజేపీ ఎస్ సి సెల్ నాయకులు థామస్, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు తిరంగా ర్యాలీలో పాల్గొన్నారు.

# శ్రీనివాస స్మార్ట్ హాస్పిటల్ లో మెడిసిన్ బుక్స్ పంపిణీ



**తాళ్ళపూడి, పెన్ పవర్, మే 16:**శ్రీనివాస స్మార్ట్ హాస్పటల్ నందు తాళ్లపూడి మండల కెమిస్ట్రీ, డ్రగ్గిస్టులకు హెచ్, హెచ్1, ఎన్ఆర్ఎక్స్ మందుల వినియోగం గురించి ది ఈస్ట్ గోదావరి డ్రగ్ ట్రేడ్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ పిండి గణపతి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా పిండి గణపతి మాట్లాడుతూ శ్రీనివాస స్మార్ట్ హాస్పిటల్ యాజమాన్యం డ్రగ్ ట్రేడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ని ప్రోత్సహించినందుకు అభినందించారు. శ్రీనివాస స్మార్ట్ హాస్పటల్ యాజమాన్యం పెన్నాడ నరసింహమూర్తి మాట్లాడుతూ హాస్పిటల్ నందు ఈసీజీ, డిజిటల్ ఎక్స్ రే, ఆధునిక ఐసియు, ఆధునిక ఆపరేషన్ థియేటర్ వంటి హాస్పిటల్ యొక్క సదుపాయాలను తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ బాబురావు, ట్రెజరర్ గిరధర్, శ్రీనివాస స్మార్ట్ హాస్పటల్ యాజమాన్యం, పెన్నాడ నరసింహమూర్తి, తాళ్లపూడి మండలం కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



**ఆలమూరు, పెన్ పవర్,మే16:**మండలంలోని జొన్నాడ గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.శుక్రవారం గ్రామానికి చెందిన తాడి శ్రీనివాస్ రెడ్డి (బట్టి శ్రీను) జన్మదినోత్సవం సందర్భంగా ఆయన మిత్రుడు గొడవర్తి దుర్గాప్రసాద్ (బాబి) తన సొంత నిధులతో సుమారు 80 మంది ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు. అలాగే శాసనసభ్యులు బండారు సత్యానందరావు, తాడి శ్రీనివాస్ రెడ్డి (బట్టి శ్రీను) జన్మదినోత్సవాలు సందర్భంగా వేసవికాలం చివర వరకు ఈ మజ్జిగ ప్యాకెట్లు కూలీలకు పంపిణీ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ వేసవికాలంలో ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ఈ మజ్జిగ ప్యాకెట్లను కూలీలకు అందించడం జరిగిందని అన్నారు. ఈ మేరకు ఉపాధి హామీ కూలీలు శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న గొడవర్తి దుర్గాప్రసాద్ (బాబీ)ని అభినందించారు. ఈ కార్యక్రమంలో భావన శ్రీనివాస్, వీరి సందీప్, పట్టేం వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతినెలా మూడోవ శనివారం స్వచ్ఛంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నాం

**–జేసి ఎస్.చిన్న రాముడు**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, మే 16:** వేసవి దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా ప్రతి రహదారి మార్గంలో, పల్లెల్లో, ప్రధాన కూడళ్లలో త్రాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక జేసి ఛాంబర్ లో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహణపై జిల్లా రెవెన్యూ అధికారి టి.సీతారామ మూర్తితో సమన్వయ శాఖల అధికారులతో, జిల్లా డివిజన్, మండల స్థాయి అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించి, దిశా నిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు మాట్లాడుతూ వేసవి ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని, ఇందు కోసం ప్రజలకి ఎక్కడికక్కడ చల్లని త్రాగునీటి సరఫరా, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. శనివారం ముఖ్య కూడళ్లలో, సచివాలయాల పరిధిలో ఆయా ఏర్పాట్లు చేయాలన్నారు. వేసవి దృష్ట్యా షెడ్స్, త్రాగునీరు, మెడికల్ శిబిరాలు నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పశుపక్ష్యాదుల కోసం నీటి తొట్టెలను ఏర్పాటు చేయాలన్నారు. డ్వామా ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 202 పశువుల నీటి తొట్టెల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉండే నేపథ్యంలో వృద్ధులు, చిన్నారుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందని, అందులో భాగంగా ప్రత్యేక అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు ఆదేశించారు.

వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడం వల్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయని జేసి చిన్న రాముడు పేర్కొన్నారు. వాతావరణ శాఖ హెచ్చరికలు నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, బహిరంగ ప్రదేశాల్లో, చెట్లు వద్ద అటువంటి సమయంలో ఉండకూడదని తెలిపారు. రెండు మూడు చోట్ల పిడుగులు పడిన సందర్భంలో మరణాలు సంభవించడం దురదృష్టకరమన్నారు. పిడుగులు పడిన సమయంలో చెట్ల వద్ద, కరెంట్ స్తంభాల వద్ద ఉండడం అత్యంత ప్రమాదకరమన్నారు. మే నెలలో జరుపుకుంటున్న స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం, నీరు-మీరు ప్రజల్లోకి సమర్ధవంతంగా తీసుకుని వెళ్లడంలో అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. మండల, గ్రామ ప్రధాన పంచాయతీలలో ప్రత్యేక అవగాహన కల్పించాలని సూచించారు.



# పిడుగుపాటుకు ఐదు మూగజీవాలు బలి

● 3 లక్షల రూపాయలు నష్టం





**వై రామవరం,పెన్ పవర్, మే 16:** గురువారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి చెట్టు కింద ఉన్న ఐదు మూగజీవాలు పిడుగు పడడంతో బలయ్యాయని కే. ఎర్రగొండ సర్పంచ్ వెదుళ్ళ సత్తిబాబు తెలిపారు.

ఆయన తెలిపిన వివరాలు ప్రకారం గురువారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో భారీ వర్షంతో పాటు పిడుగులు పడ్డాయని తెలిపారు. వర్షానికి మామిడి చెట్టు కింద చేరిన పశువుల పై పిడుగు పడటంతో అక్కడికక్కడే 5 పశువులుమరణించాయని అన్నారు. రేగడి పాలెం గ్రామానికి చెందిన వెదుళ్ళ చంద్రారెడ్డి వి రెండు, వెదుళ్ళ బుల్లబ్బాయి రెడ్డి ది ఒకటి, రాకోట వెంకటరెడ్డి ఒకటి, వెదుళ్ళ లచ్చిరెడ్డి ఒకటి మరణించాయన్నారు. మరణించిన వాటిలో నాలుగు ఎడ్లు ఉన్నాయని వీటి విలువ సుమారుగా మూడు లక్షల రూపాయలు ఉంటుందని అన్నారు. అధికారులు స్పందించి పిడుగుపాటుకు మరణించిన పశువుల యజమానులకు నష్టపరిహారం ఇప్పించాలని సర్పంచ్ కోరుచున్నారు.

# మలేరియా నిర్మూలనకు శానిటేషన్ కార్యక్రమం నిర్వహించాలి





**వై రామవరం,పెన్ పవర్, మే 16:** మలేరియా వ్యాధి నిర్మూలనకు ప్రతి గ్రామంలో విధిగా శానిటేషన్ కార్యక్రమం నిర్వహించాలని ఎంపీడీవో కే బాపన్న దొర పంచాయతీ సెక్రటరీ లను ఆదేశించారు.

శుక్రవారం మండలంలోని ఎర్రం రెడ్డిపాలెం, నువ్వు గండిపాలెం, పుట్టపల్లి గ్రామాలలో పర్యటించడం జరిగింది అని తెలిపారు. కే.ఎర్రగొండ,కోట పంచాయతీలను తనిఖీ చేయడం జరిగిందన్నారు. సచివాలయం సిబ్బంది విధిగా సమయపాలన పాటించాలని, సెలవు పై వెళ్లే టట్లు అయితే ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. మంచి నీటి ట్యాంకులను శుభ్రపరచాలని, మలేరియా పై అవగాహన కల్పించాలన్నారు. కే ఎర్రగొండలో ఉన్న ఎస్ డబ్ల్యూ పిసి షెడ్డును పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఇ మణికంత, మెడికల్ సిబ్బంది,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు అని తెలిపారు.

# ప్రజా భాగస్వామ్యంతోనే డెంగ్యూ నివారణ



సీతానగరం, పెన్ పవర్, మే16:సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఏవీకే చైతన్య, డాక్టర్ సునీల్ ఆధ్వర్యంలో మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో జాతీయ డెంగ్యూ దినోత్సవంకార్యక్ర మాన్ని పురస్కరించుకొని డెంగ్యూ నిర్మూలన గురించిఅవగాహన ర్యాలీ మరియు ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు,

ఈ సందర్భంగా డాక్టర్ సునీల్ మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి రావడానికిఈడిస్ అనే దోమ కారణమని,ఈవ్యాధి ఒక మనిషి నుంచి ఒక మనిషికి దోమలు కుట్టడం వల్ల వ్యాపిస్తుందని డెంగ్యూ వ్యాధి సోకిన తర్వాత నిర్లక్ష్యం చేస్తే మరణం సంభవిస్తుందని కావున ప్రజలందరూ ఇంటి పరిసరాల్లో ఇంటి లోపల నీటి నిలవలు లేకుండా జాగ్రత్త పడాలని తద్వారా డెంగ్యూ వ్యాధిని నివారించవచ్చని ప్రతి ఒక్కరూ నిలవనీటిని పరిశీలించడం,శుభ్రం చేయడం,నీటి టొట్టి పైమూతపెట్టడం

చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీతానగరం పి.హెచ్.సి. ఎం పి హెచ్ ఓ వై.ఎస్.రాయుడు, పి హెచ్ ఎన్ ఆది లక్ష్మి, హెల్త్ సూపర్వైజర్ కే. సుధాకర్, సీనియర్ అసిస్టెంట్ స్వరూపా రాణి, , ఫార్మసీ ఆఫీసర్ నగేష్, ఎల్.టి శిల్ప సౌందర్య, హెల్త్ అసిస్టెంట్ సూర్యచంద్ర, ఏఎన్ఎంలు ఎస్కే. మునిషా, ఎస్కే. సలీమా, కృష్ణవేణి, విశాలాక్షి,సంధ్య, పిహెచ్సి ఓపి సిబ్బంది నాగమణి,మాధురి, ఆశకార్యకర్తలు ఎం. దేవి, కె. రాణి,లలిత, రవళి,విజయ మరియు ప్రజలు పాల్గొన్నారు,

## కౌలు రైతు గుర్తింపు కార్డుల కోసం దరఖాస్తు చేసుకోండి

సీతానగరం, పెన్ పవర్, మే16:సీతానగరం మండలంలో ఉన్న కౌలు రైతులు గుర్తింపు కార్డుల కోసం సిసిఆర్సి కార్డులు కొరకు దరఖాస్తు చేసుకోవాలని మండల తాసిల్దార్ శ్రీనివాస్ కోరారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలు రైతు గుర్తింపు కార్డు కోసం దరఖాస్తు చేసుకునే రైతులు ఆధార్ కార్డు పట్టాదారు పాస్ బుక్, ఫోటో తీసుకొని వాటి నకలను కాఫీలను తీసుకొని సంబంధించిన సచివాలయ విలేజ్ రెవెన్యూ అధికారి కి అందజేసినట్లయితే గుర్తింపు కార్డులు జారీ చేస్తారని తెలిపారు, అదే విధముగా అన్ని గ్రామాల్లో కౌలు రైతులను గుర్తించి సిసిఆర్సికార్డ్ జారీ చేసి రైతులకు అందజేయాలని తాసిల్దార్ శ్రీనివాస్ రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు,

## ప్రజల భాగస్వామ్యంతోనే డెంగ్యూ నిర్మూలన సాధ్యం



ఆలమూరు, పెన్ పవర్,మే16:ప్రజల భాగస్వామ్యంతో సంపూర్ణ పారిశుద్ధ్య చర్యలు పాటిస్తూ ప్రతి వారం ఆరోగ్య సిబ్బంది నిర్వహించే డ్రైడేకు సహకరించడం ద్వారా డెంగ్యూ మహమ్మారి నిర్మూలించవచ్చునని కొత్తపేట అదనపు జిల్లా వైద్యాధికారి ఎం.సుమలత అన్నారు. చొప్పెల్ల, పెదపళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ఎన్,లక్ష్మీస్నేహ, డి.సాయికిషోర్, బి.అనంత రామకృష్ణ ఆధ్వర్యంలో మండలంలోని పీహెచ్సీ కార్యాలయాల ఆవరణతో పాటు ఆయా గ్రామ సచివాలయాల్లో శుక్రవారం జాతీయ డెంగ్యూ వ్యాధి నివారణ దినోత్సవం జరిగింది. ఈసందర్భంగా డెంగ్యూ వ్యాధి నిర్మూలనకు, వైరస్ వ్యాప్తి నిరోధానికి తీసుకోవలసిన చర్యలను అధికారులు వివరించారు. దోమల కుట్టడం వల్ల వచ్చే వ్యాధుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం డెంగ్యూ మహమ్మారిని తరిమికొట్టాలని, దోమలపై దండయాత్ర చేద్దాం అంటూ నినాదాలు చేస్తూ వైద్యారోగ్య సిబ్బంది భారీ ర్యాలీ నిర్వహించారు. సీహెచ్ఓ ఎంఎస్ఎన్ రెడ్డి, ఎంపీహెచ్ఈఓ కె.జ్యోతికుమార్, హెల్త్ ఎడ్యుకేటర్లు ఏవివి.రాజా, బి.సూర్యనారాయణ, సూపర్వైజర్లు పి.శివప్రసాద్, ఎం,శ్రీనివాసరావు, పి.ఉమ, ఆర్,బాలామణి పాల్గొన్నారు.

## అమెరికాలో గ్రాడ్యుయేషన్ పొందిన సందీప్ రాజ్.



ఆలమూరు, పెన్ పవర్,మే16:ఆలమూరు మండలంలోని బడుగువానిలంక గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి కప్పల సునీల్ కుమార్ తనయుడు సందీప్ రాజ్ అమెరికాలో చదువుకుంటూ గ్రాడ్యుయేషన్ పట్టాను పొందియున్నారు. ఆయన గత రెండు సంవత్సరాలుగా అమెరికాలోని సెయింట్ లూయిస్ యూనివర్సిటీలో మాస్టర్ ఆఫ్ సైన్స్ లో విద్యను అభ్యసిస్తూ ఈ పట్టాను పొందారు. ఇతర దేశాల్లో ఉంటూ ఉన్నత ప్రతిభను కనబరిచిన సందీప్ రాజును పలువురు అభినందిస్తూ,ఇటువంటి ఉన్నత శిఖరాలను మరెన్నో అధిరోహించాలని కోరారు.

# అనుమతి లేని తాగుడు అడ్డాగా మారుతున్న మద్యం దుకాణాలు

### చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు

సీతానగరం, పెన్ పవర్, మే16:సీతానగరం మండలంలోని రఘుదేవపురం సీతానగరం మూడు బొమ్మల సెంటర్ రోడ్డులో గల మద్యం దుకాణాల వద్ద అనుమతి లేకపోయినా మద్యం తాగుతున్నారు అనే విషయం నిజంగా ఆందోళన కలిగించే అంశం అనుమతి లేని తాగుడు అడ్డాగా మారుతున్న మద్యం దుకాణాలు ఎక్సైజ్ శాఖ కి నిమ్మకు నీరెత్తినట్టుందా? అనే సందేహం ఎక్కడ కూడా చర్యలు తీసుకోకపోవడం అనేక అనుమానాలకి దారితీస్తుంది, సీతానగరం మండలంలోని మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. ప్రభుత్వం ఆదాయం కోసం లక్ష్యాలు నిర్దేశిస్తుంటే కొందరు మాత్రం చట్టాలను తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు, మద్యం షాపుల ఆవరణలో మద్యం సేవించడానికి అనుమతి లేదు కానీ బహిరంగంగా నిబంధనలు ఉల్లంఘిస్తూ కొందరు అక్కడే మద్యం తాగుతున్నారు. ద దీనికి అడ్డు చెప్పేవారు కరువయ్యారు, ఎక్సైజ్ శాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు ప్రజల నుండి వెలువెత్తుతున్నాయి సీతానగరం మూడు బొమ్మలు సెంటర్ మరియు రఘుదేవపురం దుకాణాల వద్ద ఇది సాధారణ దృశ్యంగా మారింది. కొందరు దుకాణం ముందు మరికొందరు ప్రక్కనే ఉన్న ఖాళీ స్థలాల్లో గుంపులుగా చేరి మద్యం సేవిస్తున్నారు ఉదయం నుంచి మొదలయ్యే ఈ తంతు రాత్రి వరకు కొనసాగుతోంది, దీనివల్ల సాధారణ ప్రజలు మహిళలు తీవ్ర ఇబ్బందులకు



ఎదుర్కొంటున్నారు. రోడ్డుపై వెళ్లడానికి కూడా అసౌకర్యంగా ఉంటోంది , నిబంధనల ప్రకారం మద్యం దుకాణాల్లో కేవలం అమ్మకాలు మాత్రమే జరపాలి అక్కడే కూర్చుని తాగడానికి ప్రత్యేక అనుమతి లైసెన్స్ ఉండాలి, దానికోసం బార్ లు లేదా రెస్టారెంట్లకు వేర్వేరు నిబంధనలు ఉన్నాయి, కొందరు యాజమాన్యులు ఎక్కువ అమ్మకాలు జరపాలని ఉద్వేశంతో చూసి చూడనట్లు వ్యవహరిస్తుంటే మరి కొందరు వినియోగదారులను ప్రోత్సహిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి , ఈ విషయంపై ఉన్నత స్థాయి అధికారులు మద్యం దుకాణాలపై దృష్టికి సారించాల్సిన అవసరం ఉంది, ఎక్సైజ్ శాఖ అధికారులు మరింత చురుగ్గా పనిచేసేలా చర్యలు తీసుకోవాలిని మండల ప్రజలు కోరుతున్నారు,

## పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం.




ఏలేశ్వరం, పెన్ పవర్,మే16: స్థానిక దిబ్బలపాలెం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఆసుపత్రి సిబ్బంది జాతీయ డెంగ్యూ దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ ప్రధాన వైద్యురాలు ఎం సౌభాగ్య సరోజ మాట్లాడుతూ ప్రతి కుటుంబం తమ ఇంటి పరిసరాలను చెత్తాచెదారం లేకుండా, మురికి నీటి నిల్వలు లేకుండా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. మన చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో త్రాగి విసిరి పారేసిన కొబ్బరి బొండాలు, టైర్లు, నీటి తొట్టెలు ఉంటే వెంటనే వాటి లో నీటిని తొలగించి నిర్మూలించాలన్నారు. దోమల పుట్టుకకు కారణమైన అన్ని అవకాశాలను తొలగించేందుకు పరిశుభ్రత ఒక్కటే మార్గం అన్నారు. బ్రీడింగ్ సోర్సెస్ ని గుర్తించి దోమలు అభివృద్ధి చెందకుండా చూడాలని, ప్రతి శుక్రవారం న డ్రై డే గా పాటించాలని, ఇంటి పరిసర ప్రాంతాలలో నీరు నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు వాటిని తొలగించాలని అన్నారు. డెంగ్యూ సబ్ యూనిట్ ఆఫీసర్ ఆనంద్ మాట్లాడుతూ డెంగ్యూ అనేది వైరల్ ఫీవర్ అని, ఇది పిడిస్ అనే దోమ కాటు వల్ల వ్యాప్తిస్తుందని, ఈ దోమ పగటిపూట కుడుతుందని అన్నారు. అలాగే ఈ దోమ కాటు వలన ఒక్కొక్కసారి ప్లేట్లెట్స్ పడిపోయి రోగి ప్రమాదానికి గురయ్యే పరిస్థితి ఏర్పడుతుందని, కాబట్టి దోమలు వృద్ధి చెందకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి డెంగ్యూ నివారణ పై తీసుకోవలసిన జాగ్రత్తలు, దోమల నివారణకు తగు సూచనలు ఇస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆసుపత్రి సిబ్బంది ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఎస్.విజయలక్ష్మి, స్టాఫ్ నర్స్ వి. సూర్యకాంతం, ఫార్మసిస్ట్ కె .మణికుమార్,డీఈవో సాయి దర్శన్,ల్యాబ్ టెక్నీషియన్ జ్యోతి,ఏ.ఎన్. ఎం లు,ఆశ వర్కర్లు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## రేషన్ కార్డుకు మ్యారేజ్ సర్టిఫికెట్ అవసరం


### మంత్రి నాదెండ్ల మనోహర్ కు, జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపిన తెలుగు యువత ప్రధాన కార్యదర్శి: బొక్కా ప్రసాద్

కొత్తపేట,పెన్ పవర్ మే16:సామాన్యులు ,నూతన దంపతులు నూతన రైస్ కార్డును పొందుటకు మ్యారేజ్ సర్టిఫికేట్ లేకపోవడం వల్ల అనేక ఇబ్బంది పడుతున్నారనే విషయాన్నీ కొత్తపేట నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బొక్కా ప్రసాద్'రేషన్ కార్డుకు మ్యారేజ్ సర్టిఫికెట్ లేనివారికి ప్రభుత్వం ప్రత్యామ్నాయ ధృవ పత్రాలను స్వీకరించాలి' అనే అంశాన్ని వివిధ వార్తాపత్రికలకు తన అభిప్రాయాన్ని తెలియపరిచినారు,ఈ విషయాన్ని పై అధికారులు వరకు తీసుకెళ్లిన విషయం అందరికీ తెలిసినదే.రేషన్ కార్డు కొరకు వారు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించాలని ఇటీవల ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.వివిధ సోషల్ మీడియా మాధ్యమాలు ద్వారా పత్రిక విలేఖర్ల సహకారంతో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడం జరిగింది. ఈ అభ్యర్థన పై స్పందించిన ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కొత్తగా పెళ్లైన దంపతులు, లేదా ఇప్పటికే ఒకే కుటుంబంలో ఉంటూ వేరే కాపురం పెట్టిన వారు తమ కార్డులను విభజించుకోవాలనేవారి కోసం స్ప్లిట్టింగ్ అవకాశం కల్పిస్తున్నారు. అయితే ఇలాంటి సేవ పొందడం కోసం గతంలో వివాహ ధ్రువీకరణ పత్రం అడిగేవారు,దాని కోసం లబ్ధిదారులు కాళ్లు అరిగేలా తిరుగుతూ,కొంత ఆర్థికంగా కూడా నష్టపోయిన సందర్భాలు ఉన్నవి అయితే ఇప్పుడు మ్యారేజీ సర్టిఫికేట్ అవసరం లేదని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వివరణ ఇచ్చారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా నాదెండ్ల మనోహర్ ట్వీట్ చేశారు. ఈ విషయాన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడానికి కృషి చేసిన జర్నలిస్టులందరికి కొత్తపేట నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బొక్కా ప్రసాద్,రేషన్ కార్డుకు లబ్దిదారులు దన్యవాదములు తెలిపారు.ఈ అభ్యర్థన పై త్వరితగతిన స్పందించిన ప్రభుత్వానికి,అధికారులుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఆగిపోయిన ఆయుష్మాన్ ఆరోగ్య సేవలు





వై రామవరం, పెన్ పవర్, మే 16 : ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ ద్వారా ప్రజలకు అందే సేవలు ఉద్యోగుల సమ్మె కారణంగా 19 రోజులుగా నిలిచిపోయాయని స్థానికులు అంటున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 19 రోజులుగా న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సమ్మె చేస్తున్న సంగతి తెలిసిందే. గ్రామ గ్రామాన వైద్య సేవలు అందించాలానే ధ్యేయంతో ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ వైద్య మందిర్ సేవలు సమ్మె కారణంగా నిలిచిపోవడంతో వైద్య సేవలు పొందే రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. రంపచోడవరం డివిజన్ పరిధిలో 75 మంది, ఏ ఎస్ ఆర్ జిల్లా పరిధిలో 297 మంది సమ్మెలో పాల్గొన్నట్లు తెలిసింది. సమ్మె మొదలైన నాటి నుండి నేటి వరకు సబ్ సెంటర్లు తెరుచు కోలేదని స్థానికులు అంటున్నారు.19 రోజులుగా సమ్మె చేస్తున్న అటు అధికారులు కానీ రాజకీయ నాయకులు గానీ పట్టించుకున్న దాఖలాలు లేవని సమ్మె చేస్తున్న ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు,రాజకీయ నాయకులు స్పందించి ఉద్యోగుల న్యాయపర మైన డిమాండ్లపై చర్చించి, సమ్మె విరమింప జేయుటకు ప్రయత్నించ గలరని, అదేవిధంగా గ్రామాలలో రోగులకు వైద్య సహాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుచున్నారు.

## ఫేక్ ఫేషియల్ అటెండెన్స్ తో సచివాలయం ఉద్యోగులు

### ఆధారాలతో ఎంపీటీసీలు ఫిర్యాదు






వై రామవరం, పెన్ పవర్,మే 16: మండలంలో ఉన్న చాలామంది సచివాలయం ఉద్యోగులు ఫేక్ ఫేషియల్ అటెండెన్స్ తో ఉద్యోగాలు చేస్తున్నారని, ఎంపీటీసీ సభ్యులు గురువారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీడీవో కు ఫిర్యాదు చేశారు.

మండలంలో చాలా సచివాలయాలలో పలువురు సిబ్బంది ఫేక్ ఫేషియల్ అటెండెన్స్ తో విధులకు డుమ్మా కొట్టుచున్నారని, వీరిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో కు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఎంపీడీవో కే బాపన్న దొర స్పందిస్తూ శుక్రవారం నుండి ఉదయం 10 గంటలకు సచివాలయం నుండి ఫేషియల్ అటెండెన్స్ విధిగా పంపించాలన్నారు. సచివాలయం సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కార్యదర్శులపై చర్యలు తప్పవని ఎంపీడీవో హెచ్చరించారు. మీరు చేసే తప్పులకు అధికారులమైన మేము మాటలు పడవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సచివాలయంలో జనరల్ బాడీ మీటింగ్ లు ఎప్పుడు జరిగాయి, రికార్డులు ఏ విధంగా మెయింటెనెన్స్ చేస్తున్నారో తనిఖీ చేయడం జరుగుతుందని ఈవో ( పి ఆర్ అండ్ ఆర్డి ) శివకుమార్ అన్నారు. పంచాయతీ నిధులు ఏ విధంగా ఖర్చు చేసింది తనిఖీ చేయడం జరుగుతుందని, సచివాలయం సిబ్బంది రికార్డును కూడా పరిశీలించడం జరుగుతుందని అన్నారు. సచివాలయాలలో సిబ్బంది పనిచేయాలి అనుకుంటే పనిచేయండి లేదంటే ఏదో ఒక సెలవు పై వెళ్లిపోవచ్చు అని శివకుమార్ హెచ్చరించారు.

## ఎల్లవరంలో డెంగ్యూ పై అవగాహన ర్యాలీ...



అడ్డతీగల, పెన్ పవర్, మే 16: అడ్డతీగల మండలం ఎల్లవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్. నాగ ప్రత్యూష ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ డే మే 16 నీ పురస్కరించుకుని ఎల్లవరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. ప్రత్యూష గ్రామ ప్రజలకు కొన్ని సూచనలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల వద్ద మురికి నీటిని నిలవంచరాదని, నీటిని నిల్వచేసే డబ్బాలపై మూతలు పెట్టాలని, దోమలు పెరగకుండా ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచాలని, డెంగ్యూ, మలేరియా, బోదకాలు తదితర వ్యాధుల నుండి తమను తాము రక్షించుకోవాలని, ప్రతి ఒక్కరూ దోమతెరలను వినియోగించాలని డాక్టర్ ప్రత్యూష ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ .దేవి ప్రియాంక, పీహెచ్సీ విస్తీర్ణాధికారి శ్యాంబాబు, సబ్ యూనిట్ అధికారి అశోక్ మలేరియా టెక్నికల్ సూపర్వైజర్ శ్రీనివాస్ రెడ్డి పీహెచ్సీ సిబ్బంది ఏఎన్ఎం లు హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ఇప్పటి నుంచే పక్కా ప్లాన్..

**విజయవాడ, మే 16, పెన్ పవర్: :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు క్షేత్రస్థాయిలో పరిస్థితి అవగతమయినట్లుంది. కిందిస్థాయిలో క్యాడర్ కూడా ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని, జనంలోకి వెళ్లడానికి జంకుతున్నారన్న అభిప్రాయానికి వచ్చి ఆయన కీలక నిర్ణయం తీసుకున్నట్లు కనపడుతుంది. ఏడాది పాలన పూర్తయిన నాటి నుంచి ఇక జోరుగా హామీల అమలుకు కార్యాచరణను సిద్ధం చేయనున్నారు. ఈ మేరకు నిన్న జరిగిన పొలిట్ బ్యూరో సమావేశంలో తన మనసులో మాట చెప్పకనే చెప్పారు. ఎన్నికలు ఎప్పుడైనా రావచ్చు. జమిలి ఎన్నికలకు కేంద్ర ప్రభుత్వం వెళ్లినా ఈసారి కూడా పెద్ద సంఖ్యలో స్థానాలను కూటమి సాధించాలంటే ఇచ్చిన హామీలను అమలు చేయాలని చంద్రబాబు నిర్ణయించారు. ఈ ఏడాది జూన్ పన్నెండో తేదీ నాటికి చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలను చేపట్టి ఏడాది పూర్తవుతుంది. ఆరోజున లక్షమందికిపైగా వితంతు, ఒంటరి మహిళలకు కొత్తగా పింఛన్లు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. అలాగే సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి తేదీలతో త్వరలో క్యాలెండర్ ను విడుదల చేయనున్నారు. ఏడాది పొడవునా ఏ ఏ హామీలు ఏ తేదీన అమలు చేయనున్నామో స్పష్టంగా ప్రజల ముందు ఉంచి వారికి ఖచ్చితమైన సమాచారం అందచేయాలన్న ఉద్దేశ్యంతో చంద్రబాబు ఉన్నారు. ఆరు నూరైనా ఆరోజు ఆ హామీని అమలు చేసేలా అధికారులకు కూడా ఆదేశాలు జారీ చేయనున్నారు. అందుకు అవసరమైన నిధులను కూడా రెడీ చేసుకునేందుకు అధికారులకు కొంత సమయం ఇవ్వాలని నిర్ణయించారు. మరో రెండు నెలల్లో మహిళలకు ఉచిత బస్సు పథకం ప్రవేశ పెట్టాలని నిర్ణయించారు. అయితే ఏ నెల నుంచి అమలు చేస్తారరన్నదానిపై ఇంకా స్పష్టత లేకున్నా త్వరలో మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని జిల్లా స్థాయిలో ప్రవేశపెట్టాలని రెడీ అయిపోయినట్లే కనిపిస్తుంది. దీపం పథకం ఇచ్చే మూడు సిలిండర్లకు సంబంధించి ముందుగానే నగదును లబ్దిదారుల ఖాతాలోనే విడుదల చేయాలని నిర్ణయించారు. సిలిండర్ బుక్ చేసుకున్నారా? లేదా? అన్నది సంబంధం లేకుండా ముందుగానే డబ్బులు వారి ఖాతాల్లో జమ చేయాలని నిర్ణయించారు. చాలా మందికి డబ్బులు పడటం లేదన్న ఫిర్యాదులు వస్తుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీనివల్ల



మహిళల ఓటు బ్యాంకు చెక్కు చెదరకుండా ఉండేలా ఇటు ఉచిత బస్సు పథకం, అటు దీపం పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని నిర్ణయించారు. మొత్తం మీద చంద్రబాబు నాయుడు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పార్టీ శ్రేణులను సిద్ధం చేయడంతో పాటు ఓటు బ్యాంకు కూడా పటిష్టపర్చేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. పాక్ – భారత్ ఉద్రిక్తతల నేపథ్యంలో జరిగిన ఆపరేషన్ సిందూర్ సక్సెస్ కావడంతో మోదీ ప్రభుత్వం ఎప్పుడైనా ఎన్నికలకు వెళ్లే అవకాశముందని కూడా చంద్రబాబు అనుమానిస్తున్నారు. జమిలి ఎన్నికలు 2027 లేదా 2028 లో వచ్చినా ప్రజల్లో అసంతృప్తి లేకుండా అన్ని రకాలుగా గ్రౌండ్ ను చంద్రబాబు ప్రిపేర్ చేస్తున్నారు. ఈ సారి కూటమితోనే ఎన్నికలకు వెళ్లాల్సి ఉంటుంది. అందుకు తగినట్లుగా ముందస్తు ఏర్పాట్లు చేసుకుంటునట్లే కనపడుతుంది. ఇలా చంద్రబాబు జగన్ పాదయాత్ర చేసినా తన పథకాలతో జనాన్ని తన వైపునకు తిప్పుకునేందుకు అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకోవాలని చంద్రబాబు నిర్ణయించి ఈ మేరకు ముందుకు వెళుతున్నారు.

# కేంద్ర సంస్థల పనులు ఎప్పుడు...

## 41 సంస్థలు....300 ఎకరాలు

**గుంటూరు, మే 16, పెన్ పవర్:** రాజధాని అమరావతిలో కేంద్ర ప్రభుత్వ సంస్థల కార్యాలయాల నిర్మాణ పనులు ఇంకా ప్రారంభం కాలేదు. అమరావతి రాజధాని ప్రాంతంలో నలభై ఒక్క సంస్థలకు 300 ఎకరాలు పైగా కేటాయించినా పనులు ముందుకు సాగలేదు. గత ప్రభుత్వం అమరావతి రాజధాని పనులను పక్కన పెట్టడంతో కేంద్ర ప్రభుత్వ సంస్థల ఏర్పాటుకు ముందుకు రాలేదు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది గడుస్తున్నా, ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి రాజధాని పనులకు శంకుస్థాపనచేసినప్పటికీ ఇప్పటి వరకూ కేంద్ర ప్రభుత్వ సంస్థలు వాటి నిర్మాణ పనులు చేపట్టకపోవడంపై మరోసారి లేఖ రాయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. నేరుగా ఆ యా సంస్థలకు లేఖ రాయాలని భావిస్తుంది. ప్రధాని నరేంద్ర మోదీకి కూడా ఈ విషయాన్ని తెలియజేయాలని భావిస్తుంది. సత్వరమే కేంద్ర ప్రభుత్వ సంస్థల నిర్మాణం పనులు ప్రారంభించకపోతే తప్పుడు సంకేతాలు ప్రజల్లోకి వెళ్లే అవకాశముందని కూడా రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలని నిర్ణయించినట్లు తెలిసింది. అయితే కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఇక్కడ నిర్మాణాలు ప్రారంభించాలంటే వాటికి పరిపాలన సంబంధమైన అనుమతులు ఇవ్వాలి. నిధులు కూడా కేటాయించాలి. అందుకే జాప్యం జరుగుతుందని కూడా కొందరు సమాచారం అందిస్తున్నారు. ఇప్పటికే ఢిల్లీలోని కూటమి పార్టీలకు చెందిన పార్లమెంటు సభ్యులతో పాటు కేంద్ర మంత్రులు కూడా ఆయాకేంద్ర ప్రభుత్వ సంస్థలకు వెళ్లి పనుల పురోగతిని గురించి ప్రశ్నిస్తున్నారని తెలిసింది. రాజధాని అమరావతిలోని తుళ్లూరు, రాయపూడి తదితర ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ సంస్థలు, కార్యాలయాలకు ప్రభుత్వం స్థలాలను కేటాయించింది. కొన్ని స్థ నిర్మాణాలు నిలిచిపోయినవి కూడా ఉన్నాయి. రాయపూడి పరిధిలోని జువలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సంస్థకు కేటాయించిన రెండు ఎకరాలు స్థలం, ప్రహరీ గోడల వరకే పరిమితమైంది. ఇందిరా గాంధీ ఓపెన్ యూనివర్సిటీ రీజనల్ కార్యాలయం భవన నిర్మాణ పనులు కూడా అరకొరగా సాగుతున్నాయి. రాజధాని ప్రాంతంలో మొత్తం 114 ప్రయివేటు, ప్రభుత్వ సంస్థలకు ప్రభుత్వం 1,277 ఎకరాలను కేటాయించింది. అందులో 41 కేంద్ర ప్రభుత్వ సంస్థలు, శాఖలు, కార్యాలయాలకు 300 ఎకరాలు కేటాయించింది. స్థలాలు కేటాయించి తొమ్మిదేళ్లు పైగానే అయినా ఇంత వరకూపనులు ప్రారంభించకపోవడంపై విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. అమరావతి నిర్మాణాలతో పాటు వీటి పనులను కూడా వీలయినంత త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని ప్రజలుకోరుతున్నారు. రిజర్వ్ బ్యాంక్, సిఏజీ, సిబిఐ, నేవీ, ఆర్మీ, పోస్టల్ , ప్రభుత్వ బ్యాంకులు, ఎల్ఐసి, ఆయిల్ సంస్థలు, హడ్కో, ఫ్యాషన్ టెక్నాలజీ, కేంద్రీయ విద్యాలయాలు, పలు సాంకేతిక సంస్థలకు స్థలాలు కేటాయించినా నిర్మాణాలు చేపట్టకపోవడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి

# వైఎస్ రెడ్డి ఎవరో తెలుసా

**విజయవాడ, మే 16, పెన్ పవర్:**
ముంబైలో టౌన్ ప్లానింగ్ డిప్యూటీ డైరెక్టర్ గా పని చేస్తున్న వైఎస్ రెడ్డి అనే వ్యక్తిని ఈడీ అరెస్టు చేసింది. ముంబై, హైదరాబాద్ తో పాటు 12 చోట్ల సోదాలు నిర్వహించిన ఈ డి నగదు, నగలు స్వాధీనం చేసుకుంది. మొత్తం 9 కోట్లు ఐదు వందల నోట్లు దొరికాయి. 8 కోట్ల రూపాయల విలువచేసే బంగారు ఆభరణాలు కూడా స్వాధీనం చేసుకున్నారు. ఇతర ఆభరణాలతో కలిపి మొత్తం 23 కోట్ల రూపాయల విలువచేసే నగలు నగదు స్వాధీనం చేసుకున్నారు. ముంబైలో 41 భవనాలకు అక్రమ అనుమతులు ఇచ్చారని ఆరోపణలపై ఈడి కేసు నమోదు చేసింది. బిల్డర్స్ తో కుమ్మక్కై అనధికారికంగా అనుమతులు ఇచ్చినట్లు గుర్తించారు. అనధికార భవన అనుమతుల ద్వారా మనీ లాండరింగ్‌కు సంబంధించిన కార్యకలాపాలు జరిగినట్లు ఈడీ తేల్చిది. ఈ కేసు ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (%ూమీూా%), 2002 కింద నమోదు చేశారు. ఈడీ హైదరాబాద్ మరియు ముంబైలోని వై.ఎస్. రెడ్డి నివాసాలు, కార్యాలయాలలో సోదాలు నిర్వహించి, అక్రమ ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన ఆధారాలను సేకరించింది. ఈడీ అధికారులు గణనీయమైన మొత్తంలో నగదు, బంగారం, మరియు వజ్రాలను స్వాధీనం చేశారు. ఈ కేసులో ఇతర వ్యక్తులు లేదా సంస్థల ప్రమేయం ఉందా అనే కోణంలో కూడా దర్యాప్తు కొనసాగుతోంది. ఈ ఘటన గురించి సోషల్ మీడియాలో విస్తృతంగా చర్చ జరుగుతోంది. వాసాయి-విరార్ ప్రాంతంలో దశాబ్ద కాలంగా అవినీతికి పాల్పడుతున్నారు. మురుగునీటి శుద్ధి, డంపింగ్ కోసం ఉద్దేశించిన భూమిపై అక్రమంగా నలభై ఒక్క భవనాలు నిర్మించారు.

ఎప్పుడూ అమ్మకూడని లేదా నిర్మించకూడని భూమిగా దాన్ని నిర్ధారించర్నా. అయితే సంవత్సరాలుగా, బిల్డర్లు నకిలీ అనుమతులను ఉపయోగించి ఈ ఫ్లాట్‌లను కొనుగోలుదారులకు విక్రయించారు. వాసాయి-విరార్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పట్టించుకోలేదు. ఈ వైఎస్ రెడ్డి కీలకంగా ఉన్నారు. ఈ నిర్మాణాలను కూల్చివేయాలని బాంబే హైకోర్టు కూల్చివేతకు ఆదేశించింది. సుప్రీంకోర్టు దానిని సమర్థించింది.

# జీరో గోల్డ్ బిజినెస్ తో నయా దందా

**విజయవాడ, మే 16, పెన్ పవర్: :** జిఎస్టీ పన్నులు లేవు, తరుగు ఉండదు.. కారుచౌకగా ఆభరణాలు అని ప్రచారం చేస్తే ఎవరైనా ఎగబడకుండా ఉంటారా%ొ% సరిగ్గా ఈ బలహీనత మీదే విజయవాడలో జీరో బిజినెస్ గోల్డ్ దందా నడుస్తోంది. తక్కువ ధరకు బంగారం వస్తుందనే ఆశపడితే అసలు బంగారానికే ఎసరు పెడుతున్నారు. బెజవాడలో బంగారం కొనే ముందు ఒకటి పదిసార్లు ఆలోచించి కొనాల్సిన పరిస్థితులు ఉన్నాయి. జిఎస్టీ లేకుండా తరుగు తక్కువకు బంగారం తక్కువ ధరకు లభిస్తుందని కక్కుర్తి పడితే నిలువునా ముంచేస్తారు. విజయవాడ కేంద్రంగా జరుగుతున్న ఈ మోసాలపై ప్రభుత్వ యంత్రాంగాలు కూడా దృష్టి పెట్టడం లేదు. బంగారం అమ్మకాల్లో వ్యాపారులు రకరకాల లెక్కలు చెప్పి ఆభరణాలకు ధరలు నిర్ణయిస్తుంటాయి. వీటి హేతుబద్ధత గురించి సరైన నిర్వచనాలు మాత్రం ఉండవు. బడా షోరూమ్‌లలో ఆభరణాలను కొనుగోలు చేస్తే తరుగు, మజూరీ, జిఎస్టీ పేరుతో కొంత అదనంగా చెల్లించాల్సి వస్తోంది. ఈ క్రమంలో విజయవాడ హోల్ సేల్ మార్కెట్‌లలో కొత్త దందా నడుస్తోంది. బంగారు ఆభరణాల విక్రయాల్లో విజయవాడ గవర్నర్‌పేట మార్కెట్‌కు తెలుగు రాష్ట్రాల్లో గుర్తింపు ఉంది. జైహింద్ మార్కెట్‌లో ఉండే బంగారు దుకాణాల్లో గుట్టలుగుట్టలుగా ఆభరణాలను విక్రయిస్తుంటారు. షోరూమ్‌లలో ఉండే డిజైన్ల కంటే వందల సంఖ్యలో ఎక్కువగా ఆభరణాలు ఇక్కడ లభిస్తాయి. దీంతో పెళ్లిళ్లు, శుభకార్యాలతో పాటు ఆభరణాలపై పెట్టుబడి పెట్టే వారు హోల్‌సేల్ బంగారు ఆభరణాల దుకాణాల్లో నగలను కొనుగోలు చేస్తుంటారు. ఈ దుకాణాల్లో నిత్యం కోట్లలో టర్నోవర్ జరుగుతుంది. విజయవాడలో బంగారం కొనేటపుడు కాస్త ముందు వెనుక ఆలోచించి కోవాలి. కార్పొరేట్ షోరూమ్‌ల మాదిరి తాము పన్నులు వసూలు చేయమని స్థానిక వ్యాపారులు ప్రచారం చేసుకోవడంతో ఈ దుకాణాల్లో కొనుగోళ్లు భారీగా జరుగుతుంటాయి. విజయవాడకు చెందిన ఓ మహిళ ఇటీవల జైహింద్ కాంప్లెక్స్ హోల్‌సేల్ ఆభరణాల దుకాణంలో సుమారు రూ.5లక్షల ఖరీదు చేసే ఆభరణాన్ని కొనుగోలు చేశారు. కొద్ది రోజుల తర్వాత ఆ ఆభరణంపై రుణం తీసుకునేందుకు బ్యాంకును సంప్రదించడంతో దాని విలువ మూడు లక్షలకు మించదని తేల్చడంతో షాక్‌కు గురయ్యారు. దీంతో దుకాణదారుడిని ప్రశ్నిస్తే కొనుగోలు చేసిన ఆభరణంలో రాళ్ల బరువు మినహాయిస్తే బంగారం బరువు అంతే ఉంటుందని నింపాదిగా చెప్పారు. 52 గ్రాముల బరువు ఉన్న ఆభరణానికి రూ. 4.94లక్షల ధరగా నిర్ణయించి, బేరసారాల తర్వాత మహిళకు రూ. 4.70 లక్షలకు విక్రయించారు. ఆభరణాన్ని విక్రయించే సమయంలో 52.5 గ్రాముల బరువుకు రూ. 9వేల చొప్పున ధర వసూలు చేశారు. బ్యాంకులో ఆభరణం విలువను లెక్కించే సమయంలో ఆభరణంలో దాదాపు 13 గ్రాములు రాళ్ల బరువు ఉన్నట్టు అప్రైజర్ తేల్చాడు. బంగారు ఆభరణంలో ఉన్న 9 పెద్ద పూసలు ఒక్కోటి 0.750 మిల్లీ గ్రాములు, మిగిలిన రాళ్లు కలిపి 12 నుంచి 13 గ్రాముల బరువు ఉంటాయని ఆభరణం అసలు బరువు 38 గ్రాముల్లోపు ఉంటుందని లెక్కించాడు. ఈ వ్యవహారంలో 13 గ్రాముల రాళ్ల బరువుకు కూడా రూ. 9వేల చొప్పున బంగారం ధరను వసూలు చేసిన దుకాణదారుడు వారికి జిఎస్టీ రూపంలో లబ్ది కలిగించినట్టు నమ్మించాడు. తాను తరుగు రెండు శాతం లోపు మాత్రమే తీసుకున్నామని చెప్పాడు. కొనుగోలు చేసిన ఆభరణం అసలు బరువు లెక్క మాత్రం చెప్పలేదు. బ్యాంకు లెక్కలో 38గ్రాములు మాత్రమే బరువు తేలడంతో హోల్‌సేల్ లెక్క తేల్చాలని బాధితులు దుకాణం యజమానిని ప్రశ్నించారుబంగారు ఆభరణాల తయారీలో తరుగు 18శాతం వరకు ఉంటుందని, మేకింగ్ ఛార్జీలు, డిజైనింగ్ ఛార్జీలు, జిఎస్టీతో పాటు రాళ్ల బరువు క్యారెట్‌లలో లెక్కించినా తాము హోల్‌సేల్‌గా విక్రయించిన ధర కంటే ఎక్కువే అవుతుందని నమ్మించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఆభరణాల్లో రాళ్ల బరువును విడిగా లెక్కిస్తారని సాధారణ రంగురాళ్లకు బంగారంతో సమానంగా ధర వసూలు చేయరని ప్రముఖ దుకాణాలు స్పష్టత ఇచ్చాయి. ఈ క్రమంలో అదనంగా వసూలు చేసిన మొత్తాన్ని తిరిగి చెల్లించేందుకు నిరాకరించడంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు. రాళ్ల బరువుతో కలిపి ఆభరణం విలువను లెక్కించడం, హోల్‌సేల్ పేరుతో ఆభరణంలో బంగారం బరువును లెక్కలో చూపకుండా రాళ్ల బరువుతో కలిపి మొత్తం బరువును లెక్కించడంపై పోలీసులు దుకాణదారుడిని ప్రశ్నించడంతో దుకాణదారుడు వివాదాన్ని ముగిస్తామని దారికొచ్చారు. కొనుగోలు చేసిన సొమ్మును వాపసు చేస్తామని చెప్పడంతో వివాదం ముగిసింది. బంగారు ఆభరణాల కొనుగోలులో ధరల విషయంలో నాలుగైదు చోట్ల విచారించడంతో పాటు ధరను లెక్కించే సమయంలో ఆభరణాల్లో రాళ్ల బరువును విడిగా తెలుసుకోక పోతే నిండా మునుగుతారు. నిత్యం కోట్లాది రుపాయలు లావాదేవీలు జరిగే చోట జిఎస్టీలు, బిల్లులు లేకుండా ఆభరణాల విక్రయాలు యథేచ్ఛగా జరగడం సందేహాలకు తావిస్తోంది. లీగల్ మెట్రాలజీ, కమర్షియల్ టాక్సెస్ వంటి ప్రభుత్వ శాఖలకు తెలిసే నగరంలో ఈ జీరో బిజినెస్ గోల్డ్ దందా సాగుతుందనే అనుమానాలు ఉన్నాయి. ఎప్పుడైనా బాధితులు మోసాలను గుర్తించినపుడు వారి డబ్బు వెనక్కి ఇచ్చేసి గుట్టుగా సెటిల్ చేసుకుంటున్నారు. సాధారణ రంగు రాళ్లకు బంగారంతో సమానంగా ధర వసూలు చేయడం, అదే ఆభరణం బరువుగా నిర్ధారిస్తూ వాటికి సర్టిఫికెట్లను సైతం జారీ చేస్తుండటంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

# మన మిత్రలో మరిన్ని సేవలు

**విజయవాడ, మే 16, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అభివృద్ధి దూసుకుపోతుందని మంత్రి నారా లోకేష్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో ఐదు లక్షల మంది యువతకు ఉద్యోగాలు కల్పించడమే ధ్యేయంగా పారిశ్రామిక అభివృద్ధి జరుగుతుందని అన్నారు. మరిన్ని పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. భారీ పారిశ్రామిక సంస్థలు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నారని తెలిపారు. వాళ్లకు కావాల్సిన సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వం సిద్ధంగా ఉందని అధికారులు ఆ దిశగానే చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం ఈ మన మిత్ర యాప్ ద్వారా 317 సేవలు అందుతున్నాయి. దీన్ని మే చివరి నాటికి 400కు పెంచాలని అధికారులకు నారా లోకేష్ సూచించారు. ప్రస్తుతానికి ఈ యాప్‌లో రెవెన్యూ శాఖ పరంగా భూరికార్డులు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, నివాస ధ్రువీకరణ పత్రం, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం, మరణ ధ్రువీకరణ పత్రం, జన్మ ధ్రువీకరణ పత్రం, పంట నష్టం అంచనా వివరాలు, భూ మార్పిడికి సంబంధించిన వివరాలు, ఐ పట్టా పాస్‌బుక్‌ల వివరాలు లభిస్తున్నాయిగ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికల వివరాలు, ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు కోసం దరఖాస్తు, నీటి సరఫరాల, పారిశుద్ధ్యానికి సంబంధించిన ఫిర్యాదులు, గ్రామస్థాయిలో వివిధ పన్నుల చెల్లింపు, భవన నిర్మాణ అనుమతుల కోసం దరఖాస్తుల, వీధి దీపాల నిర్వహణకు సంబంధించిన ఫిర్యాదులు, పారిశుద్ధ్య నిర్వహణకు సంబంధించిన ఫిర్యాదుల సేవలు లబిస్తాయి. పట్టణ ప్రాంతాల్లో ఆస్తిపన్ను చెల్లింపు, నీటి సరఫరా, మురుగు నీటి




నిర్వహణకు సంబంధించిన ఫిర్యాదులు, భవన నిర్మాణ అనుమతుల కోసం దరఖాస్తు, వ్యాపార లైసెన్స్ కోసం దరఖాస్తు, పారిశుద్ధ్య నిర్వహణకు సంబంధించిన ఫిర్యాదులు, వీధి దీపాల నిర్వహణకు సంబంధించిన ఫిర్యాదుల సేవలు లభిస్తాయి. విద్యాసంస్థల గురించి సమాచారం, ఉద్యోగాల నోటిఫికేషన్ల సమాచారం, నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాల వివరాలు, ఉన్నత విద్యకు సంబంధించిన సమాచారం, ప్రభుత్వ పాఠశాలలలు, కళాశాలల వివరాలు ఈ మన మిత్ర వాట్సాప్ యాప్‌లో లభిస్తాయి. ప్రభుత్వ ఆసుపత్రుల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వివరాలు, వైద్య శిబిరాల సమాచారం, టీకాల కార్యక్రమాల వివరాలు, ఆరోగ్య పథకాల గురించి సమాచారం, రక్త నిధి కేంద్రాల వివరాలు లభిస్తాయి. ఆర్టీసీ బస్సుల సమయం, టికెట్ బుకింగ్, డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన సమాచారం, వాహన పన్ను చెల్లింపుల వివరాలు లభిస్తాయి.

వీటితోపాటు పోలీస్ శాఖ ఫిర్యాదులు, విపత్తు నిర్వహణకు సంబంధించిన సమాచారం, సామాజిక సంక్షేమ పథకాల గురించి సమాచారం, వ్యవసాయ శాఖకు సంబంధించిన మసాచారం, విద్యుత్ శాఖకు సంబంధించిన ఫిర్యాదులు, చెల్లింపుల వివరాలు ఈ వాట్సాప్ యాప్‌లో లభిస్తాయి.

# మాటల్లో సరే... చేతలేవి...

**నెల్లూరు, మే 16, పెన్ పవర్:**
వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఈసారైనా నాయకులకు గుర్తింపు, గౌరవం ఇస్తారా? అదే ఇప్పుడు పార్టీలో చర్చ జరుగుతుంది. గత ఐదేళ్ల పాటు అధికారంలో ఉన్నప్పుడు జగన్ నాయకులకు ప్రజల్లో గౌరవం లేకుండా చేసిపారేశారు. వాలంటీర్లను తెచ్చి పెట్టి ఎమ్మెల్యేలను ఉత్సవ విగ్రహాలుగా నిలబెట్టారు. ఏ పని కావాలన్నా వాలంటీర్లే ఉండటంతో ఎమ్మెల్యేలతో పని లేకుండా పోయింది. తానే తాడేపల్లి ప్యాలెస్ నుంచి బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాల్లో నగదు జమ చేస్తుండటంతో ప్రజలకు, నేతలకు మధ్య కనెక్షన్ కట్ అయింది. జగన్ తనను చూసి జనం ఓటేయాలన్న అత్యాశతో ఎమ్మెల్యేలను గత ఐదేళ్ల పాటు నొక్కి పెట్టారు. అదే ఆయన ఓటమికి కారణమయింది. మొన్నటి ఎన్నికల్లో జనం వద్దకు వెళ్లి తమకు ఓట్లు వేయాలని అడిగేందుకు కూడా ఎమ్మెల్యేలకు అవకాశం లేకుండా పోయింది. జగన్ ను చూసి ఓటేయాలని అనుకున్నప్పటికీ అంతకు మించి చంద్రబాబు ఎన్నికల హామీలు ఇవ్వడంతో జనం అటువైపు చూశారు. అయినా నలభై శాతం ఓటు బ్యాంకు వైసీపీకి వచ్చింది. ఇదే సమయంలో వైసీపీ ఎమ్మెల్యేలు తమ సొంత బలంతో ఒక్క చోట కూడా గెలవలేకపోయారు. ఎమ్మెల్యేల ప్రమేయం ఉండి ఉన్నా, కార్యకర్తలతో సంబంధాలు న్నా ఇంత పార్టీకి డ్యామేజీ జరిగి ఉండేది కాదన్న విశ్లేషణలు వినపడుతున్నాయి. జగన్ ఓటమి పాలయిన తర్వాత కూడా తన పద్ధతిని మార్చుకోలేకపోతున్నారంటున్నారు. అధికారంలో లేకపోయినా వైసీపీ స్థానిక నాయకత్వానికి ఫ్రీ హ్యాండ్ ఇవ్వడంతో పాటు ఎమ్మెల్యే అభ్యర్థులను ముందుగానే ఎంపిక చేసి జనంలోకి పంపితే బాగుంటుందన్న సూచనలు వెలువడుతున్నాయి. అలా జరగకుండా తాను పాదయాత్రతో మళ్లీ వైసీపీని అధికారంలోకి తేవాలని భావిస్తే మాత్రం మరోసారి భంగపాటు తప్పదన్న కామెంట్స్ వినపడుతున్నాయి. నియోజకవర్గాల్లో ఇన్ ఛార్జుల నియామకానికి కూడా జగన్ ఆసక్తి చూపడం లేదంటే ఆయన ఇంకా తన ఫోటోను నమ్ముకుని ఎన్నికలకు వెళ్లాలని భావిస్తున్నట్లుంది. అదే జరిగితే ఈసారి ఎన్నికల్లోనూ అరకొర సీట్లు వస్తాయని చెబుతున్నారు. జగన్ తాను మారారని చెబుతున్నప్పటికీ చేతల్లో మాత్రం కనిపించడం లేదన్నది వైసీపీ నేతల నుంచి వినిపిస్తున్న టాక్. మరి జగన్ ఇకనైనా మారి నాయకులకు గౌరవం కల్పిస్తేనే అధికారం అందుకునే అవకాశాలుంటయంటున్నారు.

## ఆ రెండు జట్లకు ఫుల్ హ్యాపీ.. ఐపీఎల్ ఆడేందుకు వెస్టిండీస్ ప్లేయర్లకు లైన్ క్లియర్



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య ఉద్రిక్తల పరిస్థితుల మధ్య ఐపీఎల్ 2025కి గ్యాప్ రావడంతో షెడ్యూల్ జూన్ 3 వరకు పొడిగించాల్సి వచ్చింది. దీంతో ఫారెన్ ప్లేయర్ల విషయంలో గందరగోళం ఏర్పడింది. విదేశీ ప్లేయర్లు ఐపీఎల్ లో ఆడతారా లేదా అనే విషయంలో అనుమానాలు నెలకొన్నాయి. అయితే క్రికెట్ వెస్టిండీస్ మాత్రం తమ ప్లేయర్లను ఐపీఎల్ ఆడుకోవడానికి పర్మిషన్ ఇచ్చి గుడ్ న్యూస్ చెప్పింది. షెడ్యూల్ ప్రకారం వెస్టిండీస్ ఈ నెల 21 నుంచి ఐర్లాండ్ తో మూడు వన్డేల సిరీస్.. మే 29 నుంచి ఇంగ్లాండ్ తో మూడు వన్డే సిరీస్ ఆడనుంది. వెస్టిండీస్ ఆడబోయే ఈ సిరీస్ లకు ఐపీఎల్ షెడ్యూల్ క్లాష్ అవుతుంది. మిగిలిన ఐపీఎల్ మ్యాచ్ లకు వెస్టిండీస్ ప్లేయర్లు ఆడాలని రిక్వెస్ట్ చేయగా.. వెస్టిండీస్ క్రికెట్ బోర్డు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నిర్ణయం గుజరాత్ టైటాన్స్ (GT), రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (RCB) వంటి జట్లకు కలిసి వస్తుంది. ప్రస్తుతం వెస్టిండీస్ వన్డే స్క్వాడ్ లో షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్, రొమారియో షెపర్డ్, షామర్ జోసెఫ్ మాత్రమే ఉన్నారు. లక్నో సూపర్ జయింట్స్ షామర్ జోసెఫ్ ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. ఈ విండీస్ పేసర్ మిగిలిన ఐపీఎల్ మ్యాచ్ లకు దూరమైనా లక్నో పెద్దగా నష్టపోయేదేమీ ఏమీ ఉండదు. రూథర్‌ఫోర్డ్, రొమారియో షెపర్డ్ ఆ ఆయా జట్లకు కీలక ప్లేయర్లు. గుజరాత్ టైటాన్స్ తరపున రూథర్‌ఫోర్డ్ ఈ సీజన్ లో కీలక ఇన్నింగ్స్ లు ఆడాడు. 11 మ్యాచ్ ల్లో 159 స్ట్రైక్ రేట్‌తో 299 పరుగులు చేసి మిడిల్ ఆర్డర్ లో గుజరాత్ కు విలువైన పరుగులు చేశాడు. రూథర్ ఫోర్డ్ ఆల్ రౌండర్ అయినప్పటికీ, జట్టు అతన్ని ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఎక్కువగా ఉపయోగించుకుంది. ఇక షెపర్డ్ విషయానికి ద

రాయల్ ఛాలెంజర్స్ తరపున లోయర్ ఆర్డర్ లో తన పవర్ హిట్టింగ్ తో మ్యాచ్ విన్నర్ గా మారాడు. చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్ లో 14 బంతుల్లోనే హాఫ్ సెంచరీ చేసి ఐపీఎల్ లోనే సెకండ్ ఫాస్టెస్ట్ ఫిఫ్టీ నమోదు చేశాడు.

ఐపీఎల్ 2025లో మొత్తం ఎనిమిది మంది వెస్టిండీస్ ఆటగాళ్లు ఉన్నారు. రూథర్‌ఫోర్డ్, షెపర్డ్, ఆండ్రీ రస్సెల్, సునీల్ నరైన్, రోవ్‌మన్ పావెల్, నికోలస్ పూరన్, షమర్ జోసెఫ్, షిమ్రాన్ హెట్‌మైర్ ఆడుతున్నారు. వీరిలో రూథర్‌ఫోర్డ్, షెపర్డ్, జోసెఫ్ మాత్రమే వన్డే జట్టులో స్థానం దక్కించుకున్నారు. వెస్టిండీస్ వన్డే జట్టులో జాన్ కాంప్‌బెల్ ను రూథర్‌ఫోర్డ్ స్థానంలో..జెడియా బ్లేడ్స్‌ను షెపర్డ్ స్థానంలో ఎంపిక చేశారు. ఐపీఎల్ రీ షెడ్యూల్ సోమవారం (మే 13) ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు తమ తొలి మ్యాచ్ లో కోల్ కతా నైట్ రైడర్స్ తలపడనుంది. శనివారం (మే 17) బెంగళూరు లోని చిన్న స్వామీ స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగుతుంది. మే 29 నుంచి ప్లే ఆఫ్స్ మ్యాచ్ లు.. జూన్ 3 న ఫైనల్ జరగనుంది.

## ఢిల్లీకి భారీ ఊరట.. యార్కర్ల వీరుడికి బంగ్లాదేశ్ బోర్డు గ్రీన్ సిగ్నల్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025లో మిగిలిన మ్యాచ్ ల కోసం బంగ్లాదేశ్ స్టార్ పేసర్ ముస్తాఫిజుర్ రహమాన్ జట్టులో చేరతాడా లేదా అనే విషయంలో సస్పెన్స్ వీడింది. అతను ఐపీఎల్ లోని మిగిలిన మ్యాచ్ లు ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు తరపున ఆడనున్నాడు. జాతీయ జట్టు తరపున మ్యాచ్ లు ఉన్నప్పటికీ అతనికి బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ఐపీఎల్ ఆడుకోమని గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. శుక్రవారం (మే 16) ఈ బంగ్లా పేసర్ కు నో అబ్జక్షన్ సర్టిఫికేట్ ఇచ్చింది. దీంతో ఢిల్లీ త్వరలోనే ముస్తాఫిజుర్ ఢిల్లీ జట్టులో చేరతాడు. వస్తున్న రిపోర్ట్స్ ప్రకారం ఆదివారం (మే 18) ఈ బంగ్లా ఫాస్ట్ బౌలర్ ఢిల్లీ జట్టులో చేరనున్నట్లు సమాచారం. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, బంగ్లాదేశ్ మధ్య రెండు మ్యాచ్ ల టీ20 సిరీస్ జరగనుంది. ఈ షెడ్యూల్ లో భాగంగా తొలి మ్యాచ్ శనివారం (మే 17) షార్జా క్రికెట్ స్టేడియంలో జరుగుతుంది. ఈ సిరీస్ కోసం స్క్వాడ్ లో ఎంపికైన ముస్తాఫిజుర్.. ఐపీఎల్ ఆడడనే వార్తలు వచ్చాయి. మ్యాచ్ కోసం అతను యూఏఈ కి వెళ్ళాడట. అయితే ఇంతలో బంగ్లా బోర్డు ముస్తాఫిజుర్ కు ఐపీఎల్ ఆడేందుకు అనుమతిని ఇవ్వడంతో యూఏఈ నుంచి ఇండియాకు రానున్నాడు. నలుగురు ఫారెన్ ప్లేయర్స్ ఢిల్లీ జట్టును వదిలి వెళ్లడంతో ఢీలా పడిన క్యాపిటల్స్ కు ఇది ఊరట కలిగించే విషయం. ఐపీఎల్ 2025రీ స్టార్ట్ కు ముందు ఆస్ట్రేలియా ఓపెనర్ జేక్ ఫ్రేజర్-మెక్‌గుర్క్ దూరమయ్యాడు. అతని స్థానంలో బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్ రెహమాన్‌తో ఢిల్లీ క్యాపిటల్స్ ఒప్పందం కుదుర్చుకుంది. రూ. 6 కోట్లకు ముస్తాఫిజుర్ ఢిల్లీ జట్టులో చేరనున్నాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో రూ.2 కోట్లతో ఆక్షన్ లోకి వచ్చినా ముస్తాఫిజుర్ అన్ సోల్డ్ గానే మిగిలిపోయాడు. బంగ్లాదేశ్ తరఫున ముస్తాఫిజుర్ 106 టీ20ల్లో 132 వికెట్లు పడగొట్టాడు. ఈ సీజన్ లో ఢిల్లీ క్యాపిటల్స్ ఆడిన 11 మ్యాచ్ ల్లో 13 పాయింట్లతో పాయింట్ల పట్టికలో ఐదో స్థానంలో ఉంది.

## థాయ్‌లాండ్ ఓపెన్ సూపర్-500 టోర్నీలో ఇండియా షట్లర్లకు నిరాశే



**హైదరాబాద్ పెన్ పవర్:** థాయ్‌లాండ్ ఓపెన్ సూపర్%-%500 టోర్నీలో ఇండియా షట్లర్ల పోరాటం ముగిసింది. గురువారం జరిగిన విమెన్స్ సింగిల్స్‌లో ఉన్నతి హుడా 14%-21, 11-%21తో పోర్న్‌పావీ చోచువాంగ్ (థాయ్‌లాండ్) చేతిలో, మల్విక బన్సోద్ 12%-21, 16-%21తో రట్చనోక్ ఇంతనాన్ (థాయ్‌లాండ్) చేతిలో, ఆకర్షి కశ్యప్ 9%-21, 14-%21తో సుపనిదా కటెతోంగ్ (థాయ్‌లాండ్) చేతిలో కంగుతిన్నారు.ఏమెన్స్ సింగిల్స్‌లో తరుణ్ మానేపల్లి 14%-21, 16-%21తో అండెర్స్ అంటోన్‌సెన్ (డెన్మార్క్) చేతిలో పరాజయం చవిచూశాడు. విమెన్స్ డబుల్స్‌లో ట్రిసా%-%గాయత్రి గోపీచంద్ 20%-22, 14-%21తో రుయ్ హిరోకమి%-%సయకా హొబరా (జపాన్) చేతిలో ఓడారు.



## క్వీన్ ఇన్ గ్రీన్: యుక్తి థరేజా స్టైల్స్ ది స్పాట్‌లైట్

## దారి తప్పి అడవిలో చిక్కుకున్న కమల్-శ్రుతి హాసన్!



విశ్వనటుడు కమల్ హాసన్, శింబు, త్రిష ప్రధాన పాత్రల్లో మణిరత్నం 'థగ్ లైఫ్' చిత్రాన్ని తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగు తున్నాయి. అన్ని పనులు పూర్తి చేసి జూన్ లో చిత్రాన్ని రిలీజ్ చేయాలని సన్నాహాలు చేస్తున్నారు. కొన్ని దశాబ్దాల తర్వాత కమల్-మణిసార్ కాంబినేషన్ లో రిలీజ్ అవుతున్న చిత్రం కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి.

రిలీజ్ అయిన ప్రచార చిత్రాలతోనూ మంచి బజ్ క్రియేట్ అయింది. చిత్రీకరణలో భాగంగా అటవీ ప్రాంతం లోనూ చాలా సన్నివేశాలు చిత్రీకరించారు. చీమలు దూరని చిట్టడివి..కాకులు దూరని కారడివిలో కొన్ని కీలకమై ఎపిసోడ్స్ షూట్ చేసారు. అయితే ఈ సమయంలో కమల్ హాసన్, శ్రుతి హాసన్ అడవిలో దారి తప్పినట్లు తాజాగా వెల్లడించారు. దారి తప్పి దాదాపు 30 మైళ్లు నడుచుకుని వెళ్లిపోయినట్లు తెలిపారు.అంత దూరం నడిచిన తర్వాత ఓ గొర్రెల కాపరి కనిపించడంతో అడవి నుంచి బయటకు ఎలా వెళ్లాలో తెలుసుకుని..అతడి సహాయంతో బయట పడినట్లు తెలిపారు. ఇంత వరకూ ఈ విషయాన్ని కమల్ ఎక్కడా రివీల్ చేయలేదు. సాధారణంగా ఇలాంటి విషయాలు సోషల్ మీడియాలో తిరిగి ఇంటికొచ్చాక షేర్ చేసు కుంటారు. కానీ కమల్ మాత్రం గోప్యంగా ఉంచారు. రిలీజ్ సమయం దగ్గర పడటంతో విషయాన్ని చెప్పి తగ్ లైఫ్ అటెన్షన్ డ్రా చేసారు.ప్రస్తుతం కమల్ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి. అప్పుడప్పుడు నటీనటులకు ఈరకమైన అనుభవాలు సహజం. దట్టమైన అటవిలో షూటింగ్ అంటే కొంత రిస్క్ తో కూడకున్నదే. సెట్స్ వేసి చేసే వెసులు బాటు ఉన్నా రియలిస్టిక్ ఎక్స్ పీరియన్స్ కోసం ఒరిజినల్ లోకేష్ పై ఆసక్తి చూపిస్తారు. అందులో మణిరత్నం స్పెషలిస్ట్. ఆయన సినిమాలన్నీ ఒరిజినల్ లొకేషన్స్ లోనే ఉంటాయి. సెట్లు వేయడం అన్నది చాలా అరుదు.

## వామికా గబ్బి ఎల్లో లుక్ వైరల్‌గా మారింది



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com